# వరంగల్ వార్త

వరంగల్ అర్బన్, రూరల్, మహబూబాబాద్, జయశంకర్, జనగామ,ములుగు

శనివారం 29, జులై, 2023 16 పేజీలు


## ముంపు బాధితులకు అండగా ఉంటాం




16లో.. మంత్రి ఎర్రబెల్లి

# నగరమా.. నరకమా

కన్నీళ్లకు కారకులెవరు?

పాపం మూటగట్టుకుంది ప్రజాప్రతినిధులే

నాళాలనూ వదలని నాయకులు

కేటీఆర్ ఆదేశాలు బేఖాతర్

ఆక్రమణలను మరిచి హడావుడి చేస్తున్న అధికారులు

వరంగల్ సాక్షిగా అపవాదు మూటగట్టుకున్న ప్రభుత్వం



వరంగల్ , ప్రభాతవార్త: కంచే చేను మేసింది.. కాపాడాల్సిన కనురెప్పే కనుగుడ్డును కాటేసింది. నమ్ముకున్న నాయకులే నాళాలు ఆక్రమించిన పాపానికి యావత్ వరంగల్ వరదలతో వణికిపోతోంది. పాపాత్ములెవరో తెలిసినా ప్రభుత్వం చేష్టలుడిగి చూస్తోంది. ఫలితంగా వరంగల్ నిండా మునిగింది. రహదారులపై బోట్లను తిప్పుతూ సర్కారు తన సత్తా ఏమిటో చెప్పకనే చెప్పినట్లయింది. మొత్తంగా రాష్ట్ర రెండో రాజధాని ప్రతిష్ట గంగలో కలిసింది. ఏదేమైనా కబ్జాల సాక్షిగా కన్నీళ్లు పెట్టడం వరంగల్ ప్రజల వంతైంది.

2 లో..



8 లో..

# వరద బీభత్సం

కళ్ల ముందే మృత్యువు ఒడిలోకి

హృదయ విధారక ఘటన

జంపన్న వాగులో గల్లైంతై మృతదేహాలు లభ్యం

ఎస్పీ, ఓఎస్డి,ఎండిఆర్ఎఫ్, పోలీసుల సహాయంతో మృతదేహాలు అప్పగింత

సంఘటనా స్థలాన్ని సందర్శించిన రెడ్‌కో చైర్మన్, జెడ్పి చైర్మన్

# కదిలిస్తే కన్నీళ్లే..



అతలాకుతలమైన మోరంచపల్లి గ్రామం

గాలించిన దొరకని గల్లంతైన వారి ఆచూకీ..

వందల సంఖ్యలో మృతి చెందిన మూగజీవాలు

వరదల్లో కొట్టుకపోయిన వాహనాలు..

ఇండ్లలోకి చేరిన వరద మట్టీ

నిరంతరం పర్యవేక్షించిన కలెక్టర్, ఎస్పీ, ఇతర జిల్లా అధికారులు

జాతీయ రహదారికి తాత్కలికంగా మరమ్మతులు..రవాణాకు బ్రేక్

2 లో..

భూపాలపల్లి రూరల్, ప్రభాతవార్త: మోరాంచపల్లి గ్రామంలో ఎవరిని కదిలించినా కన్నీళ్లే పెడుతున్నారు. చావు నుంచి బయటపడినా..భవిష్యత్తు బ్రతకడం మాత్రం ప్రశ్నార్థకంగా మారింది. ఇళ్లలోకి చేరిన వర్షపు వరద నీరు ఇంట్లోని వస్తువులన్నింటినీ నిండా ముంచెత్తింది. మూగజీవాలు విలవిలలాడి విఘత జీవులయ్యాయి.

# నగరమా.. నరకమా

(మొదటి పేజీ తరువాయి..)

ఉమ్మడి వరంగల్ మహానగరంలో గత నాలుగు రోజులుగా కురిసిన వర్షానికి ప్రకృతి విలయానికి నగరం జలప్రవాహంతో అష్టదిగ్బంధానికి గురి అయ్యింది. ఏండ్ల క్రితం ఇంతకన్నా అధిక స్థాయిలో వర్షాలు కురిసినా వరద నీరు స్వేచ్ఛగా ప్రవహించి చెరువుల్లో నదుల్లో కలిసేవి. కాల క్రమేనా మహనగరం జనసంద్రంతో అభివృద్ధి చెందుతుండడంతో నాళాలు చెరువులు కుంటలు రోడ్లు కబ్జాలకు గురి కావడంతో అన్నియూనూ కుదించుకు పోయాయి. కబ్జాదారుల కబంద హస్తాల్లో అక్రమ నిర్మాణాలు చేపట్టి బహుళ అంతస్తులు నిర్మాణాలు అయ్యే సరికి విపత్కర పరిస్థితులు చోటుచేసుకున్నాయి. వాటి పరినామం ప్రస్తుత వర్షాకాలంలో సామాన్య ప్రజానీకం అనుభవిస్తూ జలదిగ్బంధంలో చిక్కుకున్నారు. రెండు రోజులుగా పునరావాస కేంద్రాల్లో బిక్కు బిక్కు మంటూ ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని కాలం వెల్లదీస్తున్న సామాన్య ప్రజల ధీనస్టితికి ఎవరూ కారణం అన్నది ప్రస్తుతం నగర వాసులను వేదిస్తున్న సమస్య.

### గతం నేర్పిన గుణపాఠాలేవి:

వరంగల్ మహానగరంలో రెండేళ్ల క్రితం ఇంచు మించు ఇలాంటి పరిణామాలనే గ్రేటర్ వరంగల్ ప్రజలు ఎదురుకున్నారు. అప్పుడు ఇదే పాలకులు ప్రభుత్వ అదికారులు నగరంలో పర్యటనలు పునరావాస కంద్రాలు ఏర్పాటుచేసి ఎవరికి దోసంది వారు స్పీచ్ ఇచ్చి ఫోటోలకు ఫోజులు ఇచ్చి కాలం వెల్లదీసారు. ఏచిన్న వర్షం కురిసినా గ్రేటర్ వరంగల్ మహానగరంలోని లోతట్టు ప్రాంతాల్లో ప్రజలు వరదల్లో చిక్కుకోవడం పరిపాటుగా మారింది. ప్రభుత్వ అధికారులు మారుతున్నారు ప్రజా ప్రతినిధుల ఖజాన మారుతుంది కానీ సామాన్యుల జీవితం రోజు రోజు దుర్బరంగా మారుతుంది. ప్రమాదావాశాత్తు కొన్ని సంఘటనలు జరిగి కొందరు కుటుంబ సభ్యులను కోల్పోయిన సంధర్పాలు లేకపోలేదు. గ్రేటర్ వరంగల్ మహానగరంలోని 66డివిజన్లల్లో ఇంచు మించు ఏదోరకంగా ఇలాంటి పరిస్థితులను ఏదురుకుంటున్న కాలనీలు డివిజన్లు ఉన్నాయనడంలో అతిశయోక్తి లేదు. నగరం జలదిగ్బంధం నుండి తప్పించుకోడానికి ఇంకా ఎన్ని గత అనుభవాలు ప్రభుత్వ అధికారులకు ప్రజా న ప్రతినిధులకు కావాలో నగర ప్రజలను వేదిస్తున్న వేయి మిలియన్ల ప్రశ్న.

### 3800 కోట్ల అభివృద్ధి ఎక్కడా..

పాలకులు పాలక వర్గం కేంద్ర రాష్ట్ర నిధులు 3800 కోట్లతో గ్రేటర్ మహానగరాన్ని అభివృధి చేశామని గోప్పలు చెప్పుకునే కార్పోరేషన్ పాలక వర్గం శాషన సభ్యులు ఎక్కడ అభివృద్ధి చేశారో సామాన్య ప్రజలకు ప్రతి పక్షాలకు అర్థం కావడం లేదని ఆశ్యర్య పోతున్నారు. గత అనుభవాలు నేర్పిన అనుభవాలతో ముందస్తు ఎండాకాలంలో చర్యలు తీసుకుంటే ఇలాంటి ఇబ్బందులు పడే పరిస్థితి ఉండేది కాదని నగర ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటి ఎమ్మెల్యే గతంలో మేయర్‌గా ఉన్నప్పుడు నాళాల విస్తీర్ణం నాలుగు రోజుల మురిపంగా చేశాడని ఇదే పరిస్థితి మూడు సార్లు శాసన సభ్యునిగా కొనసాగుతున్న వశ్చిమలో కూడా చోటు చేసుకోవడం విడ్డూరంగా ఉందని సామాన్య ప్రజలు సైతం నిలదీస్తున్నారు. గ్రేటర్ వరంగల్‌లోని కాజీపేట, ధర్గా, ఇందిరమ్మ కాలనీ, దుర్గాదేవి కాలనీ, చైతన్యపురి కాలనీ, హన్మకొండలోని ప్రశాంత్ నగర్, గోపాలపురం, సమ్మయ్య నగర్, గోకుల్ నగర్, నయూంనగర్, పెద్దమ్మగడ్డ, అలంకార్ జంక్షన్, రంగంపేట వరంగల్‌లోని బిఆర్‌నగర్, సాకరాసికుంట, లెనిన్‌నగర్, కాశీకుంట, జన్మభూమి జంక్షన్, వీవర్స్ కాలనీ, నగరంలోని నడిబొడ్డులోని శివనగర్, పెరుకవాడ, శాంతినగర్ ఇలా ట్రైసిటీ మొత్తం జలమయం కావడం సామాజికి మాధ్యమాల్లో భయానక వాతావరణాన్ని సృష్టించాయి.

### ప్రచారానికే పెద్దపీఠ:

వర్ష బీభత్సంతో ట్రైసిటీ మొత్తం అతులాకుతులాం అవుతుంటే పునరావాస కేంద్రాలు అంటూ సహాయక చర్యలు అంటూ అదికార పార్టీ నాయకులు, ప్రభుత్వ యంత్రాంగం ప్రతిపక్షాల హడావుడి అంతాఇంతా కాదు. కూడు గుడ్డకోసం వరద భాదితులు ఆశగా ఎదురు చూస్తుంటే కొందరు ప్రజా ప్రతినిధులు సోషల్ మీడియాలో పెదుతున్న పోస్టులు చూస్తుంటే కాలక్షేపం కోసం బోటింగ్ యాత్ర చేస్తున్నట్లుగా ఉందని హెద్దేవ చేస్తున్నారు. మరికోందరు ఇంకో అడుగు ముందుకేసి వరద భాదితులకు పంచిన ఆహార పోట్లాలపై వాటర్ బాటిల్‌లై తమ పోటోలు వేసుకుని పంచుతు మరీ వాటికి సామాజిక సేవ కనీస భాద్యత అంటూ సోషల్ మీడియాలో విపరీత ప్రచారం చేసుకుంటున్నారు. కాళ్ల కింద చెప్పులు కూడా తడవకుండా నీళ్లల్లో ప్యాంట్ పైకి కట్టి ఫోటోలకు ఫోజులు ఇస్తుంటే మరికొందరు ప్రజా ప్రతినిధులు ఏకంగా నడుం లోతు నీల్లలోకి అనుచరులతో వెల్లి ఏదో భాదితులను ఉద్ధరించినట్లు ఫోటోలను విడుదల చేస్తే ఎమ్మెల్యే మంత్రుల భజనభ్యాచ్ ఇక తమ నాయకుడు లేకుంటే వరంగల్ ఏమైపోతుందో అన్నట్లుగా హడావుడి చేస్తున్నారు. ఈ విపత్కర పరిస్థితుల్లో ప్రజలు ఎక్కడ మరిచి పోతారో లేదా సేవ చేసినట్లు నటిస్తున్న తమను ఇంకా గుర్తుకు పెట్టుకోవాలని చూస్తున్నారో అర్థంకాక వరద బాదితులు అశ్యర్య పోతున్నారు.

### పోలీసుల సేవలు భేస్:

జలదిగ్బందంలో ఉన్న నగర వాసులను కాపాడడంలో వరంగల్ పోలీస్ కమీషనర్ ఎవి.రంగనాధ్ ప్రజలు చిక్కుకున్న ప్రాంతాలకు బోట్లల్లో ట్రాక్టర్‌పై వీలునుబట్టి సహాయక చర్చలు అందిస్తూ భాధితులకు మనోధైర్యాన్ని నింపడంతో కింది స్థాయి అధికారులను పురమాయిస్తూ తమదైన శైలీలో అంకితాభావంతో వారు చేసిన సేవలు వరద భాదితులు నగర వాసులు కితాబు ఇచ్చారు. ఎప్పుడైనా ఎక్కడైనా మేము సైతం అంటూ వరంగల్ పోలీసులు ప్రచారంతో సంభందం లేకుండా కర్తవ్యాన్ని నెరవేర్చడంతో విజయం సాదించి ప్రజల మన్నలు పొందారనడానికి సందేహం లేదు. కరోన తర్వాత పోలీసులు ప్రజల పట్ల సామాజిక భాధ్యతతో ప్రజలను కాపాడడంలో ముందంజలో ఉండడం అభినందనీయం అంటున్నారు.

# కదిలిస్తే కన్నీళ్లే..!





(మొదటి పేజీ తరువాయి..)

వాహనాలు వరదలో కొట్టుకుపోయాయి. ఇంట్లో ఉండలేని పరిస్థితిలో గ్రామస్థులంతా అయోమయానికి గురవుతున్నారు.

### దొరకని గల్లంతైన వారీ ఆచూకీ..

వరద ఉధృతిలో గల్లంతైన వారి కోసం ఎన్‌డిఆర్‌ఎఫ్ బృందం ముమ్మర గాలింపు చర్యలు చేపట్టింది. ప్రత్యేక బోట్ల సహంతో ఉదయం 11గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు మోరంచపల్లి గ్రామం పరిసరాల్లో ప్రవహిస్తున్న నీటి ఉధృతిలో గాలింపు చేపట్టారు. కానీ ఇప్పటి వరకు తప్పిపోయిన నలుగురులో ఏఒక్కరి ఆచూకీ కూడా లభించలేదు. చుట్టూర చుట్టుముట్టినా ఫలితం లేకుండా పోయింది. గల్లంతైన వారి కుటుంబీకులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. ఈనలుగురు గల్లంతైన విషయం గ్రామస్థులందరికీ తెలియడంతో గ్రామంలో విషాధ ఛాయలు నెలకొన్నాయి.

### మూగజీవాల మృత్యువాత..

వరద ఉదృతికి అనేక మూగజీవాలు మృతి చెందాయి. ఇండ్ల ముందర ఉన్న మూగజీవాల్లో చాలా వరకు ప్రాణాలు కోల్పోయి చెల్లాచెదురుగా అయ్యాయి. కొన్ని జీవాలు వరదతాకిడికి కొట్టుకపోగా మరికొన్ని ప్రాణాలు వదిలేశాయి. జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారులు వచ్చి ఇంటింటా తిరుగుతూ మృతి చెందిన మూగజీవాల వివరాలను నమోఉ చేసుకున్నారు. ఇందులో 153గేదేలు, 753కోళ్లు, 3దుక్కిటెద్దులు, 5బాతులు మృతి చెందినట్లుగా గుర్తించారు. వీటితో పాటు మరో 50గొర్రెలు నీటి వరదలో కొట్టుకుపోయినట్లు బాధితులు తెలిపారు. అలాగే ప్రతీ ఇంట్లోని వస్తువులన్నీ వర్షార్పణం అయ్యాయి. బియ్యం, బట్టలు, కూలర్, ఫ్రిజ్, టీవి, బెడ్లు, ఇతరత్రా ఎలక్ట్రానిక్ వస్తువులతో పాటు ఇంట్లోని సామాగ్రి మొత్తంగా తడిసి ముద్దయ్యాయి. వీటితో పాటు ఇండ్ల ముందర నిలిపిన వాహనాలు, కార్లు, ఆటోలు, టాటామ్యాజిక్‌లు, ట్రాక్టర్‌లు కొన్ని వరదలో కొట్టుక వెళ్లి సుమారు కిలోమీటర మేర నిలిచిపోయాయి.

### రహదారికి మరమ్మతులు..

అధజక వరద ఉధృతికి ధ్వంసమైన రహదారికి అధికారులు మరమ్మతులు చేపట్టారు. భూపాలపల్లి-వరంగల్ 353జాతీయ రహదారి నాలుగు చోట్ల తీవ్రంగా ధ్వంసమైంది. వరద తాకిడికి రోడ్డు మధ్యమధ్యలో పూర్తిగా తెగిపోయింది. దీంతో జిల్లా అధికార యంత్రాంగం సింగరేణికి సంబంధించిన మట్టిని టిప్పర్లు, లారీల ద్వారా అక్కడికి తరలించి తాత్కలికంగా మరమ్మతు చర్యలు చేపట్టారు. శుక్రవారం రోజంతా ఏఒక్క వాహనం రాకపోకలు కూడా సాగలేదు. కొంతమంది కాలినడకన తెగిపోయిన రోడ్డును దాటుతూ వారివారి గమ్యస్థానాలకు చేరుకున్నారు.

### పలువురి పరామర్శ..

మెరాంచపల్లి గ్రామాన్ని వివిధ పార్టీల నేతలు, ప్రజాప్రతినిధులు పరమార్శించగా, జిల్లా స్థాయి వివిధ శాఖల అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు. భూపాలపల్లి ఎమ్మెప్య గండ్ర వెంకటరమణా రెడ్డి, ఆయన సతీమణి బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి, టిపిసీసీ సభ్యులు, కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ సత్యనారాయణ రావు వేర్వేరుగా గ్రామస్థులను పలకరించి భరోసా కల్పించారు. అన్ని విధాలుగా ఆదుకుంటామని ధైర్యాన్నిచ్చారు. అలాగే జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, ఎస్పి కరుణాకర్, జడ్పీ సిఈఓ విజయలక్ష్మి, సీపీఓ సామ్యూల్, డిఆర్‌డిఓ పీడీ పురుషోత్తంతో పాటు రెవెన్యూ, పోలీస్ సిబ్బంది నిరంతర పర్యవేక్షణ చేశారు.

# గోపా జిల్లా నూతన కమిటీ ఎన్నిక

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:





జిల్లా గోపా జనరల్ బాడీ సమావేశము బీసీ భవన్, ఖమ్మంలో జరిగింది. ఈ సర్వసభ్య సమావేశానికి రాష్ట్ర గోపా ఉపాధ్యక్షులు తాళ్లపల్లి రామకృష్ణ గౌడ్ హాజరై రాష్ట్ర గోపా ఆదేశాల మేరకు ఖమ్మం జిల్లా నూతన కమిటీ ఎన్నికను నిర్వహించారు. గోపా జిల్లా అధ్యక్షులుగా గుడిద శ్రీనివాస్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా మరికంటి వెంకటేశ్వర్లు గౌడ్, కోశాధికారిగా కప్పల మధు గౌడ్, వైస్ ప్రెసిడెంట్‌లుగా డాక్టర్ గోపగాని సురేంద్ర గౌడ్, ఎం.ప్రసాద్ గౌడ్, తోడేటి దుర్గా ప్రసాద్ గౌడ్, బలగాని శ్రీనివాస్ గౌడ్, కంటే చెన్నారావు గౌడ్, రంగు భాగ్యలక్ష్మి గౌడ్, అలువాల నారాయణ గౌడ్, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా కొండ వెంకట్ గౌడ్, సంయుక్త కార్యదర్శిలుగా పోతగాని వెంకన్న గౌడ్, మద్దెల లక్ష్మణ్, మందా ప్రసాద్, బోడ పట్ల వీరబాబు, డాక్టర్ పోట్లపల్లి కిషోర, వీ.ఝాన్సీ, ఈసీ సభ్యులుగా వెంకటాద్రి గౌడ్, చంద్రశేఖర్, అధ్యక్షులుగా డాక్టర్ బొల్లికొండ శ్రీనివాసరావు, కన్వీనర్‌గా మార్కం లింగయ్యలను ఎన్నుకోవడం జరిగింది.



# వరద బాధితులకు వద్దిరాజు సేవా సమితి సాయం



ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:

నగరంలోని లోతట్టు ప్రాంతాల్లో మున్నేరు వరద నీటి ప్రవాహానికి నిరాశ్రయులైన బాధితులను వద్దిరాజు సేవా సమితి ఆధ్వర్యంలో ఆదుకున్నారు. రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర ఆదేశాల మేరకు ఆయన అభిమానులు శుక్రవారం 48వ డివిజన్‌లో సుమారు 100 మంది బాధిత కటుంబాలకు ఒక్కొక్కరికి 25 కిలోల బియ్యం అందజేశారు. స్థానిక కార్పొరేటర్ తోట గోవిందమ్మ, మాజీ కార్పొరేటర్ తోట రామారావు సమక్షంలో రవిచంద్ర అభిమానులు బాధిత కటుంబాలను కలిసి వారికి ధైర్యం చెప్పి బియ్యం బస్తాలు అందజేశారు. ఎంపీ రవిచంద్ర ఎల్లప్పుడూ పేదలను ఆదుకోవడంలో ముందుంటారని, ఆయన సూచన మేరకు తాము బియ్యం పంపిణీ చేశామని వద్దిరాజు సేవా సమితి బాధ్యులు తెలిపారు.

# రహదారులను పరిశీలించిన మంత్రి సత్యవతి రాథోడ్

**గోవిందరావుపేట ప్రభాతవార్త:**
మండలంలో ఇటీవల కురిసిన వర్షాలకు వరదలకు దెబ్బతిన్న రహదారులను శుక్రవారం మంత్రి సత్యవతి రాథోడ్ ఎంపీ మాలోత్ కవిత, కలెక్టర్ ఇలా త్రిపాఠితో కలిసి పరిశీలించారు. 163వ జాతీయ రహదారి గుండ్ల వాగు వంతెన వద్ద వంతెన ఇరువైపులా పడిన గండ్లను పరిశీలించి వెంటనే నివేదికలను తయారుచేసి అధికారులకు పంపించి రహదారిని మరమ్మత్తులను వెంటనే చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా పసర, నార్లాపూర్ దెబ్బతిన్న ఆర్ అండ్ బి రహదారిని కూడా పరిశీలించి యుదదన ప్రతిపాదికన మరమ్మత్తులు చేపట్టాలని ఆర్ అండ్ బి అధికారులను పురమాయించారు. వరదల వల్ల జరిగిన నష్టాన్ని స్థానిక తహసిల్దార్ అల్లం రాజకుమార్‌ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. పునరావాస కేంద్రాలు ఆవాసం పొందుతున్న వారి వివరాలు వారికి మౌలిక వసతుల సదుపాయం తదితర అంశాలను తహసిల్దార్ వివరించారు. ములుగు జిల్లా వరదల ప్రత్యేక అధికారిగా నియమితులైన కృష్ణ ఆదిత్యని కూడా వరదల పూర్తయ్యే వరకు దగ్గరుండి పర్యవేక్షించాలని సూచించారు. వరదల వల్ల నష్టానికి సంబంధించిన పూర్తి నివేదికలను తయారు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఏలాంటి ఇబ్బందులు కలగకుండా, రోడ్డు పునరుద్ధరణ పనులు, సహాయక చర్యలు, యుద్ధ ప్రాతిపదికన చేయాలని మంత్రి స్థానిక అధికారులకు ఆదేశాలు



జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా గ్రంథాలయ చైర్మన్ పోరిక గోవిందనాయక్, ఎంపీపీ సూడి శ్రీనివాసరెడ్డి, మండల అధ్యక్షులు సాయికుమార్, మేడారం బోర్డు డైరెక్టర్ చందు లాల్, జిల్లా బిసి సెల్ అధ్యక్షులు సురేందర్, ప్రధాన కార్యదర్శి లకావత్ నరసింహా, అధికార ప్రతినిధి సురేష్, గ్రామ పార్టీ అధ్యక్షులు తాటి కొండ శ్రీనివాస్, భద్రయ్య, సుమలత తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి



**నల్లబెల్లి, జులై 28, ప్రభాతవార్త**
గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని నల్లబెల్లి మండల అధ్యక్షుడు యాకుబ్ పాషా అన్నారు. 23 రోజులుగా పంచాయతీ కార్మికులు నిరవదిక సమ్మె కొనసాగిస్తున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం బాదాకరమన్నారు. పంచాయతీ కార్మికులు చాలిచాలని వేతనాలతో ఇబ్బందులు పడుతున్నామని వెంటనే పేరుకుపోయిన సమస్యలను పరిష్కరించాలన్నారు. లేనట్లయితే సమ్మెను ఉధృతం చేస్తామన్నరు.

## డ్రైనేజీ మరమ్మత్తులో 22వ కౌన్సిలర్

**పరకాల, జులై 28, ప్రభాతవార్త**



పరకాల పట్టణంలోని జయడిలాక్స్ రహదారిలో 22వ వార్డు కౌన్సిలర్ కొలనుపాక భద్రయ్య, డ్రైనేజీ మరమ్మత్తు పనులు చేయించారు. శుక్రవారం పురపాలక సంఘం పారిశుద్ధ్య కార్మికులతో ఆ కాలువలోని పూడికను తొలగించారు. ఈ సందర్భంగా భద్రయ్య మాట్లాడుతూ ప్రతి ఇంటి వద్ద పారిశుద్ధ్యం పనులు ఎప్పటికప్పుడు చేపట్టాలని ఇంటి చుట్టు శుభ్రంగా ఉంటేనే మనం మంచి ఆరోగ్యంగా ఉంటామని సూచించారు. ఇంట్లో నీటి నిల్వలు ఉంచకుండా చూడాలని అన్నారు. ఆరోగ్యవంతమైన కుటుంబాల కోసం ప్రతి కుటుంబం తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. సైడు కాలువలు ఎప్పటికప్పుడు శుభ్రం చేసి బ్లీచింగ్ ఫౌడర్‌ను చల్లించే విధంగా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిద్దు, శానిటరి ఇన్‌స్పెక్టర్ గంటి వెంకట్‌రెడ్డి, మున్సిపల్ సిబ్బంది వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## నిరాశ్రయులైన వారికి నిత్యవసరాల పంపిణి

**పరకాల, జులై 28, ప్రభాతవార్త**
పరకాల పురపాలక సంఘం 4వ వార్డు పరిధిలోని ప్రగతినగర్‌లో నిరాశ్రయులైన వారికి కౌన్సిలర్ దేవునూరి రామకృష్ణ నిత్యవసర సరుకులు పంపిణి చేశారు. శుక్రవారం మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి ఆర్థిక సాయం చేయగా బాధితులకు ఆమె నిత్యవసర సరుకులు అందించారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం అసెంబ్లీ ప్రబారి దేవునూరి మేఘనాథ్, జిల్లా కార్యదర్శి ఎర్రం రామన్న, అధ్యక్షులు మార్త బిక్షపతి, మంతెన సంతోష్, శక్తి కేంద్రం ఇంచార్జి నాగెల్లి రంజిత్, కాగితపు చంద్రమోహన్ గోవిందు ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.



## వర్షానికి కూలిన ఇండ్లు

**పరకాల, జులై 28, ప్రభాతవార్త**



పరకాల పట్టణంలోని రాజుపేట కాలనీలో రవికుమార్ అనే వ్యక్తి ఇల్లు గురువారం రాత్రి కులిపోయింది. అల్పపీడనంతో కురిసిన వర్షాలతో నానిపోయిన ఆ ఇల్లు కుప్పకూలిపోయింది. అలాగే వడ్లవాడలో మహమ్మద్ ఫాతిమాబి ఇల్లు సైతం సగానికి పైగా కూలిపోయిందని ఆ బాధితులు తెలిపారు. ఇళ్ల కూలడంతో ఉండటానికి ఇళ్ల లేకుండా పోయిందని, ప్రభుత్వం తమకు ఆర్థిక సహాయం చేసి డబుల్‌బెడ్‌రూం కేటాయించి ఆదుకోవాలని కుటుంబ సభ్యులను వేడుకున్నారు.

## బొచ్చు చందర్‌ను పరామర్శించిన దొమ్మటి

**పరకాల, జులై 28, ప్రభాతవార్త**



కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ జిల్లా అద్యక్షుడు బొచ్చు చందర్ తండ్రి అంకూస్ అనారోగ్యంతో మృతిచెందగా శుక్రవారం టిపిసిసి ఉపాధ్యక్షులు దొమ్మటి సాంబయ్య పరామర్శించారు. అన్ని వేళలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కాగా పరకాల సర్పంచ్‌గా పనిచేసిన రూపకు అంకూస్ మామ కావడం గమనార్హం. ఈ నేపథ్యంలో పలువురు కాంగ్రెస్ నాయకులు ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పరకాల, నడికూడ మండల అధ్యక్షులు కట్కూరి దేవేందర్‌రెడ్డి, బుర్ర దేవేందర్‌గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మంద రామచందర్, మాజీ ఎంపిపి ఒంటేరు రామ్మూర్తి, కాంగ్రెస్ నాయకులు గూడెల్లి సదన్‌కుమార్, ఏకు రవికుమార్, ఎస్సీ సెల్ పరకాల అధ్యక్షులు బొమ్మకంటి చంద్రమౌళి, కాంగ్రెస్ నాయకులు మంద నాగరాజు, నారాయణ, ఉడుత సంపత్, కొక్కిరాల తిరుపతిరావు, దొమ్మటి నాని తదితరులు పాల్గొన్నారు.

## గొల్లపల్లిలో ఉచిత వైద్యశిబిరం

**నల్లబెల్లి, జులై 28, ప్రభాతవార్త**



మండలంలోని మేడపల్లి గ్రామంలోని ఆరోగ్య కేంద్రం పరిధిలోని గొల్లపల్లి గ్రామంలో వైద్యశిబిరాన్ని వైద్యాధికారి డా. కే. శశికుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. మొత్తం 65 మందికి ఓపీ సేవలు అందించారు. ఇందులో ఐదుగురికి జ్వరం వచ్చిన వారికి రక్తపూతలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు, వక్తిగత పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జీ.దామోదర్‌రెడ్డి, డా.కే.నగేష్, ఎంవో పి.సరితా, కే.దివ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## మోకుదెబ్బ వరంగల్ జిల్లా కమిటీ ఎన్నిక



**నర్సంపేట, జులై 28, ప్రభాతవార్త**
గౌడ జన హక్కుల పోరాట సమితి మోకు దెబ్బ వరంగల్ జిల్లా అధ్యక్షులుగా నర్సంపేట పట్టణంలోని ద్వారకపేటకు చెందిన గోపగాని వెంకన్నగౌడ్ ఎన్నికయ్యారు. శుక్రవారం గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ జిల్లా కమిటీ సమవేశంలో ముఖ్య అతిథిగా హాజరైన మోకుదెబ్బ జాతీయ కమిటీ చైర్మన్ అమరవేణి నర్సాగౌడ్ రాష్ట్ర కమిటీ ప్రధాన కార్యదర్శి అనంతుల రమేష్‌గౌడ్, గోపగాని వెంకన్నగౌడ్‌లకు నియమక పత్రాన్ని అందజేశారు. అలాగే జిల్లా కమిటీని ప్రకటించారు. వరంగల్ జిల్లా అధ్యక్షులుగా గోపగాని వెంకన్నగౌడ్, జిల్లా గౌరవ అధ్యక్షులుగా ఆరెల్లి శ్రీనివాస్‌గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బూర హేమచందర్‌గౌడ్, పంజాల వెంకట్‌గౌడ్, ప్రధాన కార్యదర్శులు దొనికెల సారంగపాణిగౌడ్‌లతో మండలాల కమిటీలను ఎన్నుకున్నారు.

## బాధితులను ప్రభుత్వం ఆదుకుంటుంది

**చెన్నారావుపేట, జులై 28, ప్రభాతవార్త**



ఇల్లుకోల్పోయిన బాదితులను ప్రభుత్వం తప్పకుండా ఆదుకుంటుం దని లింగగిరి గ్రామ సర్పంచ్ మాదారపు భాస్కర్ అన్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు గ్రామానికి చెందిన నూనె మల్లికాంబ పెంకుటిల్లు కూలిపోయింది. ఈ మేరకు విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ భాస్కర్ ఉపసర్పంచ్ బూరుగు రాజశేఖర్‌తో పాటు కూలిన ఇంటిని పరిశీలించారు. పరిసర ప్రాంతాలు పరిశీలించి బాదిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రస్తుతం క్లిష్టమైన పరిస్థితులు ఉన్నాయన్నారు. పంటలు దెబ్బతిని రైతులు నష్టపోయారని వరదల్లో ప్రజలు చుక్కుకుపోయారన్నారు. గ్రామాల్లో పూరిగుడిసెలు, పెంకుటిల్లు దెబ్బతిన్నాయన్నారు. బాదితులకు ప్రభుత్వం నుండి తగిన ఆర్థిక సహయం అందేలా తాము కృషి చేస్తామన్నారు. ఉన్నతాధికారులకు సమాచారం అందించి అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు మెడబోయిన కుమారస్వామి, తనుగుల వేణు, జక్కుల సాంబయ్య, భూంపల్లి ప్రసాద్ తదితరులు ఉన్నారు. అలాగే మండల కేంద్రం చెన్నారావుపేటలో హంస శ్రీనివాస్‌కు చెందిన ఇల్లు నేలకూలిందన్నారు. ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షాలతో ఇల్లు నేలమట్టమై తీవ్రంగా నష్టపోయారన్నారు. బాదితున్ని ప్రభుత్వం ఆదుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## పునరావాస కేంద్రాన్ని పరిశీలించిన రేవూరి ప్రకాష్‌రెడ్డి

**నర్సంపేట, జులై 28, ప్రభాతవార్త**



గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో లోతట్టు ప్రాంతమైన ఎన్టీఆం కాలనీ వాసులను పట్టణంలోని సిటిజన్ క్లబ్‌లో పునరావసే కంప్రదం కల్పించగా వారిని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే బిజెపి రాష్ట్ర నాయకులు రేవూరి ప్రకాష్‌రెడ్డి పరామర్శించి దుప్పట్లు పంపిణి చేశారు. రాభోయే రోజుల్లో ఎంతటి విపత్తు వచ్చినా మీ దగ్గరికి నీరు చేరకుండా చేస్తానని దానికి తగు చర్యలు తీసుకుంటానని హామి ఇచ్చారు. అనంతరం ఎన్టీఆర్ కాలనికి పోయి అక్కడి పరిస్థితిని తెలుసుకున్నారు. అనంతరం రామాలయం వీధిలోని శక్తి కేంద్రం ఇంచార్జి అయిన కందగట్ల నాగరాజు మేనమామ అయిన కనకబాలరాజు అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ వడ్డెపల్లి నర్సింహరాములు, జిల్లా ప్రధాన కార్యదర్శి రేసు శ్రీనివాస్, నర్సంపేట పట్టణ అద్యక్షులు బాల్నె జగన్, పట్టణ ప్రధాన కార్యదర్శులు కొంపెల్లి రాజేందర్, కల్లచర్ల రామాంజనేయులు వరంగల్ జిల్లా మహిళా మోర్చా అధికార ప్రతినిధి చిలువేరు రజినిభారతి పాల్గొన్నారు.

# బాధితులకు ప్రభుత్వం నష్టపరిహారం అందించాలి : ఈటల

ప్రభాతవార్త- హన్మకొండ:

గత వారం రోజులుగా కురిసిన భారీ వర్షలతో నష్టపోయిన ప్రజలకు ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం అందించాలని జాతీయ కార్యవర్గ సభ్యులు హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ అన్నారు. శుక్రవారం హన్మకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ ఆధ్వర్యంలో ఆయన నయీంనగర్‌లో వరద ప్రభావిత ప్రాంతాల్లో కలియతిరిగి నిన్న నీటిలో మునిగిన ఇళ్లకు వెళ్లి వారిని పరామర్శించారు. కావాల్సిన నిత్యవసర వస్తువులను వెంటనే అందిస్తామని తెలిపారు. పులివేల్పులలో మునిగిన ప్రాంతాలను పరిశీలించారు. తులసిబార్ చౌరస్తాలో నిన్న వరదలో కొట్టుకుపోయిన రాజుగౌడ్(41) మృదేహం గోపాలపురం చెరువులో దొరకడంతో చెరువు దగ్గరికి వెళ్లి నివాళ్లర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి ఈటల కుటుంబాన్ని తగిన విధంగా ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం హన్మకొండ హంటర్‌రోడ్డు డీన్‌దయాళ్‌నగర్‌లోని బిజెపి హన్మకొండ జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంత కుంబ వృష్టి ఎప్పుడు కురవలేదని పెద్దలు చెప్తున్నారన్నారు. హన్మకొండ, వరంగల్‌లో అన్ని కాలనీలు జలద్రిగ్భందంలో ఉన్నాయి. 12 ఫీట్లలోతులో నీళ్లు వచ్చాయి. ఎలక్ట్రానిక్ వస్తువులు కాలిపోయాయి. పిల్లలు సర్టిఫికెట్ కరాబ్ అయ్యాయి. ఉన్న నాలాలు 75 శాతం కబ్జాకు గురయ్యాయన్నారు. హైదరాబాద్‌లో వరదలప్పుడు 10వేల రూపాయలు ఎలా ఇచ్చారో ఇప్పుడు ఉమ్మడి వరంగల్ ఖమ్మం వరద ప్రాంతాలలో నష్టపరిహారం అందించాల న్నారు. ప్రతి ఇంటికి 25 వేల రూపాయలు ఇవ్వాలి. ఒక్కో షాపులు 2 రలక్షలు ఇవ్వాలని, సీఎం భేషజాలకు పోకుండా వెంటనే డబ్బులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. చని పోయిన వారి




కుటుంబాలకు 10లక్షల రూపాయల ఆర్ధికసాయం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు మార్తినేని ధర్మతరావు, కొండేటి శ్రీధర్, మొలుగూరి బిక్షపతి, బిజెపి రాష్ట్ర నాయకులు ఎనుగుల రాకేష్‌రెడ్డి, గురుమూర్తి, శివకుమార్, డా.పెసరు విజయచందర్‌రెడ్డి, రావుల కిషన్, కుసుమ సతీష్, జిల్లా నాయకులు ఆర్‌పి.జంయత్‌లాల్, కొండి జితేందర్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, బన్న ప్రభాకర్, తీగల భారతిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కేయూలో మహిళా కాంట్రాక్టు అధ్యాపకుల రిలే నిరాహార దీక్షల కొనసాగింపు

ఎడ్యుకేషన్ కేయూ, జూలై 28 ప్రభాతవార్త

కేయూలోని కాంట్రాక్టు మహిళా అధ్యాపకుల ఆధ్వర్యంలో తమ కాంట్రాక్టు ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ గురువారం చేపట్టిన రిలే నిరాహారదీక్షలు రెండవరోజు కొనసాగాయి. ఈ దీక్షల ప్రారంభానికి ప్రొ.పెద్దమల్ల శ్రీనివాసరావు ప్రారంభించి మాట్లాడుతూ అనేక సంవత్సరాల నుంచి కాంట్రాక్టు పద్ధతిపై పనిచేస్తూ యూనివర్శిటీకి ఎంతోసేవలందిస్తు న్యాక్ రావడానికి తమ వంతుగా ఎంతో కృషి చేశారు. సీఎం రాష్ట్రంలో కాంట్రాక్టు పద్ధతి పై పనిచేస్తున్న ఉద్యోగులను అందరిని రెగ్యులరైజ్ చేస్తానని హామీ ఇచ్చారు. సీఎం మాట ఇస్తే తప్పరు కాబట్టి మీ ఉద్యోగాలను తప్పనిసరిగా



రెగ్యులరైజ్ చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నానని తెలిపారు. ఈ దీక్షలు సాయంత్రం ఐదుగంటలకు కాంట్రాక్టు అధ్యాపక సంఘ సలహాదారులు డాక్టర్ డి.భిక్షపతి నిమ్మరసం ఇచ్చి ఈ దీక్షలను విరమింప చేసి మాట్లాడుతూ యూనివర్శిటీలలో పనిచేసే అధ్యాపకులను కూడా జూనియర్ కాలేజీ, డిగ్రీ కాలేజీ లెక్చరంలను రెగ్యులరైజ్ చేసిన విధంగానే రెగ్యులరైజ్ చేయాలని ప్రభుత్వాన్ని సవినయంగా కోరుతున్నామని తెలిపారు. దీక్షలకు భారాస విద్యార్థిసంఘ సీనియర్‌నాయకుడు పి.కొమురయ్య, పింగళి డిగ్రీ కళాశాల కామర్స్ అధ్యాపకుడు డాక్టర్ సిమెచ్.భాస్కర్ దీక్షల శిబిరానికి విచ్చేసి సంఘీభావం తెలిపారు. దీక్షలో కేయూ సీటిఏ జాక్ చైర్మనన డాక్టర్ పి.కరుణాకరరావు దీక్షా శిబిరానికి హాజరై సమస్యను సీఎం కోరుతామని తెలిపారు. దీక్షలో డా.నిరంజన్ శ్రీనివాస్, డా.చిర్రరాజు, డా.మామిడి లింగయ్య, డా.మాదాసి కనకయ్య, డా.శ్రీలత, డా.రాధిక, డా.రాజేశ్వరి, డా.లక్ష్మి, డా.మంజుల, డా.సునీత, డా.రమాదేవి, డా.సత్యజుల, డా.రవీందర్, డా.సదాశివ్, డా.నాగేశ్వర్‌రావు, డా.డి.శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ముంపుకు గురైన ప్రాంతాలను పరిశీలించిన ఎర్రబెల్లి

ప్రభాతవార్త- హన్మకొండ:



పట్టణంలో ముంపుకు గురైన పలు కాలనీల్లో రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పర్యటించి వరద బాదితులను పరామర్శించారు. శుక్రవారం ఎమ్మెల్యే ఆరూరి రమేష్, కలెక్టర్ సిక్తా పట్నా యక్‌లతో కలిసి పరిమల కాలనీ, జవహర్‌నగర్‌కాలనీ పరిశీలించారు. అనంతరం మామునూరు హెలీప్యాడ్ నుండి ఏటూరునాగారం కొండాయిల్లో వరదల్లో చిక్కుకొని ఇబ్బందులు పడుతున్న బాధితులకు ఆహార పొట్లాలు, నీరు మందులను స్వయంగా దగ్గరుండి అందంచారు. అలాగే భద్రాచలం ప్రాంతాల్లో వరదల్లో చుక్కుకొని ఆందోళన చెందుతున్న బాదితల కోసం హెలిక్యాప్టర్‌ను రిస్క్యూటీంలను ఆహార నీటి పొట్లాలను దగ్గరుండి పంపించారు.

## ఆర్ట్స్ అండ్‌సైన్స్ బోటనీ విభాగ ఒప్పంద అధ్యాపకులుగా డాక్టర్ జి.లక్ష్మారెడ్డి

ఎడ్యుకేషన్ కేయూ, జూలై 28 ప్రభాతవార్త :



కేయూ బోటనీ విభాగాధిపతిగా విశ్వవిద్యాలయ ఆర్ట్స్ అండ్‌సైన్స్ బోటనీ విభాగ ఒప్పంద అధ్యాపకులు డాక్టర్ జి.లక్ష్మారెడ్డిని నియమిస్తూ రిజిస్ట్రార్ ఆచార్య టి.శ్రీనివాసరావు ఉత్తర్వులు జారీచేశారు. డాక్టర్ లక్ష్మారెడ్డి ప్రస్తుత విభాగాధిపతి ఆచార్య మహ్మద్ ముస్తఫా నుంచి బాధ్యతలు స్వీకరిస్తారు. డాక్టర్ లక్ష్మారెడ్డి విశ్వవిద్యాలయ బోటనీ విభాగంలో 1988నుంచి పరిశోధకులుగా, 1992లో పీహెచ్‌డీ పట్టా పొందారు. 2000 సంవత్సరం వరకు పోస్ట్ డాక్టోరల్ ఫెలోగా ఉన్నారు. ఈయన ఈ పదవిలో ఆగస్టు 2024వరకు కొనసాగుతారు. ఈయన పదవి ఒప్పంద అధ్యాపక పదవితో ముడిపడి ఉంటుంది. పలువురు బోధనా బోధనేతర సిబ్బంది పరిశోధకులు, విద్యార్థులు, డాక్టర్ లక్ష్మారెడ్డిని అభినందించారు.

## భారీ వర్ష ఇండ్ల బాధితులను ఆదుకోవాలి

నర్సంపేట, జులై 28, ప్రభాతవార్త



విరామం లేకుండా కురుస్తున్న భారీ వర్షాల తాకిడికి గోడలు కూలి ఇండ్లు ద్వంసం అయిన బాధితులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని నర్సంపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. నర్సంపేట పట్టణంతో పాటు నియోజకవర్గంలోని 6 మండలాల పరిధిలోని నిరుపేద మధ్యతరగతి కుటుంబాలకు చెందిన పదుల సంఖ్యలో ఇండ్లు వర్షాల తాకిడికి ద్వంసం అయ్యాయి. పార్టీ వర్గాల ద్వారా తమ దృష్టికి రావడం కొన్నిచోట్ల ప్రత్యక్షంగా పరిశీలించారు. పట్టణంలోని 6వ వార్డుకు చెందిన ఎస్సీ కాలనీ, వల్లభనగర్, ఎస్సీ కాలనీలో ద్వంసం అయిన ఇండ్లను బీసీ సెల్ జిల్లా చైర్మన్ ఓర్సు తిరుపతి ఆధ్వర్యంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తిని రాజేందర్‌తో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో చిరుపెల్లి శరత్, కోడెం రాజు, గజ్జల మహేందర్, ఎల్ల కొమురయ్య, మద్ది యాకుబ్, పరిశాల లక్ష్మినర్సు, చెడుపల్లి కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాలతో దేశాయిపల్లిలో కూలిన ఇండ్లు

దుగ్గొండి, జులై 28, ప్రభాతవార్త

వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో మండలంలోని దేశాయిపల్లి



గ్రామంలో ఇండ్లు కూలి నానా ఇబ్బందులను పడుతున్నామని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలోని ఆకునూరి సారమ్మ, ఎస్సీ కాలనీలో మాజీ ఎంపిటిసి సాయికుమార్ ఇండ్లు కూలగా బాదితులు తమకు ప్రభుత్వం ఆదుకోవాలని ప్రస్తుత ఆర్ధిక సహాయంతో పాటు, డబుల్‌బెడ్‌రూమ్ పథకం వర్తింప చేయాలని వేడుకున్నారు.

# కాటారం వార్త

## ఉప్పొంగిన వాగులను పరిశీలించిన ఎస్ఐ



మహాముత్తారం, జూలై 28, ప్రభాతవార్త

మహాముత్తారం మండలంలోని కేశవపూర్-పెగడపల్లి మధ్యన గల పెద్దవాగు భారీ వర్షాలకు ఉప్పొంగడంతో 3రోజుల నుండి రవాణా స్థంభించిపోయింది. కురుస్తున్న వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఎటువంటి సాహసాలు చేయవద్దని మహాముత్తారం (అడవి ముత్తారం) ఎస్ఐ సుధాకర్ దాసరి సూచించారు. కావున లోతట్టు గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉంటూ తగు జాగ్రత్తలు పాటించాలని ఎస్ఐ సుధాకర్ దాసరి తెలిపారు.

## వాహన పత్రాలు కల్గి ఉండాలి

**-మహాముత్తారం ఎస్ఐ సుధాకర్ దాసరి**

**-నిమ్మగూడెంలో వాహన తనిఖీలు**



మహాముత్తారం, జూలై 28, ప్రభాతవార్త

వాహనాలు కలిగిన ప్రతి ఒక్కరూ వాహన పత్రాలతో పాటు వ్యక్తిగత లైసెన్స్‌లు కలిగి ఉండాలని మహాముత్తారం(అడవిముత్తారం) ఎస్ఐ సుధాకర్ దాసరి అన్నారు. శుక్రవారం మండలంలోని నిమ్మగూడెం గ్రామంలో వాహనదారులతో ఎస్ఐ సుధాకర్ మాట్లాడారు. వాహనదారులు వాహనాలను నడుపుతున్న క్రమంలో అవగాహన లేకుండా అజాగ్రత్తతో నడిపి తమ జీవితాలను అబాసుపాలు చేసుకోవద్దని సూచించారు. ఈతనిఖీల్లో వారితో పాటు పోలీస్ సిబ్బంది, వాహనదారులు ఉన్నారు.

## డాక్టర్ సుచరిత పాల్‌కు తిరిగి ఉత్తర్వులు

ఎడ్యుకేషన్ కేయూ, జూలై 28 ప్రభాతవార్త :

విశ్వవిద్యాలయ వసతి గృహ, మెస్‌లకు అదనపు సంచాలకులుగా పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ హెచ్‌ఆర్‌ఎం విభాగ ఒప్పంద అధ్యాపకురాలు పద్మాక్షి హాస్టల్ సంయుక్త సంచాలకులు డాక్టర్ సుచరిత పాల్‌ను తిరిగి ఉత్తర్వులు వచ్చే వరకు నియమిస్తూ రిజిస్ట్రార్ ఆచార్య టి.శ్రీనివాసరావు ఉత్తర్వులు జారీ చేశారు. ఈపదవి ఒప్పంద అధ్యాపక పదవితో ముడిపడి ఉంటుందని ఆ ఉత్తర్వులో పేర్కొన్నారు. పలువురు బోధనా బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు ఆమెను అభినందించారు.

## 31నుంచి ఆర్‌టీవో కార్యాలయంలో సేవలు షురూ

జనగామ టౌన్, జూలై 28 ప్రభాతవార్త :

జనగామ మండలం హైదరాబాద్ ప్రధాన హైవే పెంబర్తి కంబాలకుంటలో నిర్మాణం చేసిన ఆర్టీవో కార్యాలయం ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నీట మునిగిపోగా ఇప్పుడిప్పుడే తేరుకుంటుంది. చెరువు నీరు కార్యాలయంలోకి వెళ్లగా సిబ్బంది వాటిని తొలగించారు. చెరువులో ఆర్టీవో కార్యాలయం మునిగిపోవడంతో రెండురోజులుగా సేవలు నిలిచిపోయాయి. కాగా, ఈనెల 31వ తేదీ(సోమవారం ) నుంచి తిరిగి సేవలు మొదలు కానున్నాయి.

# పరకాల ఎదపై మిగిల్చిన బురద

**- రోడ్డు కుంగిపాయే.... వంతెన శిథిలమాయే! - రహదారులకు వరద ఉరి! - రవాణాకు అవస్థలే మరి! - చెరువులను గండ్లు... రైతులకు కడగండ్లు - ముంపునకు గురై ఇండ్లలో వస్తువులన్నీ పాయే**



**పరకాల- ప్రభాతవార్త:**
అల్పపీడన వర్షపు వరద పరకాల ప్రాంత ఎదపై బురద మచ్చను మిగిల్చింది. వరద ఉధృతికి పరకాల పట్టణంలోని హుజురాబాద్ రహదారిలోని మమతనగర్ రోడ్డు కుంగిపోయింది. దామెర చెరువు మత్తడిపోయడంతో వరద ఉధృతికి ఆ రోడ్డు నాశనం అయిపోయింది. అలాగే పరకాల శివారులోని రెండు నియోజకవర్గాలకు వారధిగా ప్రవహించే చలి వాగు వరద ఉధృతికి బ్రిడ్జికి రంధ్రం పడి శిథిలమైంది. ఆ బ్రిడ్జిపై వాహనాలు వెళ్తున్న క్రమంలో షేక్ అవుతుంది. ఏ సమయంలోనైనా కూలి కొట్టుకుపోయే ప్రమాదం ఉందని వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అలాగే చలివాగు సమీపంలోని మొండివాగు ఉప్పొంగి ప్రవహించడంతో తారు రోడ్డు కొట్టుకుపోయి లోతైన గుంత ఏర్పడింది. దీంతో రహదారులకు ఉరి వేసిన చందంగా మారింది. ఆ రెండు ఉదాంతాలతో పరకాల నుంచి భూపాలపల్లి, హుజురాబాద్ రహదారుల్లో రవాణా నిలిచిపోయింది. అలాగే పరకాల నుంచి అంబాల రూటులోనూ వరద ఉధృతితో శుక్రవారం రాకపోకలు స్థంబించాయి.

**చెరువులకు గుండ్లు.. రైతులకు కడగండ్లు!**
పరకాల మండలంలోని చెరువులు, కుంటలు నిండి ఘంటికలు మోగించే స్థాయికి చేరుకున్నాయి. సీతారాంపురం చెరువుకు గండి పడటంతో వరద నీరు దామెర చెరువుకు చేరుకుంది. దాంతో ఆ చెరువు మత్తడి వరద పరకాల పట్టణాన్ని అతలా కుతలం చేసి పైడిపల్లి చెరువుకు చేరింది. అప్పటికే నిండిపోయి ఉన్న ఆ చెరువుకు గండి పడింది. అలాగే మల్లక్కపేట పెద్ద చెరువుపై భాగంలో ఉన్న కుంటలకు గండిపడి వరద నీరు చేరడంతో దానికి సైతం గండిపడింది. ఈ నేపథ్యంలో ఆ చెరువుల కింద ఆయకట్టు భూముల పంటలన్నీ వరదలో కొట్టుకుపోయాయి. ఆ సేద్యపు భూముల్లో ఇసుక, బురద మేటలు వేశాయి. ఆ భూముల్లో వేసిన వరి, పత్తి, మిరప పంట చేలు వర్షదర్భణం అయిపోయాయి.

**ముంపు ఇళ్లలో వస్తువులన్నీ పాయే..**
వర్షానికి వరద ముంపుకు గురి అయిన నివాసాల్లోని వస్తువులన్నీ వరద ఉధృతికి కొట్టుకుపోయాయి. తినుబండారాలు కూడా లేకుండా పోయాయి. తఈ క్రమంలో పరకాల 9వ వార్డు కౌన్సిలర్ బెజ్జంకి పూర్ణచారి వారికి పాలు, ఆహార పదార్థాలు పంపిణి చేసి, మానవత్వాన్ని చాటుకోవడం విశేషం. అలాగే వరద ఉధృతిలో కొట్టుకుపోయిన వాహనాల కోసం బాధితులు వెతుకులాట కనిపించింది.

# ముంపు ప్రాంతాల్లో ఎమ్మెల్యే పర్యటన

**- సత్వర పనులకు ఆదేశం**

**పరకాల, జులై 28, ప్రభాతవార్త**
అల్పపీడన ప్రభావంతో వరద ముంపుకు గురైన ప్రాంతాలలో పరకాల ఎమ్మెల్యే చల్లా దర్మారెడ్డి శుక్రవారం పర్యటించారు. ఆయన వెంట అధికారులు, ప్రజాప్రతినిదులు ఉన్నాయి. ఈ క్రమంలో మల్లక్కపేట చెరువుకు గండిపడగా పరిశీలించారు. అలాగే నాగారంలోని పైడిపల్లి చెరువు గండిని పరిశీలించారు. తదుపరి శ్రీనివాసకాలనీలోని మత్తడి నాలాను సందర్శించారు. ఆ ప్రాంత బాదితులను పరామర్శించారు. అలాగే చలివాగు బ్రిడ్జికి రంధ్రం ఏర్పడగా పరిశీలించి, మొండి వాగు వద్ద కొట్టుకుపోయిన రహదారిని చూసి వెంటనే నేషనల్ హైవే



అధికారులతో కలిసి రోడ్డు మరమ్మత్తు పనులు చేయించి రవాణా సౌకర్యం కల్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ వరదల్లో కూడా బురద రాజకీయం చేయడం కాంగ్రెస్ పార్టీకి చెల్లిందని విమర్శించారు. తెలంగాణ రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని ఎన్నడు లేనంత అతి భారీ వర్షం ఒక్క రోజులో 60 సెం.బీ పడితే ఒక వైపు ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రభుత్వ అధికారులు వరదల్లో చిక్కుఉన్న ప్రజలను కాపాడుతుంటే కనిపిస్త లేదని ప్రశ్నించారు. ఈ చిల్లర రాజకీయాలు మానుకోక పోతే ప్రజలే మిమ్మల్ని తరిమికొడుతారు. ప్రజలకు మంచి చేయక పోయిన పర్వేలేదు చేసే వారిని విమర్శించడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సోదా అనిత రామకృష్ణ, వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్‌రెడ్డి, మున్సిపల్ కమీషనర్ శేషాంజన్‌స్వామి, మార్కెట్ చైర్మన్ బండి సారంగపాణి, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు డాక్టర్ మడికొండ శ్రీను, కౌన్సిలర్లు, మడికొండ సంప త్, మార్క ఉమాదేవి రఘుపతిగౌడ్, అడపా రాములు, ఏకు రాజు, ప్రజాప్రతినిధులు, అధికారులు, బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వరదలతో వనుకుతున్న వరంగల్

**- వాన తగ్గిన జలద్రిగ్భందంలోనే వందల కాలనీలు - నీటమునిగిన వేల ఇండ్లు**
**- ఇంకా పునరావాస కేంద్రాల్లోనే బిక్కుబిక్కుమంటున్న బాదితులు**

**ప్రభాతవార్త- హన్మకొండ:**
గత నాలుగు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురిసిన కుంబ వృష్టి వాన ఓరుగల్లును కుదిపేసింది. చారిత్రాత్మకమైన వరంగల్, హన్మకొండ, కాజిపేట త్రిసిటి నగరాలు నీట మునిగి నదులను తలపిస్తున్నాయి. ఇంకా వందల కాలనీలు జల ద్రిగ్భందంలోనే చిక్కుకొని వేల ఇండ్లు నీటమునగా వేలాది మంది నిరాశ్రయులుగా పునరావాస కేంద్రాల్లోనే బిక్కు బిక్కు మంటున్నారు. శుక్రవారం వరంగల్‌లో వాన తగ్గిన వరద నీరు తగ్గక ప్రధాన రహదారులన్ని ఎటు చూసిన జలమయంగానే మారాయి. భారీ వర్షాలకు హన్మకొండ వరంగల్ మధ్యలో చారిత్రాత్మకమైన భద్రకాళి చెరువు వరద ఉధృతికి తెగడంతో పోతన నగర్, కాకతీయ నగర్, రంగంపేట, ఎంజిఎం జంక్షన్‌తో పాటు ములుగు రోడ్డు జంక్షన్, ఆటో నగర్, కరీమాబాద్ సిరంగరాజుతోట, గేటుబజార్ అనేక కాలనీలు నీటమునిగాయి. హన్మకొండలోని వడ్డెపెల్లి చెరువు, బట్టపల్లిలోని ఊర చెరువు నిండుకుండలా నిండి మత్తడి పోస్తుండటంతో హన్మకొండ వరంగల్ వర్షపు నీటితో పాటు నగరంలో నాలాల డ్రైనేజి నీరు తోడవ్వడంతో వరద ఉధృతితో నగరంతో నాలాలు ఉప్పొంగి నదులను తలపిస్తున్నాయి. లోతట్లు ప్రాంతాల కాలనీల ప్రజలు గత మూడు రోజులుగా తమ ఇండ్లలోనికి నీరు రావడంతో కట్టుబట్టలతో పరుగో, పరుగో అంటూ ఆవాస పునరావాస కేంద్రాలకు పరుగులు పెట్టారు. కాజిపేట వరంగల్ హన్మకొండకు లింక్‌గా ఉన్న హంటర్ రోడ్డు రాకపోకలు సైతం బందయ్యాయి. హన్మకొండ నగరంలోని జవహార్‌కాలనీ, ఆర్టీసికాలనీ, పరిమిలకాలనీ, గోపాలపురం, వాజ్‌పయ్‌నగర్, కేయూ జంక్షన్ నయీంనగర్ ప్రాంతాలు ప్రధాన రహదారులన్ని వరద నీటితోనే నిండి ఉన్నాయి. ఖాజిపేట, మడికొండలోని వైఎస్ఆర్ నగర్ కాలనీ, డిజిల్‌కాలనీ, హన్మకొండలోని న్యూశాయంపేట, ప్రకాష్‌రెడ్డిపేట, లోతట్లు ప్రాంతమైన పోస్టల్ కాలనీలు రహదారులన్ని జలద్రిగ్భందంలోనే చిక్కుకున్నాయి. కాగా అధికార యంత్రాంగం తక్షణ చర్యలు చేపట్టినప్పటికి పదుల సంఖ్యలో కాలనీల నీరు ఇంకా నీటమునిగే ఉండటం ఆయా కాలనీల వరద బాధితులు అధికార యంత్రాంగంపై మండిపడుతున్నారు.

**ప్రభుత్వంపై మండిపడుతున్న ఓరుగల్లు నగరవాసులు.**




నగరాన్ని సర్వాంగా సుందరంగా, మరో డల్లాస్‌గా, సింగపూర్‌గా తీర్చిదిద్దుతామని పాలకులు చెబుతున్న మాటలు నీటి మూటలయ్యాయని గతంలోనే కుంబవృష్టి వరదలతో ఓరుగల్లు నగరం అతలాకుతలం అవ్వగా నాడు ఓరుగల్లును పర్యటించిన మున్సిపల్, ఐటి శాఖ వర్యులు తారకరామారావు నాడు పర్యటించి మరోసారి ఓరుగల్లు నగరం ముంపుకు గురికాకుండా శాశ్వత చర్యలు చేపడుతామని హామి ఇచ్చినప్పటికి ఆ హామి నెరవేరలేదని నగర ప్రజలు బాహాటంగానే ప్రభుత్వంపై నిప్పులు చెరుగుతున్నారు. గతంలో నష్టపోయిన ఓరుగల్లు వరద బాదితుకు పదివేల రూపాయల చొప్పున నష్టపరిహారం చెల్లిస్తున్నామని హామి ఇచ్చినప్పటికి ఆ హామి నెరవేర్చలేదని ముచ్చటగా మూడో సారి ఓరుగల్లు నగరం ముంపుకు గురై వందల కోట్ల రూపాయల నష్టం జరుగగా తమ ఇండ్లు నీటమునిగి నిరాశ్రయులమైనామని ఈ సారి అయినా ప్రభుత్వం చొరవ చూపి నీటమునిగిన ఇండ్లలో నష్టపరిహారాన్ని అంచనా వేసి తక్షణమే ఆర్థిక సహాయాన్ని అందించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.




## కల్లెడలో సహాయక చర్యలు చేపట్టిన అధికారులు

**పర్వతగిరి, జులై 28, ప్రభాతవారం**



గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల ప్రభావం వలన కల్లెడ గ్రామానికి మూడు వైపులా నుండి ప్రమాదం పొంచి ఉన్న సందర్భంగా బుదవారం రాత్రి కల్లెడ చెరువు, చిన్నతూము దగ్గర గండిపెట్టడం జరిగిరింది. దీంతో కల్లెడ, భూర్గుమళ్ల గ్రామాల మధ్యలో రాకపోకలకు అంతరాయం ఏర్పడటం వలన జెసిబి సహాయంతో రోడ్డు పనులను ప్రారంభించారు. గండిపెట్టడం వల్ల పూర్ణచందర్‌రావు అనే రైతులకు జరిగిన నష్టాన్ని పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ అజ్మీర కోమి, వైస్ ఎంపిపి ఎర్రబెల్లి రాజేశ్వరరావు, ఎంపిడివో చక్రాల సంతోష్‌కుమార్, స్థానిక సర్పంచ్ ఉసపెల్లి శోభ, పరమేశ్వర్‌రావు, ఎంపివో పాక శ్రీనివాస్, గుత్తేదారు ఎన్నమనేని మనోజ్‌కుమార్, కార్యదర్శులు ఉన్నారు.

## ముంపు ప్రాంతాల్లో సహాయక చర్యలు

**రాయపర్తి, జులై 28, ప్రభాతవార్త**



రాయపర్తి మండల కేంద్రంలో కురుస్తున్న భారీ వర్షాలకు చెట్లువిరిగి ఇండ్లమీద పడటంతో తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆదేశాల మేరకు గ్రామ సర్పంచ్ గారే నర్సయ్య ఆధ్వర్యంలో జెసిబి సహాయంతో మరమ్మత్తు చర్యలు చేయించి సహాయక చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపిటిసి ఐత రాంచందర్, బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చందురామ్‌యాదవ్. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు ఐత కుమార్, ఐత రవి, పిరాని రవి, రాకేష్, సంపత్ పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిత్యవసర సరుకుల పంపిణి

**రాయపర్తి, జులై 28, ప్రభాతవార్త**



గత నాలుగు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురస్తున్న భారీ వర్షాల కారణంగా ఇండ్లలోకి నీరు చేరి నిరాశ్రయులైన మండలంలోని పెరికేడు గ్రామానికి చెందిన వెన్ను కృష్ణమూర్తి, బిరు చంద్రయ్య, ఆంద్ర కొమురయ్య, తాటికాయల కొమురమ్మ, తోటకూరి సోమయ్యలకు శుక్రవారం లయన్స్‌క్లబ్ ఆఫ్ వర్ధన్నపేట వారు నిత్యవసర వస్తువులు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న లయన్స్‌క్లబ్ నాయకులు బిల్లా సుభాష్‌రెడ్డి, కే.లింగమూర్తి, గ్రామ సర్పంచ్ చిన్నాల తారాశ్రీరాజబాబు, మేరు యాకయ్య, సల్ల ఐలోని పాల్గొన్నారు.

## వర్షబాదితులను పరామర్శించిన వడ్లకొండ సర్పంచ్

**పర్వతగిరి, జులై 28, ప్రభాతవార్త**



గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో నష్టపోయిన బాదితులను స్థానిక సర్పంచ్, సర్పంచ్‌ల ఫోరం మండల అధనక్షుడు అమడగాని రాజుయాదవ్ శుక్రవారం సందర్శించి పరామర్శించారు. ప్రభుత్వం అన్ని విధాలుగా వారికి అండగా ఉంటుందని వర్షాలు తగ్గుముఖం పట్టేంత వరకు పునరవాస కేంద్రాలు ప్రభుత్వ పాఠశాలలో ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఉప్పలయ్య, పంచాయతీ కార్యదర్శి సునీల్, మాజీ ఎంపిపి వల్లందాసు రంగయ్య, దుర్గారావు, జెల్ఎం రవి, చిన్న రంగయ్య, నాగరాజు, చిన్ని, రాజు, ప్రశాంత్, విజయ్, గ్రామ పంచాయతీ సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# వరద బాధితుల పునరావాస కేంద్రాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే

**నర్సంపేట, జులై 28, ప్రభాతవార్త**

వరద బాదితుల పునరావాస కేంద్రాన్ని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పరిశీలించారు.గత కొద్ది రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు నర్సంపేట పట్టణంలోని ఎన్టీఆర్ నగర్ ప్రాంతానికి ప్రమాదం పొంచి ఉందని గ్రహించిన ఎమ్మెల్యే పెద్ది రెస్క్యూ బృందాన్ని ఏర్పాటు చేసిన అక్కడ నివసిస్తున్న ప్రజలను సురక్షితంగా నర్సంపేట పట్టణం మాదన్నపేట రోడ్డులోని సిటిజన్స్ క్లబ్ నందు ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రానికి తరలించడం జరిగింది. శుక్రవారం ఆ కేంద్రాన్ని ఎమ్మెల్యే సందర్శించి, వారిని పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.పునరావాస కేంద్రంలో బాదితుల కోసం అన్ని రకాల ఏర్పాట్లు చేశామని ఎవ్వరూ కూడా ఆందోళన చెందవద్దని వారికి ధైర్యం చెప్తూ భరోసానివ్వడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే వరద బాధుతులకు భోజనాలు ఏర్పాటు చేసి వారికి స్వయంగా దగ్గరుండి వడ్డించారు.ఎమ్మెల్యే వెంట మున్సిపల్ చైర్పర్సన్, కమిషనర్, పట్టణ పార్టీ అధ్యక్షులు, కౌన్సిలర్లు, ఇతర ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# వీఆర్ఏ జీవితాలలో వెలుగులు నింపిన కేసిఆర్

**నెక్కొండ, జులై 28, ప్రభాతవార్త**

వీఆర్ఏల జీవితాలలో మర్చిపోలేని రోజు 24-07-2022 అని ముఖ్యమంత్రి కేసిఆర్ చేతుల మీదుగా వీఆర్ఏల రెగ్యూలరైజేషన్ జీవో ఎంఎస్ నెంబర్ 81 విడుదల చేయడం జరిగిందని వీఆర్ఏ రాష్ట్ర జేఏసీ సెక్రటరీ కర్ణకంటి రమేష్ అన్నారు. రాష్ట్రంలోని 20555 మంది వీఆర్ఏల తరుపున ముఖ్యమంత్రి కేసిఆర్‌కి ధన్యవాదాలు తెలియజేశారు. ముఖ్యమంత్రి కేసిఆర్ తెలంగాణ రాష్ట్రంలో చిన్న ఉద్యోగులను కూడా చేరదీసి వారికి న్యాయం చేయడం, తరతరాల నుండి ప్రభుత్వానికి ప్రజలకు సేవ చేస్తూ ఉద్యోగం చేస్తున్న వీఆర్ఏలకు గుర్తింపు ఇచ్చి తెలంగాణ ప్రబుత్వం వచ్చిన తర్వాత జీతం పెంచారు. అదేవిధంగా ఎక్కడ ఏ రాష్ట్రంలో లేని విధంగా అడగక ముందే వీఆర్ఏలు అందరిని పే స్కేల్ ఎంప్లాయిస్‌గా గుర్తిస్తామని అసెంబ్లీలో హామి ఇచ్చారు. అనేక సంక్షేమ పథకాలు ప్రత్యేక్షంగా ప్రజలకు చేరేలా చూస్తున్న వీఆర్ఏలకు గుర్తింపు ఇవ్వడం చాలా సంతోషకరంగా భావిస్తున్నారు. తరతరాలుగా గ్రామాల్లో సహాయకులుగా పనిచేస్తున్న వీఆర్ఏలకు సరైన గౌరవం లేదు. ఒక ఉద్యోగి గాను సరైన గుర్తింపు లేదు. కానీ తెలంగాణ ప్రభుత్వ నిర్ణయంతో ప్రస్తుతం వీఆర్ఏలు ఒక గౌరవ స్థాయి దక్కింది. తమ సమస్యల పరిష్కారం కోసం శాశ్వత ఉద్యోగం కల్పించాలని వీఆర్ఏలు గతంలో 80 రోజుల సమ్మెతో పాటు తెలంగాణ ఉద్యమమే స్పూర్తిగా వినూత్న నిరసనలు పోరాటాలు చేశారన్నారు. మంత్రి కేటీఆర్ జన్మదిన సందర్భంగా జీవో విడుదల చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. జీవో విడుదల చేసినందుకు గాను ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు, మంత్రివర్యులు కేటీఆర్, హరీష్‌రావు, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డికి అందరు వీఆర్ఏల తరుపున హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు.



# నర్సంపేట వార్త

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందించిన ఎమ్మెల్యే

**నర్సంపేట, జులై 28, ప్రభాతవార్త**

పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి రూ.3.50,000 విలువైన సీఎం ఆర్ఎఫ్ చెక్కులను బాదితులకు శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైద్యం చేయించుకునే ఆర్థిక స్థోమత లేని ఎంతో మంది నిరుపేదలకు సిఎం రిలీఫ్‌ఫండ్ పథకం ఒక వరంలా మారిందని ఆరోగ్యశ్రీ పథకం కింద వర్తించని అనేక రోగాలకు సీఎంరిలీఫ్‌ఫండ్ ఎల్‌వోసి ద్వారా వైద్యం చేయించుకోవచ్చని తెల్లరేషన్ కార్డు ఫుడ్ సెక్యూరిటీ కార్డు ఉన్న పేదవారు సీఎం రిలీఫ్‌ఫండ్‌కి దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు. అందులో భాగంగా శుక్రవారం నల్లబెల్లి మండలం మూడు చెక్కులపల్లి గ్రామానికి చెందిన సపావల్ వాలీకి 150,000 అదేవిధంగా బజ్జుతండా గ్రామానికి చెందిన తేజావత్ రాజన్న 200,000 విలువైన సీఎంఆర్ఎస్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారన్నారు. ఈ కార్యక్రమంలో గోవిందాపూర్ ఎంపిటిసి దేవ్‌నాయక్, బజ్జుతండా సర్పంచ్ తిరుపతి,వ ఆర్డు సభ్యులు తదితరులు ఉన్నారు.



## దెబ్బతిన్న రోడ్లను పరిశీలించిన అధికారులు

**నెక్కొండ, జులై 28, ప్రభాతవార్త**

గత నాలుగు రోజులుగా కురిసిన భారీ వర్షాలకు నెక్కొండ మండలం లోని రహదారులు నెక్కొండ-నర్సంపేట, నెక్కొండ-చంద్రుగొండ రహదారులు వట్టే వాగు ఉధృతంగా ప్రవహించడంతో దెబ్బతిన్న రోడ్డును నర్సంపేట శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు తక్షణమే రోడ్డు మరమ్మత్తులు చేపించాలని ఆదేశానుసారం ఆర్ అండ్ బి ఏఈతో కలిసి దెబ్బతిన్న రోడ్డులను పరిశీలించిన నెక్కొండ మండలం ఎంపీపీ జాటోతు రమేష్ నాయక్, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సంగని సూరయ్య, నర్సంపేట బార్ అసోసియేషన్ అధ్యక్షులు కొమ్ముురమేష్ యాదవ్, అమిన్ పేట గ్రామ సర్పంచ్ గరికపాటి హనుమంతరావు, మండల నాయకులు కారింగుల సురేష్, నెక్కొండ పట్టణ ఉప సర్పంచ్ దేవానబోయిన వీరభద్రం, దీక్షకుంట్ల ఎంపీటీసీ లింగాల అజయ్, పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కొణిజెటి భిక్షపతి, నాయకులు మాతంగి రాజు, కళ్యాణ్, మండల ఎంపీడీవో, ఏపివో, అన్ని డిపార్మెంట్‌ల ఏఈలు తదితరులు పాల్గొన్నారు.



## తరిమెల నాగిరెడ్డి ఆశయాలను కొనసాగిద్దాం

**నర్సంపేట, జులై 28, ప్రభాతవార్త**

అమరుడు తరిమెల నాగిరెడ్డి ఆశయాలను కొనసాగిద్దామని సిపిఐ ఎంఎల్ రాష్ట్ర నాయకులు మోడెం మల్లేషం అన్నారు. శుక్రవారం 47వ వర్ధంతి సందర్భంగా సిపిఐ ఎంఎల్ నర్సంపేట జోనల్ కమిటీ ఆధ్వర్యంలో నర్సంపేటలో పార్టీ కార్యాలయంలో నాగిరెడ్డి విప్లవ జోహార్లు అర్పించిన అనంతరం కార్యకర్తలను ఉద్దేశించి వారు మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు విప్లవాకారుల నాయకుడు, పీడిత, ప్రజల ప్రియతముడు, భారత యుద్ధపంథా రూపొందించటంలో ప్రముఖ పాత్ర వహించిన అమరుడు కామ్రేడ్ తరిమెల నాగిరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి ఈర్లపైడి, జిల్లా ఈరెల్లి రామచంద్రు, బూమ అశోక్, శివరాత్రి కుమార్, భూవనగిరి రామ్మూర్తి, సారయ్య, ప్రజా సంఘాల నాయకులు కడారి సురేష్, దండు శ్రీనివాస్, జనగాం దేవస్వామి తదితరులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

**చెన్నారావుపేట, జులై 28, ప్రభాతవార్త**



మండలంలోని అక్కల్‌చెడ గ్రామంలో బాదిత కుటుంబానికి బిఆర్ఎస్‌నాయకులు ఆర్థిక సహాయం అందించారు. గ్రామంలోని హర్యతండాకు చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త బాదావత్ పూలు వర్షానికి నేలమట్టమైందన్నారు. ఈ మేరకు బిఆర్ఎస్ మండల యువ నాయకుడు కంది కృష్ణచైతన్య తనవంతుగా ఇచ్చిన రూపాయల రెండు వేల ఆర్థిక సహాయాన్ని స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అందించి అండగా నిలిచారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు దోని రామచంద్రు, భూక్య కిషన్‌నాయక్, బాదావత్‌రామ్లా వీరు, బాదావత్ కృష్ణ, కోరె రమేష్, లావుడ్య దేవ్‌సింగ్, బాదావత్ భద్రు, వస్త్రం వీరు, ఎల్లయ్య, రామ్‌సింగ్, లచ్చిరామ్ తదితరులు పాల్గొన్నారు.

## లింగాపురాన్ని సందర్శించిన స్వచ్ఛగ్రామీణ అధికారులు

**చెన్నారావుపేట, జులై 28, ప్రభాతవార్త**



భారత ప్రభుత్వ స్వచ్ఛ సర్వేక్షణ గ్రామీణ అధికారులు లింగాపురం గ్రామాన్ని శుక్ర వారం సందర్శించారు. స్వచ్ఛ భారత్ సర్వేక్షణ కార్యక్రమం లో భాగంగా స్వచ్ఛభారత్ మిషన్ జిల్లా కోఆర్డినేటర్ మలినేని శ్రీనివాసరావు, టీమ్ సూపర్‌వైజర్ శ్రీనివాస్, గ్రామీణాధికారులు సాయికుమార్, మధులు గ్రామాన్ని సందర్శించారు. ముందుగా పారిశుద్ధ్య నివారణ తడిచెత్త, పొడిచెత్త సేకరణ నీటి కాల్వల పరిశీలన వంటి కార్యక్రమాలు ఎలా జరుగుతున్నాయో తెలుసుకున్నారు. స్వచ్ఛ సర్వేక్షన్‌కోసం చేపట్టి అమలు చేసిన ప్రగతి ఎలా ఉందో తెలుసుకున్నారు. అలాగే గ్రామంలో ఉన్నటువంటి ప్రభుత్వ పాఠశాలలు పునరావాస కేంద్రాలు, పలు గృహాలను సందర్శించారు.ఈ కార్యక్రమంపై స్థానికులతో మాట్లాడి వివరాలు సేకరించారు. కేంద్రం చేపట్టిన ఈ పథకం ఎంతో ప్రతిష్టాత్మకమైందని వారు పేర్కొన్నారు. అందరి భాగస్వామ్యంతోనే కార్యక్రమాన్ని విజయవంతమవుతాయన్నారు. ఇందుకు ప్రభుత్వ యంత్రాంగం నిరంతరం పర్యవేక్షణ చేస్తూ ఆదర్శంగా నిలువాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో ఈగల భారతి, గ్రామ సర్పంచ్ తప్పెట రమేష్, పంచాయతీ కార్యదర్శి శ్వేత, ఫీల్డ్ అసిస్టెంట్ రమేష్, అంగన్‌వాడి ఆశా కార్యకర్తలు ఊర్మిళ, హేమలత, సంధ్య, అరుణ, శారద, తేజ, రాజు తదితరులు పాల్గొన్నారు.

## కళాశాల హాస్టల్ సొంతభవనాలు ఏర్పాటు చేయాలి

**నర్సంపేట, జులై 28, ప్రభాతవార్త**



నర్సంపేట పట్టణంలోని ఉన్న కళాశాల హాస్టల్ సొంతభవనాలు ఏర్పాటు చేయాలని ఏబిఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బోట్ల నరేష్ డిమాండ్ చేశారు.శుక్రవారం నర్సంపేట పట్టణంలోని ఏబిఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఇటీవల కురిసిన వర్షాల నేపథ్యంలో ప్రభుత్వ కళాశాల హాస్టల్ నెలకొన్న సమస్యలు తెలుసుకునేందుకు పట్టణంలోని బిసి కళాశాల హాస్టల్ సందర్శించగా అనంతరం విద్యార్థులతో ఏబిఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బోట్ల నరేష్ మాట్లాడుతూ కళాశాల హాస్టల్ ప్రారంభమై రెండు నెలలు గడుస్తున్నప్పటికీ కళాశాల హాస్టల్‌లో మెరుగైన వసతులు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బంది పడుతూ విద్యను కొనసాగించే పరిస్థితి నెలకొందని అన్నారు.గత 5 రోజుల నుండి ఎడతెరపిలేని భారీ వర్షం కురవడం వలన హాస్టల్ విద్యార్థులు అద్దె భవనంలో ఉంటూ ఎప్పుడూ ఏం జరుగుతుందో అని బిక్కుబిక్కుమంటూ కాలం వెలదీసే పరిస్థితి నెలకొంది.సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు సొంత భవనాలు ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి, ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికి కూడా ఫలితం శూన్యమని అన్నారు. కావున జిల్లా వ్యాప్తంగా భారీ వర్షం కురవడం వలన విద్యార్థులు తీవ్ర ఇబ్బంది గురవుతున్నారు. కాబట్టి విద్యార్థులకు తాత్కాళికంఆ ఏర్పాట్లు చేసి వారిని ఆదుకోవాలని అన్నారు. అదేవిధంగా సంక్షేమ హాస్టళ్లతో పాటు సొంత భవనాలు ఏర్పాటు చేసి విద్యార్థులను ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రదీప్‌కిషోర్, వినయ్‌ప్రశాంత్, రాజేందర్, ప్రవీణ్, వినయ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధికి కృషి చేయాలి

**దుగ్గొండి, జులై 28, ప్రభాతవార్త**



గ్రామాభివృద్ధికి అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేసి కృషి చేయాలని స్వచ్ఛభారత్ మిషన్ సెంట్రల్ టీం మెంబర్ రవీందర్ అన్నారు. శుక్రవారం తిమ్మంపేట గ్రామంలో డంపింగ్‌యార్డు, పాఠశాల గ్రామంలో కొన్ని ఇండ్లలో మరుగుదొడ్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి శ్రీధర్‌గౌడ్, పంచాయతీ కార్యదర్శి శశిధర్, ఫీల్డ్ అసిస్టెంట్ సుమలత, పాల్గొన్నారు.

# కన్నీటి సంద్రాన కొండాయి

**-మృత్యువు కౌగిలి మిగిల్చిన విషాదం -నిర్విరామంగా కొనసాగుతున్న ఎన్‌డిఆర్ఎఫ్ బృందాల సేవలు -అయినవారిని కోల్పోయిన బాధలో మిన్నంటిన ఆప్తుల రోదనలు -రెస్క్యూ ఆపరేషన్ చేపట్టిన జిల్లా ఎస్పీ గౌష్ ఆలం ఐపిఎస్**

**ములుగు జిల్లా ప్రభాతవార్త:**
జంపన్న వాగు ఆకస్మాత్తుగా ఉప్పొంగగా కొండాయి, మల్యాల గ్రామాలలోకి ప్రవేశించిన భారి వరద గ్రామాన్ని చుట్టుముడుతుండగా భయబ్రాంతులకు గురైయిన కొండాయి గ్రామప్రజలు పక్క గ్రామానికి చేరుకోవాలని చేసిన ప్రయత్నంలో రషీద్ అనే వ్యక్తి కుటుంబం, ఇతరులు కలిపి 8 మంది వాగు ఉద్రీతికి కొట్టుకపోయారు. విషయం తెలుసుకు8న్న జిల్లా ఎస్పీ గౌష్ ఆలం ఐపిఎస్, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి హుటాహుటిన రెస్క్యూ ఆపరేషన్ చేపట్టారు. వరద ఉద్రీతికి 8 మంది గల్లంతు8 అవగా 5 శవాలు లభ్యం కాగా 3 డెడ్ బాడీస్ ఆచూకీ లభించలేదు. స్వయంగా రంగంలోకి దిగిన జిల్లా ఎస్పి, ఓఎస్డి వారి టీంతో కలిసి 3 గంటల పాటు నిర్విరామంగా గాలించగా చివరికి కనుగొన్నరు. వెంటనే డెడ్ బాడీస్ వారి బంధువులకు చూపించి తదుపరి కార్యక్రమాల కోసం పిహెచ్‌సి ఏటూరునాగారం హాస్పిటల్‌కు తరలించారు. దొడ్ల నుండి కొండాయి మధ్యలో గల వంతెన జంపన్న వాగు ఉద్రీతికి కూలిపోగా సహాయక చర్యలకు తీవ్ర ఆటంకం కలిగాయి. ఎస్పి, జిల్లా డిసస్టర్ అండ్ రెస్పాన్స్ ఫోర్స్, ఎన్‌డీఆర్ఎఫ్ బృందాలు రంగంలోకి దింపి రక్షణ చర్యలను చేపట్టారు.



సంఘటన స్థలానికి చేరుకున్న జిల్లా ఎస్పీ, ఓఎస్డి బాధితులకు హెలికాప్టర్ ద్వారా ఆహారం, మంచి నీళ్లు అందించారు. ఈ కార్యక్రమంలో ఓఎస్‌డి అశోక్‌కుమార్ ఐపిఎస్, ఏఎస్‌పి ఏటూరునాగారం సంకీర్త్, ఎస్‌ఐ ఏటూరునాగారం కృష్ణప్రసాద్, ఎస్‌ఐ రామకృష్ణ, డిడిఆర్ఎఫ్ టీం, ఎన్‌డీఆర్ఎఫ్ టీం పాల్గొన్నారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. ఈ రెస్క్యూ ఆపరేషన్‌లో భాగంగా 5 మంది గర్భిణీ స్త్రీలను, 7 డెడ్ బాడీస్, 3 పేషెంట్స్, 1 హృదయ సమస్య, 1 ఫిడ్స్, గంతు సమస్య వారిని ఇతర సమస్యలు గల వారిని మొత్తంగా 80 మందిని వాగు దాటించి హాస్పిటల్‌కు పంపడం జరిగిందని తెలియజేశారు.

# మృతుల కుటుంబాలకు రూ.25 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి

**ఏటూర్‌నాగారం,జూలై 28, ప్రభాతవార్త:**
గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా జంపన్న వాగు ఉధృతికి కొండాయి గ్రామంలో వరదలకు గల్లంతై మృతి మృతుల కుటుంబాలకు ఒకొక్కరికీ రూ. 25 ఎక్స్‌గ్రేషియాను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని, ఇల్లు కోల్పోయిన బాధితులకు ఇంటి నిర్మాణాలు చేపట్టి ఇవ్వాలని ములుగు ఎమ్మెల్యే సీతక్క అన్నారు. వరదలలో గల్లంతై మృతి చెందిన మృత దేహాలను శుక్రవారం ఎమ్మెల్యే సీతక్క కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి సందర్శించి వారి కుటుంబాలకు ప్రగాఢ సానుబూతిని తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ



ప్రభుత్వ రెడ్ అలర్ట్ ప్రకటించిన నేపథ్యంలో ములుగు జిల్లా పరిషత్‌ను ఎప్పటికప్పుడు కలెక్టర్, ఎస్పీల ద్వారా ప్రభుత్వానికి తెలియజేశానని అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలో హెలికాప్టర్ అందుబాటులో ఉంటే కొండాయి సంఘటనలో కనీసం నలుగురైదుగురి ప్రాణాలైనా కాపాడుకునేవారిమని అన్నారు. ప్రభుత్వం ఎందుకు ఆశ్రద్ధ చేసిందో అర్థం కావడంలేదని అన్నారు. భారీ వర్షాలకు జంపన్న వాగు ఉధృతితో జిల్లాలో 20 గ్రామాలకు ముంపుకు గరైయ్యాయని అన్నారు. బాధిత కుటుంబాలకు నష్ట పరిహారం చెల్లించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో ఆర్డినేటర్ ఇర్సవడ్ల వెంకన్న, మండల పార్టీ అధ్యక్షులు రఘు, మైనార్టీ సె ల్ అధ్యక్షులు అయూబ్‌ఖాన్, ఎంపిటీ గుడ్ల శ్రీలత దేవేందర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మేడారం కన్నీరు..!

**-జంపన్నవాగుపొంగి ఎంతో ముంచింది. -లక్షల్లో నష్టం వాటిళ్ళగా దుకాణదారులు నష్టపోయారు. -7 గ్రామాల ప్రజలు నిండా మునిగి సర్వం కోల్పోయారు -సహాయక చర్యల్లో పోలీసు అధికారులు సేవలు -మేడారం సర్వం కోల్పోయి బాధిత కుటుంబాలు అర్ధనాధాలు**

**మేడారం, ప్రభాతవార్త :**
మేడారం కన్నీరు పెడుతుంది. జంపన్నవాగు ఉధృతంగా ప్రవహించి మేడారంతో పాటు చుటుపక్కల గ్రామాలను ముంచెత్తింది. జంపన్నవాగు మేడారంలోని సమ్మక్క, సారలమ్మ, గద్దలను ముంచింది. వాగు ప్రవాహానికి నష్టపోయిన బాదితులు కన్నీరుపెడుతున్నారు. గద్దె చుట్టుపక్కల దుకాణాల మొత్తానికి ఏమి తీసుకోకుండా కట్టుబట్టలతో బయటకు వెళ్ళారు. గద్దల చుట్టూ పక్కల గల అనేక షాపుల యజమానులు ఎలాంటి వస్తువులు తీసుకోకుండా బయటకు వెళ్ళడం గమనార్హంగా ఉంది. కోళ్ళు మృత్యువాతపడ్డాయి. మిగతా షాపులలోని సామాన్లు దుకాణాలల్లోనే విడిచిపెట్టి వెళ్ళడంతో భారీగా నష్టపోయామని కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.

**-బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి**

జంపన్నవాగు ప్రవాహానికి మేడారంలోని షాపుల యజమానులు నష్టపోయామని తెలుపుతున్నారు. అకస్మాత్తుగా జంపన్నవాగు పొంగి ప్రవహించి ఎన్నడూ లేని విధంగా గద్దెల సమీపంలోనికి వరద నీరు ప్రవహించడం తాము కలలో కూడా అనుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. షాపులు ఎలాగోలాగా అమ్ముకుని పొట్టపోసుకుందామనుకుంటే ప్రకృతి వైపరీత్యాల్లో జంపన్నవాగు ప్రవహించడం దురదృష్టకరమి అన్నారు. ప్రభుత్వం ఆదుకుని సహాయక చర్యలు చేపట్టాలని కోరారు. శుక్రవారంతోటి జంపన్నవాగు ప్రవాహం తగ్గినప్పటికి దుర్వాసన, దుర్గంధం వెదజల్లు తుంది. దీంతో షాపుల ముందుగానే, గద్దెల పరిసరాల్లో గాని నిలువ నీడ లేకుండా పోగా ఈ వాసనకు ఎవ్వరూ కూడా భరించలేకపోతున్నారు.

**-సహాయక చర్యల్లో గ్రామపంచాయతీ అధికారులు, పోలీసులు**

జంపన్నవాగు పొంగి ప్రవహించి మేడారం పరిసరాల్లోని షాపులు మిగతా గ్రామాల వాళ్లను ముంచెత్తి నష్టపోగా మేడారం, ఊరట్టం గ్రామపంచాయతీ అధికారులు వెంటనే సహాయక చర్యలు చేపట్టారు. జాతర పరిసరాల్లోని ప్రయాణికులకు గాని, దుకాణ యజమానులకు కానీ ఎలాంటి నష్టం వాటిల్లకుండా మిషన్‌ల ద్వారా సహాయక చర్యలు చేపట్టారు. మేడారం సర్పంచ్ తిడెం బాబురావు ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ సిబ్బంది సహాయక చర్యలు చేపట్టడంలో నిమగ్నమయ్యారు. అంతేకాకుండా స్థానిక ఎస్సై తమ సిబ్బందితో పరిసర ప్రాంతాలలో బాదితులకు సేవలందిస్తూ కావల్సిన పనులను చేస్తున్నారు. ఏది ఏమైనప్పటికి మేడారం జాతర సందర్భంగా ముందుగానే జంపన్నవాగు ఉప్పొంగి భారీ నష్టాన్ని చవిచూసినందున ప్రభుత్వం బాధితులకు నష్టపరిహారం అందించి ఆదుకోవాలని పూజారులు, సర్పంచ్ కోరుతున్నారు.

# లోతట్టు ప్రాంతాల్లో పర్యటించిన ఏఎస్పి సంకీర్త్ కుమార్

**ఏటూరునాగారం రూరల్ ప్రభాతవార్త:**
గత పది రోజులు నుంచి కురుస్తున్న భారీ వర్షాల కారణంగా గోదావరి నది ఒడ్డు దగ్గరలో ఉన్న రాంనగర్ లంబాడి తండా గ్రామంలో ఏఎస్పి సంకీర్త్ కుమార్ రిస్క్ టీంతో ఇంజన్ బోటు ద్వారా వృద్ధుల్ని, గర్భిణీ స్త్రీలను మండల కేంద్రంలోని సురక్షితమైన ప్రాంతానికి



తరలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏటూరునాగారం సీఐ రాజకుమార్, సిఐ శివప్రసాద్, ఉపసర్పంచ్ గార నగేష్, పంచాయతీ కార్యదర్శి లక్ష్మీనారాయణ, కారోబార్ రాజు, మాజీ సర్పంచ్ ఆనంద్, తోట ప్రశాంత్, అంగన్వాడీ టీచర్లు గార దేవి, వంగరి రాజలక్ష్మి, ఆశా వర్కర్ హేమలత తదితరులు పాల్గొన్నారు.

# ములుగు వార్త

## వాగు దాటి వైద్యం




**మంగపేట జూలై28, ప్రభాతవార్త**
మంగపేట మండలంలో ములుగు డీసీఆర్బీ డీఎస్పీ శోభన్‌కుమార్ శుక్రవారం గోదావరి ఉధృతిని పరిశీలించారు. మండలంలో మంగపేట ఎస్‌ఐ రవికుమార్‌తో కలిసి గోదావరి పరివాహక ప్రాంతాలు మంగపేటలోని పొద్మూరు పుష్కరఘాట్, కమలాపురం ఇంటెక్వెల్, గౌరారం వాగు, భోరునర్సాపురం గ్రామాల్లోని వదర ఉధృతిని, లోతట్టు ప్రాంతాల్లో పర్యటించి ఆప్రాంతాలను పరిశీలించారు, గోదావరి ఎగువ ప్రాంతంలో ఉన్న ప్రాజెక్టుల గేట్‌లు తెరవడంతో గోదావరికి ఉధృతి ఎక్కువగా వస్తుందని దీనిని దృష్టిలో ఉంచుకుని మండలంలోని అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మండలంలో పర్యటించిన ఆయన అదికారులకు దిశా నిర్ధేశం చేశారు. అధికారులు గోదావరి ఉధృతిపై నిఘా ఉంచాలని కోరారు.

**వాగుదాటి వైద్యశిభిరం..**

మంగపేట మండలంలో గత వారం రోజులుగుగా కురిసిన బారీ వర్షానికి చెరువులు, కుంటలు పొంగి పొర్లుతున్నాయి. సీజనల్ వ్యాధులు ఎక్కువగా వ్యాపించే అవకాశం ఉండటంతో వాగులు సైతం దాటి వైద్యశిభిరాలు నిర్వహిస్తున్నారు. అందులో బాగంగా చుంచుపల్లి ఆరోగ్య కేంద్ర ం వైధ్యురాలు యమున వైధ ్యశాల పరిధిలో గిరిజన గ్రామం అయిన శనగకుంట గ్రామంలో వైద్యశిభిరాన్ని నిర్వహించారు. అదే ప్రాంతంలో ఉధృతంగా ప్రవహిస్తున్న పెద్ద ఒర్రె దాటి వైద్య పరీక్షలు చేసి మందులు అందించారు. ఇంటింటా ఫీవర్ సర్వే, మలేరియా పరీక్షలు చేవారు. అంటువ్యాధులు పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో హెచ్‌వీ ఉత్తమ్మ, ఏఎన్ఎం సారమ్మ ఆశ సుశీల తదితరులు పాల్గొన్నారు

## దొడ్ల,మల్యాల గ్రామాల మధ్య కూలిన బ్రిడ్జి



**ఏటూర్‌నాగారం,జూలై 28, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని దొడ్ల,మల్యాల గ్రామాల మధ్య గల బ్రిడ్జి భారీ వర్షాలకు, వరద ఉధృతికి శుక్రవారం కుప్పకూలింది. గత సంవత్సరం జంపన్న వాగు ఉధృతి వల్ల బ్రిడ్జి ఫిల్లర్లు కృంగిపోవడం జరిగింది. గత 10 రోజుల నుండి కురుస్తున్న భారీ వార్షాలు, వరదలకు పూర్తిగా నేలమట్టమైంది. దీంతో పలు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. ప్రభుత్వం వెంటనే స్పందించి నూతన బ్రిడ్జి నిర్మాణం చేపట్టి రవాణా సౌకర్యం కల్పించాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## వరద బాధితుల్ని తక్షణమే ప్రభుత్వం ఆదుకోవాలి

**గోవిందరావుపేట ప్రభాతవార్త:**
వరదల్లో సర్వస్వం కోల్పోయిన వారిని తక్షణమే ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఐ ములుగు జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని పసర గోవిందరావుపేటలో భారీ వర్షాలకు దెబ్బతిన్న ఇండ్లను శుక్రవారం సిపిఐ(ఎం) బృందం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యుల పొదిల్లా చిట్టిబాబు, గొంది రాజేష్, మండల కార్యదర్శి తీగల ఆదిరెడ్డి, అంబాల మురళి, కడారి నాగరాజు, ముమ్మిడి ఉపేంద్ర చారిపాల్గొన్నారు.

# వరద బాధితులను అన్ని విధాల ఆదుకుంటాం..

## రాష్ట్ర మంత్రి సత్యవతి రాథోడ్

ప్రభాతవార్త ప్రతినిధి – జయశంకర్ భూపాలపల్లి

వరద బాధితులను అన్ని రకాలుగా ఆదుకునేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర మహిళా గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో భారీ వర్షాల నేపథ్యంలో బాధితులను మంత్రి జిల్లా ప్రత్యేక అధికారి గౌతమ్ పోట్రు, జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా, స్థానిక ఎమ్మెల్యే గండ్రలతో కలిసి పరామర్శించారు. మంత్రి మాట్లాడుతూ.. ప్రకృతి ప్రళయతాండవం కారణంగా మోరంచ గ్రామం తీవ్రంగా దెబ్బతిందని, జిల్లాలో చరిత్రలో ఎన్నడూ లేని విధంగా 600సెంమీ వర్షం పడిందని, సంవత్సరం మొత్తం పడాల్సిన వర్షం ఒకరోజు పడటం వల్ల ఎవరి ఊహలకు అందని విధంగా గ్రామం ముంపుకు గురైందన్నారు. ఎమ్మెల్యే, కలెక్టర్, యంత్రాంగం ప్రభుత్వం అప్రమత్తమై రెస్క్యూ బృందాలను ఏర్పాటు చేసి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించామని, దురదృష్టవశాత్తు గ్రామంలోని నలుగురు గల్లంతయ్యారని, వారికోసం ఎన్‌డిఆర్ఎఫ్ బృందాలచే గాలింపు చర్యలు జరుగుతున్నట్లు మంత్రి తెలిపారు. మోరంచ గ్రామంలో సాధారణ పరిస్థితులు తెచ్చేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని, వరదల కారణంగా నష్టపోయిన వారికి ప్రభుత్వం తరపున అవసరమైన సహాయ సహకారాలు అందించే దిశగా చర్యలు తీసుకుంటామని, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి గ్రామస్థులకు ఆర్థిక సహాయం ప్రభుత్వం తరపున అందేవిధంగా అన్ని రకాల చర్యలు కట్టుదిట్టంగా తీసుకుంటామని మంత్రి పేర్కొన్నారు. మోరంచపల్లి గ్రామంలో వరదనీటి ప్రవాహనికి తెగిపోయిన రోడ్లను పరిశీలించి యుద్ధ ప్రాతిపదికన రోడ్లు మరమ్మతులు పూర్తిచేసి రాకపోకలకు ఏర్పాట్లు చేస్తామని మంత్రి తెలిపారు. అందకముందు పునరావాస కేంద్రాల్లో పర్యటించిన జిల్లా ప్రత్యేకాధికారి గౌతమ్ పోట్రు మాట్లాడారు. వరదల కారణంగా మరణించిన పశువులు, కూలిపోయిన ఇండ్లు, ఇతర నష్ట వివరాలను సేకరిస్తున్నామని ప్రభుత్వం తరపున పరిహారం త్వరితగతిన బాధితులకు అందేవిధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈపర్యటనలో మంత్రి వెంట ఎమ్మెల్యే గండ్ర, వరంగల్ జడ్పీచైర్ ఫర్సన్ గండ్ర జ్యోతి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# వరద బాదితులకు ప్రభుత్వం అండగా ఉంటుంది

## కలెక్టర్ సిక్తాపట్నాయక్

ప్రభాతవార్త- హన్మకొండ:

వరద బాధితులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని కలెక్టర్ సిక్తాపట్నాయక్ ధైర్యం చెప్పారు. శాఖల వారిగా అధికారులంతా అందుబాటులో ఉండి సహాయక చర్యలను ముమ్మరం చేయాలని ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ మున్సిపల్ కమీషనర్ రిజ్వాన్‌బాషా, అడీషనల్ కలెక్టర్ మహేందర్‌జీతో కలిసి నయీమ్‌నగర్ జవహార్‌కాలనీ, పరిమల కాలనీలలో విస్తృతంగా పర్యటించి ప్రజల యొక్క యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం జవహార్‌కాలనీలో ప్రవహిస్తున్న వరద ప్రవాహాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈఫా గతంలో ఎన్నడు కురవని వర్షాలు కురిశాయని జిల్లా యంత్రాంగం పూర్తిస్థాయిలో వరద సహాయ చర్యల్లో నిమగ్నమై ఉన్నదని తెలిపారు. అదేవిధంగా వరద బాదితుల పునరావాసానికి, రోడ్ల మరమ్మత్తులకు తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. వరద బాధితులకు నిత్యవసర సరుకులు ఇవ్వాలన్ని సూచించారు.



# వరద బీభత్సం

ఏటూర్‌నాగారం, జూలై 28, ప్రభాతవార్త:

వరద భీభత్సంతో కళ్ల ముందే మృత్యువు ఒడిలోకి చేరిన ములుగు జిల్లా, ఏటూర్‌నాగారం మండలంలోని కొండాయి గ్రామంలో గురువారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే .. భారీ వర్షాలు, వరదల వల్ల జంపన్న వాగు ఉధృతికి కొండాయి గ్రామంలో 8 మంది గళ్లెంతయ్యారు. గ్రామంలో వరద నీరు చేరుతుండటంతో సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్తున్న క్రమంలో గ్రామస్థులలో 8 మంది వరద ఉధృతికి కొట్టుకుపోయి మృతి చెందడంతో కళ్ల ముందే తోటి వారు మృత్యువు ఒడిలోకి చేరడంతో గ్రామస్థులు జీర్ణించుకోలేక పోతున్నారు. జంపన్న వాగులో గురువారం గళ్లంతైన 8 మృత దేహాలు శుక్రవారం లభ్యం కాగా, ఏడు మృత దేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఏటూర్‌నాగారం సామాజిక వైద్యశాలకు తరలించారు. ఒక మృతదేహానికి గ్రామంలోనే అంత్య క్రియలు నిర్వహించారు. ములుగు జిల్లా ఎస్పీ గౌష్ ఆలం, ఓఎస్‌డి అశోక్ కుమార్, ఎండిఆర్ఎఫ్ బృంధాలు, స్థానిక ఎస్ఐ కృష్ణ ప్రసాద్, పోలీస్ సిబ్బంది ప్రత్యేక చొరవతో మృత దేహాలను దొడ్ల గ్రామం సమీపంలోని జంపన్న వాగు ఒడ్డు వద్ద మృతదేహాలను కుటుంబ సభ్యులకు అప్పగించారు. గురువారం జరిగిన విషాద సంఘటనతో కొండాయి, మలాల్య, దొడ్ల గ్రామాలలో విషాద ఛాయలు అలుముకున్నాయి. మృతి చెందిన వారిలో కొండాయి గ్రామానికి చెందిన మహబూబ్‌పాషా, మజీద్ ఖాన్, షరీఫ్, అజ్జు, దబ్బకట్ల సమ్మక్క, రషీద్ ఖాన్, కరీమా, లాల్‌బీల మృత దేహాలను ఎండిఆర్ఎఫ్ బృంధాలు బోట్లలో దరికి చేర్చారు. దీంతో ఆ ప్రాంత మంతా కన్నీటి మయంతో హృదయ విదారకంగా మారింది. రెస్క్యూ ఆపరేషన్‌లో భాగంగా కొండాయి గ్రామానికి చెందిన 5 మంది గర్భిణీ స్త్రీలను ఇతర ఆరోగ్య సమస్యలున్న వారిని మొత్తం 8మందిని బోట్ల ద్వారా వాగు దాటించి వైద్యం నిమిత్తం హాస్పిటల్‌కు పంపించడం జరిగింది. వరద ముంపుకు గురైన గ్రామాలలో హెలికాప్టర్ ద్వారా భోజన ప్యాకెట్లను పంపిణీ చేశారు. సంఘటనా స్థలాన్ని రెడ్‌కో చైర్మన్ సతీష్ రెడ్డి, ములుగు జెడ్పి చైర్మన్ బడే నాగజ్యోతి, ములుగు జిల్లా రైతు బంధు అధ్యక్షులు పల్లా బుచ్చయ్య సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటి సంఘటన జరగడం దురదృష్టమని, మృతులకు కుటుంబాలకు ఈ సందర్భంగా ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ప్రభుత్వ పరంగా బాధిత కుటుంబాలను ఆదుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పి కో ఆప్షన్ సభ్యురాలు వలియాబి సలీం, ఎంపీపీ అంతటి విజ నాగరాజు, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు గడదాసు సునీల్ కుమార్, సర్పంచ్ ఈసం రాంమ్మూర్తి, పీఏసిఎస్ డైరెక్టర్ మాదరి రామయ్య, సీనియర్ నాయకులు తుమ్మ మల్లారెడ్డి, వైఎస్ ఎంపీపీ తుమ్మ సంజీవరెడ్డి, మైనార్టీ సెల్ అధ్యక్షులు కాజా పాషా, రామన్నగూడెం ఎంపిటీసీ అల్లి సుమలత శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





# భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి

## పునరావాస కేంద్రాలను సన్నద్ధం చేయాలి
## ఆస్థి,ప్రాణ నష్టం వాటిల్లకుండా పటిష్ట చర్యలు
## మండల స్థాయి అధికారుల తో టెలీ కాన్ఫరెన్స్
## నిర్వహించిన జిల్లా ఇంచార్జీ ప్రత్యేక అధికారి క్రిష్ణ ఆదిత్య



ములుగు, జూలై 28, ప్రభాతవార్త :

భారీ వర్షాల కారణంగా వచ్చిన వరదల పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలని, నీటి నిల్వలను అంచనా వేస్తూ ఎప్పటికప్పుడు లోతట్టు ప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని జిల్లా ఇంచార్జీ ప్రత్యేక అధికారి ఎస్. క్రిష్ణ ఆదిత్య ఆదేశించారు. భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా ఇంచార్జీ మంత్రి సత్యవతి రాథోడ్, మహబూబాద్ పార్లమెంట్ సభ్యురాలు కవిత సమక్షంలో, జిల్లా ఇంచార్జీ ప్రత్యేక అధికారి ఎస్. క్రిష్ణ ఆదిత్య, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తో కలిసి కలెక్టర్ ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నుండి జిల్లా, మండల స్థాయి అధికారులతో శుక్రవారం టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. భారీ వర్షాల నేపథ్యలో జిల్లాలో తీసుకుంటున్న చర్యలను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ప్రతే ్యక అధికారి వివరించారు. జిల్లాలో అధికారులంతా అప్రమత్తంగా ఉన్నామని అవసరమైన పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు సన్నద్ధంగా ఉన్నామని కలెక్టర్ తెలిపారు. జిల్లా ఇంచార్జీ ప్రత్యేక అధికారి ఎస్. క్రిష్ణ ఆదిత్య మాట్లాడుతూ, భారీ వర్షాల కారణంగా గోదావరి నదికి భారీగా వరద వస్తుందని, గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ముంపుకు గురయ్యే ప్రాంతాలను గుర్తించి వెంటనే ప్రజల సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, ఆకస్మికంగా వరద పెరిగే అవకాశం ఉన్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. పునరావాస కేంద్రాలను సన్నద్ధం చేసుకోవాలని, వరద ప్రవాహం మేరకు అవసరమైన వెంటనే ప్రజలను తరలించాలని, నీటి పారుదల శాఖ అధికారులతో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుంటూ వరద ప్రవాహాలను గమనించాలని ఇంచార్జీ ప్రత్యేక అధికారి ఆదేశించారు. గోదావరి బ్యాక్ వాటర్ ముంపునకు గురికాకుండా లోతట్టు ప్రాంత ప్రజలను కేంద్రాలకు అవసరమైతే వెంటనే తరలించాలని అన్నారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ఏటూరునాగారం, మంగపేట, వాజేడు, కన్నాయిగూడెం, వెంకటాపురం లోతట్టు ప్రాంతాల పట్ల మరింత అప్రమత్తంగా ఉండాలని ప్రత్యేక అధికారి సూచించారు. జిల్లాలోని అధికారులు, సిబ్బంది అందకరూ స్థానికంగా ఉండాలని, ముంపు ప్రాంతాలలో పర్యటించి ప్రజల మధ్య ఉండాలని, పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. రెవెన్యూ, పంచాయతీ రాజ్ అధికారులు గ్రామ పరిధిలో పురాతన, శిథిల భవనాలు, గోడలు కూలే పరస్థితులు ఉన్నట్లైతే, వాటిని గురి ్తంచి నివాసితులను వెంటనే సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అన్నారు.

జిల్లాలో వర్షాలు తగ్గినప్పటికీ పై ప్రాంతాలలో భారీ వర్షాలు కురుస్తున్నాయని వాటి కారణంగా జిల్లాకు వరద వచ్చే అవకాశాం ఉన్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ పేర్కొన్నారు. పునరావాస కేంద్రాలలో ప్రజలకు అవసరమైన నీరు, మెడిసిన్, ఆహారం, ఇతర సౌకర్యాలు అందుబాటులో ఉంచాలని కలెక్టర్ తెలిపారు. భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్న రోడ్లను మరమ్మతులు చేయాలని పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బి ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. గ్రామాలలోని లోతట్టు వంతెనల వద్ద నీటి ప్రవాహం ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, నీటి ప్రవాహం అధికమైనట్లయితే దారులను మూసివేసి బారికేడ్లు, సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని అన్నారు. జిల్లాలో ఎక్కడైతే విద్యుత్ సరఫరా అంతరాయం ఏర్పడితే వెంటనే పునరుద్ధరణ చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని, నీటి సరఫరాలో ఇబ్బందులు రాకుండా చూడాలని ప్రత్యేక అధికారి పేర్కొన్నారు. వరదల నేపథ్యంలో ప్రజల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ద వహించాలని, పునరావాస కేంద్రాల వద్ద అవసరమైన మందులతో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని, గ్రామాలలో మెడికల్ క్యాంపులు నిర్వహించాలని, వరదలు తగ్గిన తరువాత పీవర్ సర్వే నిర్వహించాలని జిల్లా వైద్యాధికారిణి సూచించారు. ఈ టెలీ కాన్ఫరెన్స్‌లో ఇరిగేషన్ సీఈ విజయ భాస్కర్ రావు, ఆర్డీవో సత్యపాల్ రెడ్డి, జిల్లా అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీఓలు తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ వార్త

## ప్రాణాలు పణంగా పెట్టి వరద సహాయక చర్యల్లో పోలీసులు






ప్రభాతవార్త- పోచమ్మమైదాన్: గత ఏడు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా వరంగల్ నగరంలోని లోతట్టు ప్రాంతాలు పూర్తిగా జలదిగ్బంధంలో చిక్కుకున్న కాలనీలోని ప్రజలను కాపాడేందుకు మేము సైతం అంటూ నిర్విరామంగా వరద సహాయక చర్యల్లో పోలీసులు అందిస్తున్న సేవలు అభినందనీయం. గత రెండు రోజుల క్రితం కురిసిన భారీ వర్షాలకు హంటర్‌రోడ్డులోని ఎన్టీఆర్‌నగర్, బృందావన కాలనీ, సాయినగర్, భద్రకాళి టెంపుల్ రోడ్డు పోతన నగర్, సాయికాలనీ, బిఆర్‌ఎన్‌గర్, ఎస్సార్‌నగర్, కాశిబుగ్గ వివేకనంద కాలనీలు, పలు ముంపు ప్రాంతాలలో దాదాపు ఐదు ఫీట్లకు పైగా వరకు వరద నీరు రావడంతో ప్రాణాలు వారి చేత పట్టుకొని ప్రజలు బిక్కుబిక్కుమంటూ గడుపుతున్న ముసలివారు. పిల్లలు పేదలను ప్రాణాలను తెగించి ట్రాక్టర్లు బొట్ల సహాయంతో రాత్రి పగలు తేడా లేకుండా కనీసం తినడానికి సమయం కూడా తీసుకోకుండా వారిని సురక్షిత ప్రాంతాలు పునరావాస కేంద్రాలకు తరలించం జరిగింది. ఈ నేపథ్యంలో ఉదయం పాలిటెక్నిక్ కళాశాల హాస్టల్ వసతి గృహం వరద నీరులో చిక్కుకున్న విద్యార్థులను ఏసీపీ బోనాల కిషన్ నేతృత్వంలో ఇన్స్పెక్టర్ ఎన్.వెంకటేశ్వర్లు వారి సిబ్బంది సహాయంతో బయటకు తీసుకురావడం జరిగింది. అలాగే రాత్రి సమయంలో భద్రకాళి ఆలయ ప్రాంత పరిధిలోని కాలనీలు జలదిగ్బంధంలో చిక్కుకున్న వారిని సురక్షిత ప్రాంతాలు పునరావాస కేంద్రాలకు తరలించారు. ఈ సందర్భంగా సురక్షిత ప్రాంతాలకు చేరుకున్న బాధితులు పోలీసులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఈస్ట్‌జోన్ డిసిపిగా పి.రవిందర్




వరంగల్ క్రైం జూలై 28 ప్రభాతవార్త: వరంగల్ పోలీస్ కమీషనరేట్ ఈస్ట్‌జోన్ డిసిపిగా పి.రవిందర్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల మేరకు బాధ్యతలు తీసుకున్న అనంతరం వరంగల్ పోలీస్ కమీషనర్ ఎవి.రంగనాథ్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. 2010 బ్యాచ్‌కు చెందిన రవిందర్ డిఎస్పీ శిక్షణ అనంతరం తొలుత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని నంద్యాల సబ్ డివిజనల్ అధికారిగా తన పోలీస్ ప్రస్థానం ప్రారంభించాడు. కరీంనగర్‌ల సిసిఎస్‌గా హైద్రాబాద్‌లో డిఎస్పీగా 2017లో ప్రమోషన్‌తో అదనపు ఎస్పీగా కరీంనగర్‌తో పాటు రాష్ట్రంలో పలుచోట్ల విధులు నిర్వహించారు. ప్రస్తుతం డిసిపిగా పదోన్నతి పొందిన రవిందర్ సిఐడి విభాగంలో పనిచేస్తూ వరంగల్ పోలీస్ కమీషనరేట్ ఈస్ట్‌జోన్ డిసిపిగా బదిలీ అయ్యారు.

## కటక్టు మరమ్మత్తుకు చర్యలు



నడికూడ,ప్రభాతవార్త: నడికూడ మండల కేంద్రంలో భారీ వర్షాల కారణంగా పెద్దచెరువు నిండి చెరువు కట్ట కోతకు గురైనందున సర్పంచ్ ఊర రవిందర్ ఆధ్వర్యంలో కట్టకు మరమ్మత్తు చర్యలు చేపట్టారు. కట్టకు గండి పడడంతో పలు ఇబ్బందులు ఏర్పడ్డాయి. వెంటనే సర్పంచ్ రవిందర్‌రావు స్పందించి జేసిబితో పూడ్చించారు. దీంతో రైతులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కిన్నెర మణి, బీఆర్ఎస్ నాయకులు. ముదిరాజ్ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## పునరావాసం కల్పించడంలో ప్రభుత్వం, యంత్రాంగం విఫలం

### కనీస సౌకర్యాలు కల్పించడంలో నగర మేయర్ ఫేయిల్యూర్
### నీళ్లల్లో నిలబడి ఫోటోలకు ఫోజులిచ్చిన ఎమ్మెల్యే నరేందర్
### భాతితులకు ఇతురుల సహాయం అందకుండా ఎమ్మెల్యే ప్రయత్నం
### నగరం మునుగుతుంటే ప్రజలతో రాజకీయం చేస్తున్న ఎమ్మెల్యే
### బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్ బాబు

వరంగల్ జూలై28 ప్రభాతవార్త: వరంగల్ నగరం జలదిగ్బంధంలో కొట్టు మిట్టాడుతుంటే వరంగల్ తూర్పు ఎమ్మెల్యే భాధిత ప్రజలను అడ్డుపెట్టుకుని రాజకీయం చేస్తున్నాడని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్ బాబు మండిపడ్డారు. వరద ప్రవాహంలో చిక్కుకున్న భాదితులకు పార్టీలకు అతీతంగా స్వచ్ఛందగా సంఘాలు యువకులు సహాయ సహాకారాలు అందిస్తుంటే ఎమ్మెల్యే అడ్డుకోవడం సిగ్గుచేటన్నారు. పునరావాస కేంద్రాల్లో అధికార పార్టీ నాయకులు ప్రభుత్వ యంత్రాంగం మాత్రమే సహాయక చర్యలు అందించాలని చెప్పడం నీచ రాజకీయం అన్నారు. నగరం మునగడానికి ప్రభుత్వ అధికారులు పాలకులే కారణమని అక్రమ నిర్మాణాలకు కార్పోరేషన్ అధికారులు అనుమతులు ఇస్తుంటే పాలకులు అనుచరులతో నాళాలు చెరువులు కుంటలు కబ్జాలు చేస్తున్నారని హెద్దేవచేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాల్లో నీటి సౌకర్యాలు బాత్రూంలో సౌకర్యాలు లేవని భాదితులు తెలియజేశారని అధికారులు మాత్రం బిఆర్ఎస్ వాళ్లు నిర్వహించే కార్యక్రమంగా తెలియజేస్తున్నారు. అప్పుడు మున్సిపల్ కార్పోరేషన్ పాలక వర్గం చేసదుతున్న పునరావాస కేంద్రాలు ఎక్కడున్నాయని ప్రశ్నించారు. విపత్తులు సంభవించి నప్పుడు పార్టీలకు అతీతంగా ప్రజా సంఘాలు సమిష్టి కృషితోనే అధిగమించ వచ్చని అందుకు కరోనా లాంటి విపత్తులే సాక్ష్యం అన్నారు. జరగని అభివృద్ధికి ఫోటోలకు ఫోజులు ఇచ్చినట్లే నగరం మునుగుతుంటే నీళ్లల్లో నిలబడి ఫోటోలకు ఫోజులు ఇవ్వడం ఇంతకన్నా నీచమైన చర్య ఎక్కడైనా ఉండదని అన్నారు. నాటకాల రాజకీయానికి నియంత పాలనకు రోజులు దగ్గర పడ్డాయని అందుకు నగర ప్రజలు సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా ఉపాధ్యాక్షులు ఎరుకల రఘునారెడ్డి, జిల్లా ఆర్‌టిఐ సెల్ కన్వీనర్ మాచర్ల దీన్‌దయాల్, వరంగల్ జిల్లా నాయకులు చిలువేరు రవిందర్, 41వ డివిజన్ అధ్యక్షులు మాచర్ల చిన్నారావు, 32వ డివిజన్ అధ్యక్షులు ఒంటెల ప్రసాద్, మైదం వీరస్వామి, కుసుమ శ్రీను, ఓం ప్రకాష్ కోలారియా, దుస్సా శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.





## వరద బాధితులకు వంద ట్రంకు పెట్టెలు, సరుకులు పంపిణీ చేసిన రాజనాల



ప్రభాతవార్త- పోచమ్మమైదాన్: వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని ఎస్.ఆర్.ఆర్ తోట ప్రాంతంలోని సిఆర్‌నగర్‌లో గత ఏడు రోజులుగా కురిసిన అకాల వర్షంతో ఇండ్లు మునిగిపోయిన వారికి నేను సైతం అంటూ తన వంతు సహాయంగా 100 ట్రంకు పెట్టెలు అలాగే నిత్యవసర సరుకులు, పిండి పదార్థాలను పంపిణి చేసి ఎల్లవేళలా మీకు అందుబాటులో ఉండి నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలియజేసిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రాజనాల శ్రీహరి ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## నార్లాపూర్‌లో ఎమ్మెల్యే చల్లా పర్యటన

### ముంపుకు గురైన ప్రాంతాల సందర్శన
### ఇల్లు కోల్పోయిన వారికి డబుల్ బెడ్రూమ్ ఇండ్లు హామీ

నడికూడ,ప్రభాతవార్త: పరకాల నియోజక వర్గం నడికూడ మండలంలోని నార్లాపూర్ గ్రామంలో ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి శుక్రవారం పర్యటించారు. భారీ వర్షాలకు గ్రామంలో వాగు ఉప్పొంగడంతో సమీపంలో ఉన్న ఇండ్లు వరద తాకిడికి నీట మునగడంతో ముంపుకు గురైన ప్రాంతాలను ఎమ్మెల్యే సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వరద తాకిడికి గురైన తీరు భాదాకరమన్నారు. వరద తాకిడికి గురైన భాదితులకు పునరావాసం ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. అలాగే ఇల్లు కోల్పోయిన బాధితులకు ప్రభుత్వం ద్వారా డబుల్ బెడ్రూం మంజూరయ్యేలా చూస్తానని తెలిపారు. మండలంలోని పలు గ్రామాలలో రోడ్లు దెబ్బతిన్నాయని ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో ప్రజలు దైర్యంగా ఉండాలని కోరారు. నార్లాపూర్ నుండి వెంకటేశ్వర్లపల్లి గ్రామానికి వెళ్ళె దారిలో రోడ్డు వరదకు కొట్టుకుపోగా పరిశీలించి త్వరలోనే నూతన రోడ్డు మంజూరుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిప మచ్చ అనసూర్య సర్పంచ్ శినిగరపు నీలా, ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### ఆగ్రహం వ్యక్తం చేసిన నార్లాపూర్ గ్రామస్తులు

నార్లాపూర్ గ్రామంలో ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పర్యటించిన క్రమంలో గ్రామంలో పలు విమర్శలు రావడం జరిగింది. ప్రతీ సంవత్సరం వర్షాకాలం ఇలాంటి పరిస్థితి ఏర్పడుతుందని అధికారులు, నాయకులు సందర్శించి వెళ్తున్నారని హామీలు నెరవేర్చడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే ప్రభుత్వ హామీలపై కూడా గ్రామంలో విమర్శలు వచ్చాయి.



# జనగామ వార్త

# కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో అర్ధనగ్న ప్రదర్శన

**- ఎమ్మెల్యే, మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యవైఖరికి నిరసన**



*జనగామ టౌన్, జూలై 28 ప్రభాతవార్త :*
జనగామ జిల్లాకేంద్రంలో ఎమ్మెల్యే, మున్సిపల్ అధికారుల నిర్లక్ష్య వైఖరికి నిరసనగా జనగామ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అర్ధనగ్న ప్రదర్శన నిర్వహించారు. ఈసందర్భంగా కాంగ్రెస్‌పార్టీ నాయకులు మాట్లాడుతూ వర్షం తగ్గి 24గంటలు గడిచినా జనగామ పట్టణంలోని హైదరాబాద్-హన్మకొండ ప్రధాన రహదారి, కుర్మవాడ ఏరియాలో వర్షపునీరు భారీగా రావడంతో వ్యాపారస్తులు, ప్రయాణీకులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా ఇంతవరకు ఎమ్మెల్యే కానీ, మున్సిపల్ అధికారులు గానీ స్పందించకపోవడం సిగ్గుచేటని ఈ పరిస్థితికి కారణం ఎమ్మెల్యే, మున్సిపల్ అధికారుల అసమర్ధత, నిర్లక్ష్యమేనని విమర్శించారు. కోట్లరూపాయల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసి డ్రైనేజీ కూడా సరిగా కట్టలేని చేతకాని ఎమ్మెల్యే, మున్సిపల్ పనితీరును నిరసిస్తూ జనగామ పట్టణ కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో అర్ధనగ్న ప్రదర్శన చేసి నిరసన వ్యక్తంచేశారు. కాంగ్రెస్‌పార్టీ పట్టణ అధ్యక్షులు ధర్మపురి శ్రీనివాస్, బీసీసెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ చింతకింది మల్లేశ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎండి.మజీద్, మైనార్టీ సెల్ జిల్లా చైరనమన్ జాఫర్ షరీఫ్, ఉపాధ్యక్షులు సుల్తాన్ గోవింద్‌రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి మోర్తాల ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి నోముల రాజు, కొండ శ్రీను, యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సౌడ మహేష్, ఎండి.అజామ్, ఫయాజ్ పాల్గొన్నారు.

## సీపీఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ అమలుచేయాలి

*జనగామ టౌన్, జూలై 28 ప్రభాతవార్త :*



సీపీఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ అమలుచేయాలని తెలంగాణ స్టేట్ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు స్థితప్రజ్ఞ అన్నారు. సీపీఎస్‌ను రద్దుచేయాలని కోరుతూ తలపెట్టిన పాత పెన్షన్ సాధన సంకల్ప రథయాత్ర శుక్రవారం జనగామ జిల్లాకేంద్రానికి చేరుకుంది. జడ్పీ కార్యాలయం ఉంచి ఆర్‌టీసీ చౌరస్తా వరకు భారీ ర్యాలీగా చేరుకున్నారు. అనంతరం సంఘం జిల్లా అధ్యక్షులు కాకాని లక్ష్మణమూర్తి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలోఆయన పాల్గొని మాట్లాడారు. పాతపెన్షన్‌ను పునరుద్దరించే వరకు తమ పోరాటం ఆగదన్నారు. యాత్ర ఈనెల 30వ తేదీన మహబూబ్‌నగర్‌లో ముగుస్తుందని, వచ్చేనెలా ఆగస్టు 12న రెండు లక్షల మంది ఉద్యోగ, ఉపాధ్యాయులతో ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని పిలుపునివ్వడం జరిగిందన్నారు. సీపీఎస్ అమలులో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దోబూచులాడుతున్నాయన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు లక్ష్మణమూర్తి, రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.లింగమూర్తి మాట్లాడుతూ ఉద్యోగుల భద్రత ప్రభుత్వం బాధ్యత అన్నారు. కాగా, టీజీవో అధ్యక్షులు ఎండి.అమ్జద్‌అలీ, ప్రధానకార్యదర్శి కోర్నెలియస్, రిజిస్ట్రేషన్, స్టాంప్స్ అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి యాత్రకు సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నరేష్‌గౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు గిన్నారపు బుచ్చన్న, శ్రీధర్, రాజేష్, బాలుకుమార్, వివిధ సంఘాల బాధ్యులు, ఉద్యోగులు పాలొన్నారు.

## మత్తడి వద్ద బుంగను మరమ్మతులు చేసిన ఆర్‌ఐ

*స్టేషన్‌ఘన్‌పూర్, జూలై 28 ప్రభాతవార్త :*



మండలం లోని పాముసూరు గ్రామంలోని బంధం చెరువు మత్తడి వద్ద బుంగ పడింది. చెరువు నీరు వరదవల్ల చెరువుకట్ట తెగే ప్రమాదం ఉండడంతో సమాచారం అందుకున్న స్థానిక రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ అర్జున్, వీఆర్‌ఏ రాజుతో సంఘటన స్థలానికి చేరుకుని ఇరిగేషన్ ఏఈ యూసర్, రైతుల సహాయంతో బుంగకు గడ్డిమోపులు, ఇసుక బస్తాలు నింపి బుంగను తాత్కాలిక మరమ్మతులు చేశారు. దీంతో గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు. ఈ కార్యక్రమంలో వర్క్ ఇన్‌స్పెక్టర్ కాశీ, సర్పంచ్ కోతిరేణుక, రాములు, రైతులు కలకోల యాదగిరి, ఇనుగాల మల్లారెడ్డి, కేసోజు మళ్లాచారి, భాషబోయిన నాగయ్య, బత్తిని మల్లయ్య, మునిగాల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## బాలమ్మ కుటుంబాన్ని పరామర్శించిన సర్పంచ్

*చిల్పూర్, జూలై 28 ప్రభాతవార్త :*



చిల్పూర్ మండలం లింగంపల్లి గ్రామంలో శ్రీరాముల శ్రీను రజిత మాతృమూర్తి శ్రీరాముల బాలమ్మ అనారోగ్య రిత్యా మృతిచెందగా సర్పంచ్ ఏదునూరి రవీందర్ వారి నివాసానికి వెళ్లి కుటుంబాన్ని పరామర్శించి వారకి రూ.2వేలు ఆర్థికసాయం చేశారు. వారి వెంట బీఆర్‌ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు రచ్చ రవీందర్, కొయ్యడ సత్తయ్య, కొమురయ్య, మహిళ అధ్యక్షురాలు భాగ్యలక్ష్మీ, జి.భాగ్య, జి.రాజయ్య, పి.మల్లయ్య గ్రామస్తులు పాల్గొన్నారు.

## సీఎం దృష్టికి సమస్యలు తీసుకెళ్లాలని వినతి

*జనగామ, జూలై 28 ప్రభాతవార్త :*



జనగామ జిల్లాలో అన్నిశాఖలలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలపై రాష్ట్ర ముఖ్యమంత్రికి వివరించాలని జనగామ జిల్లా కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల అధ్యక్షులు రాజేష్, కార్యదర్శి జక్కుల కనకరాజు, సంయుక్త కార్యదర్శి సత్యపాల్, స్వప్న, ప్రేమ్‌కుమార్, బాలు మహేంద్ర, అవినాష్, సిద్దులు, మహేష్ మెమోరాండంను జనగామ జిల్లా టీఎన్‌జీవోస్ యూనియన్ అధ్యక్షులు ఖాజాషరీఫ్‌కు అందచేశారు. అనంతరం రాజేష్ మాట్లాడుతూ మూడు సంవత్సరాలు దాటిన కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని, కాంట్రాక్టు అసోసియేషన్ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పిస్తూ ప్రభుత్వమే నేరుగా వేతనాలు చెల్లించాలని తదితర డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని శుక్రవారం జనగామ జిల్లా టీఎన్‌జీవో కార్యాలయంలో అధ్యక్షులు ఖాజాషరీఫ్, కార్యదర్శి పెండల శ్రీనివాస్‌లకు మెమోరాండం అందచేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా అసోసియేట్ అధ్యక్షులు రాజనర్సయ్య, కోశాధికారి ఆఫీస్ ఉపాధ్యక్షులు మామిండ్ల ఉప్పలయ్య, సంపత్, నాగార్జున, శ్రీధర్, మెడికల్ ఫోరం అధ్యక్షులు మానుపాటి నర్సయ్య పాల్గొన్నారు.

# మణిపూర్ ఘటనకు ప్రధాని బాధ్యత వహించాలి

**- అక్కడి సీఎంను వెంటనే బర్తరప్ చేయాలి**

**- ఏసిరెడ్డి నరసింహారెడ్డి వర్ధంతి సభలో**



*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*
మణిపూర్‌లో జరిగిన అమానుష ఘటనలకు ప్రధానమంత్రి నరేంద్రమోడీ బాధ్యత వహించాలని, మణిపూర్ సీఎంను వెంటనే బర్తరఫ్ చేయాలని సీపీఎం పోలిట్ బ్యూరో సభ్యులు బీవీ.రాఘవులు డిమాండ్‌చేశారు. సీపీఎంజనగామా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జనగామ జిల్లాకేంద్రంలోని వైష్ణవిగార్డెన్‌లో ఏసీరెడ్డి నర్సింహారెడ్డి 32వ వర్ధంతిసభ సందర్భంగా ముందుగా స్థానిక బస్టాండ్ చౌరస్తా నుంచి డప్పుకళాకారుల ప్రదర్శన బృందంతో నాయకులు, కార్యకర్తలు భారీ ర్యాలీగా సభాస్థలికి చేరుకునాననరు. అనంతరం సభ అధ్యక్షులుగా సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి వ్యవహరించగా వర్ధంతి సభకు ముఖ్య అతిథిగా సీపీఎం పోలిట్‌బ్యూరో సభ్యులు బీవీ.రాఘవులు, పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి.అబ్బాస్ , పార్టీ సీనియర్‌నాయకులు గంగసాని రఘుపాల్ పాల్గొన్నారు. ఈసందర్భంగా బీవీ.రాఘవులు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు, పీడిత ప్రజలపక్షపాతి, మాజీ ఎమ్మెల్యే అమరజీవి ఏసీరెడ్డి నర్సింహారెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి విప్లవ జోహారుల సమర్పించారు. అనంతరం బీవీ రాఘవులు మాట్లాడుతూ మణిపూర్ రాష్ట్రంలో జరుగుతున్న అమానుషపు మత ఘర్షణలకు కేంద్ర ప్రభుత్వం ప్రధాని నరేంద్రమోడీ బాధ్యత వహించి రాష్ట్ర సీఎంను బర్తరఫ్ చేయాలని డిమాండ్‌చేశారు. మణిపూర్‌లోజరుగుతున్న దాడులను వెంటనే నిలిపివేసేలా ప్రభుత్వం చరనయలు తీసుకోవాలన్నారు. దేశంలో కార్పోరేట్ శక్తులకు కొమ్ముకాస్తు ప్రజల మధ్య మతం పేరుతో వైశమ్యాలు రెచ్చగొట్టి కలిస్తున్న ప్రజలను చంపుకునేలా కుట్ర చేయడం బీజేపీ మతోన్మాదానికి నిదర్శనమని మండిపడ్డారు. దేశవ్యాప్తంగా మతోన్మాదానికి వ్యతిరేకంగా మతసామరస్యం కోసం ప్రజలుఐక్యంగా ఉద్యమించాలని కోరారు. దోపిడి, అణచివేతకు వ్యతిరేకంగా తెలంగాణ ప్రాంతంలో భూమికోస్సెం, భుక్తికోసం, వెట్టిచాకిరి విముకినతకోసం పీడిత ప్రజల పక్షాన జరిపిన పోరాటమే తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటమని చరిత్రలో సువర్ణాక్షరములతో వ్రాయబడిందని జనగామ గడ్డపై సాయుధ పోరాటంకు ముందుండి నడిపించిన ప్రజానేత, ఉద్యమ సూర్యుడు, త్యాగశీలి అమరజీవి కామ్రేడ్ ఏసిరెడ్డి నర్సింహారెడ్డి అని తెలిపారు. నీళ్ల, నిధులు నియామకాల లక్ష్యంతో అధకారంలోకి వచ్చిన బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలు ప్రజాసమస్యలు పరిష్కరించడంలో విఫలమైందన్నారు. ఇళ్ల స్థలాలు లేని పేదలందరికి ఇళ్లస్థలాలు డబుల్ బెడ్‌రూం ఇండ్లు ఇవ్వాలని తెలిపారు. ఈమధ్య కురిసిన భారీ వర్షాలకు పంటనష్టపోయిన రైతులకు పంటనష్టపరిహారం అందించాలన్నారు. వరద ముప్పుతో అన్ని కోల్పోయి నిరాశ్రయులైన ప్రజలను ఆదుకోవాలని అన్నారు. అదేవిధంగా జీపీ కార్మికుల సమస్యలు, పాఠశాల స్వీపర్ల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్‌చేశారు. ఏసీరెడ్డి జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని జిల్లాలో ప్రజాపరాటాలు, ఉద్యమాలు నిర్వహించడమే ఏసీరెడ్డికి ఘనమైన నివాళులు అర్పించినట్లు అవుతుందని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు రాపర్తిరాజు, సాంబరాజు యాదగిరి, ఇర్రి అహల్య, సింగారపు రమేష్, జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి, జోగు ప్రకాష్, సుంచు విజేందర్, భూక్య చందునాయక్, పొత్కనూరి ఉపేందర్, నరేందర్, నాగరాజు, సోమన్న, వెంకటేశ్, రమేష్, యాకయ్య, అజారుద్దీన్, సీఐటీయు జిల్లా అధ్యక్షులు బొట్ల శ్రీనివాస్, సీపీఎం సీనియర్‌నాయకులు గట్ల కొండల్‌రెడ్డి, భీమగోని చంద్రయ్య, నరసింహారెడినడ, దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల విధి నిర్వహణలో బదిలీలు సహజం

**-జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య**



ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : ఉద్యోగుల విధి నిర్వహణలో బదిలీలు సహజం అని పనిచేసే చోట అంకితభావంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య అన్నారు. అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) ప్రఫుల్‌దేశాయ్ కరీంనగర్‌కు బదిలీపై వెళ్తున్న సందర్భంగా శుక్రవారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో ఆత్మీయ వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య మాట్లాడుతూ ప్రతీ ఉద్యోగి విధి నిర్వహణలో బదిలీలు సహజమని, మనం పనిచేసే చోట అంకితభావంతో పనిచేసి అధికారులు, ప్రజల మన్ననలు పొందాలని సూచించారు. అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్ జిల్లాలో చాలా తక్కువ కాలం పనిచేసినా అంకితభావంతో పనిచేసి గుర్తింపు తెచ్చుకున్నారని, భవిష్యత్‌లో విజయవంతంగా విధులు నిర్వహించాలని ఆయన కోరారు. అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్ మాట్లాడుతూ జిల్లాలో పనిచేయడం చాలా సంతోషంగా ఉందని, ఎప్పటికీ జనగామ జిల్లాను మరచిపోనన్నారు. జిల్లాలో ప్రతి విభాగం నుంచి అధికారులు అందరూ సహకరించారని, కలెక్టర్‌తో ప్రత్యేక అనుబంధం ఉందని, జిల్లాకు జాతీయస్థాయిలో వివిధ రంగాలలో గుర్తింపు వచ్చిందని గుర్తు చేశారు. సభలో పాల్గొన్న అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్(రెవెన్యూ), డీఆర్‌డీవో పీడీ జి.రాంరెడ్డి, డీపీవో రంగాచారి, జడ్పీ సీవో వసంత, స్టేషన్‌ఘన్‌పూర్, జనగామ ఆర్డీవోలు మురళీకృష్ణ, జిల్లా అధికారులు టీజీవో టీఎన్‌జీవోనాయకులు ఆయనతో కలిసి పనిచేసిన అనుభవాన్ని పంచుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య, ఉద్యోగులు బదిలీపై వెళ్లుతున్న అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్‌ని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో డీపీవో రంగాచారి, జడ్పీసీఈవో వసంత, జిల్లా అధికారులు, టీజీవో నాయకుడు కొర్నెలియస్, టీఎన్‌జీవోస్ అధ్యక్షులు ఖాజాషరీఫ్, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, ఎంపీఓలు తదితరులు పాల్గొన్నారు.

## కల్వర్టులను పరిశీలించిన ఎమ్మెల్యే

చిల్పూర్, జూలై 28 ప్రభాతవార్త :



వారంరోజుల నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో మత్తడిపడి అలుగు పోస్తున్న లింగంపల్లి, మల్లన్న గండి, పల్లగుట్ట, కిష్టాజిగూడెం పెద్దచెరువును ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి చెరువులను క్షేత్రస్థాయిలో సందర్శించి పరిశీలించారు. ఈసందర్భంగా గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పల్లగుట్ట-కొత్తపల్లి గ్రామాల మధ్యగల ఆర్ అండ్‌బి రోడ్డు ధ్వంసం కాగా త్వరలోనే పునరుద్దరణ పనులు చేపట్టి మరమ్మతులు చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. అందుకు సంబంధించిన ప్రతిపాదనలు, ఎస్టిమేట్స్ తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు భూక్య రమేష్‌నాయక్, ఎంపీపీ బొమ్మశెట్టి సరిత, చిల్పూర్ గుట్ట చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, నియోజకవర్గ కోఆర్డినేటర్ కేశిరెడ్డి మనోజ్‌రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ శ్యాంసుందర్‌రెడ్డి, రంగు హరీష్, మండల ఉపాధ్యక్షులు వేల్పుల గట్టయ్య, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు కంకటి రవీందర్, సర్పంచన ఏదునూరి రవీందర్, రచ్చరవీందర్, కొయ్యడ సత్తయ్య, నాయకులు ప్రజాప్రతినిధులు, ముఖ్యనాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## రూరల్ సీఐగా ఎడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి

రఘునాథపల్లి, జూలై 28 ప్రభాతవార్త :



జనగామ రూరల్ సీఐగా ఎడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి శుక్రవారం పదవీబాధ్యతలు చేపట్టారు. గతంలో రఘునాథపల్లిలో సీఐగా విధులు నిర్వర్తించిన ఆర్.సంతోష్ బదిలీపై వరంగల్ కమిషనరేట్‌లో పోలీస్ కమాండ్ అండ్ కంట్రోల్‌రూంకు బదిలీ అయ్యారు. వరంగల్ పోలీస్ కమిషనర్‌లో ఐటీ కోర్‌లో పనిచేసిన ఎడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి ఇక్కడ విధుల్లో చేరారు. ఈసందర్భంగా సీఐ మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతీ ఒక్కరి సహకరించాలని, ఏదేని సమస్యలు ఉంటే మధ్యవర్తులను ఆశ్రయించకుండా నేరుగా తనకు తెలిపితే సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తానని అన్నారు.

## పంచాయతీలకు నిధులు ఎక్కడ.?

**- పంచాయతీలను గాలికొదిలేసిన కేసీఆర్**

పాల్వంచ, జూలై 28 - ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ పంచాయతీలకు నెలలు గడుస్తున్నా నిధులు మంజూరు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని పాల్వంచ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు, సర్పంచ్ గద్దల రమేష్ అన్నారు. దేశ వ్యాప్తంగా పక్క రాష్ట్రాల కంటే తెలంగాణ రాష్ట్రం నంబర్‌వన్ అన్ని మైకులు ముందు స్టేజీలపైన బంగారు తెలంగాణ అని చెప్పుకుంటున్న బీఆర్‌ఎస్ ప్రభుత్వానికి సిగ్గు చేటని అన్నారు.

# రిజర్వాయర్ల సుందరీకరణకు కృషిచేస్తా

**- ఎమ్మెల్సీ కడియం శ్రీహరి**



స్టేషన్‌ఘన్‌పూర్, జూలై 28 ప్రభాతవార్త : నియోజకవర్గంలోని రిజర్వాయర్ల సుందరీకరణకు కృషిచేస్తానని ఎమ్మెల్సీ కడియం శ్రీహరి అన్నారు. శుక్రవారం స్టేషన్‌ఘన్‌పూర్ రిజర్వాయర్‌ను సందర్శించి మత్తడి వద్ద గంగమ్మ తల్లికి పూలు చల్లి పూజలు చేశారు. మత్స్యకారులను పలకరించి వారివద్ద ఉన్న చేపలను పట్టుకున్నారు. అనంతరం బీఆర్ఎస్ సీనియర్ నాయకులు చింతకుంట్ల నరేందర్‌రెడ్డి నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో ఎన్నడూ లేని విధంగా పదిరోజులుగా వర్షాలు కురిసి ఉమ్మడి వరంగల్ జిల్లా అతలాకుతలం అవుతుందని అన్నారు. చెరువులు కుంటలు నిండి మత్తల్లు పోయడం వల్ల వరద నీరు ఇళ్లలోకి చేరి ఇల్లుకూలడం జరిగింది. వరదల్లో కొట్టుకపోయిన కొంతమంది ప్రాణాలు కోల్పోయారని పేర్కొన్నారు. నియోజకవర్గంలోని రిజర్వాయర్ మత్తడి పోస్తున్నందున సందర్శకులకు కట్టపై ముల్లపొదలు లేకుండా చూడాలని ఆదేశించారు. సీఎం కేసీఆర్‌తో మాట్లాడి నిధులు మంజూరైన తరువాత రిజర్వాయర్లను సుందరీకరణ చేయడం కోసం కృషి చేస్తానన్నారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వానలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అవసరమైతే తప్ప బయటకు వెళ్లరాదని సూచించారు. ఈ కార్యక్రమంలో రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బెలిదె వెంకన్న, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు పోగుల సారంగపాణి, లింగారెడ్డి, ఎంపీటీసీ రజాక్‌యాదవ్, జిల్లానాయకులు రాపోలు మధుసూదన్‌రెడ్డి, నీల గట్టయ్య, బూర్ల శంకర్, రాజేష్‌నాయక్, నాగరబోయిన యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

**పాలకుర్తి వార్త**

## పాలకుర్తిలో చారు మజుందార్ 51వ వర్ధంతి

పాలకుర్తి, జూలై 28 ప్రభాతవార్త :



భారత విప్లవోద్యమ ధృవతార కామ్రేడ్ చారు మజుందార్ 51వ వర్ధంతి సందర్భంగా సీపీఐ(ఎంఎల్) లిబరేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం మండలకేంద్రంలో చారు మజుందార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా పార్టీ రాష్ట్ర కార్యదర్శి మామిండ్ల రమేష్‌రాజా హాజరై మాట్లాడుతూ ఆనాడు ప్రారంభించిన విప్లవోద్యమం దేశవ్యాప్తంగా విస్తరింపబడిందని, చారు మజుందార్ ఆశయాలను సీపీఐ(ఎంఎల్)లిబరేషన్ కొనసాగిస్తుందని, ప్రజల ప్రయోజనాలే పార్టీ ప్రయోజనాలుగా పనిచేస్తూ మారిన పరిస్థితులకు అనుగుణంగా ఎత్తుగడలను రూపొందించుకుని పార్టీ ముందుకు పోతుందని తెలిపారు. వచ్చే లోకసభ ఎన్నికల్లో బీజేపీ మతతత్వ శక్తులను ఓడించేందుకు వామపక్ష శక్తులు లౌకికశక్తులు ఏకం కావాలని అందులో భాగంగానే ఇండియా కూటమి ఏర్పడిందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీనాయకులు మాన్యపు భుజేందరన, జీడి సోమయ్య, మామిండ్ల శోభన్‌రాజ్, తూర్పాటి సారయ్య పాల్గొన్నారు.

## గంగమ్మ తల్లి శాంతించాలని ప్రత్యేకపూజలు

పాలకుర్తి, జూలై 28 ప్రభాతవార్త :



మండలంలోని బమ్మెర గ్రామంలో ఊరచెరువు మత్తడి పోస్తుండడంతో శుక్రవారం గ్రామసర్పంచ్ జలగం నాగభూషణం ఆధ్వర్యంలో పూజారి బట్టార్ రామాచార్యులు చెరువు వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ ప్రజలు డప్పు చప్పుళ్లతో కోలాటాలు భజనలు చేస్తూ గ్రామ దేవతలు ఎల్లమ్మతల్లి, గడి మైసమ్మ, బొడ్రాయి, కట్టమైసమ్మ దేవతల వద్ద పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామ సర్పంచ్ నాగభూషణం మాట్లాడుతూ భారీ వర్షాలకు ఊరచెరువు మత్తడి పోస్తుండడంతో ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు రాపాక సత్యనారాయణ, సోమసత్యం, పర్శరాములు, బత్తిని సురేష్, అశోక్, మాదరాజు యాకయ్య, శేఖర్, వెంకన్న, ఏనుగుతల అంజయ్య, వెంకన్న, సుడిగల సోమయ్య, రాపాక రవి, బత్తిని అశోక్, కొండ శ్రీను, యాదగిరి, వీరసోములు, భిక్షపతి, సురేష్, ఉప్పలయ్య, ఐలయ్య, యాకయ్య, కొమురయ్య, మల్లయ్య, వెంకటయ్య, రవి, సోమయ్య, యాకయ్య, ఉప్పలయ్య, యాదగిరి, సుధాకర్, నాగయ్య, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## జఫర్‌గడ్ నూతన ఎస్ఐగా మహేందర్

జఫర్‌గడ్, జూలై 28 ప్రభాతవార్త :



జఫర్‌గడ్ నూతన ఎస్ఐగా ఎం.మహేందర్ శుక్రవారం పదవీ బాధ్యతలను చేపట్టారు. అంతకు ముందుగా ఇక్కడ పనిచేసిన ఎస్ఐ శంకర్‌నాయక్ పధోన్నతిపై మట్టెవాడ సీసీఎస్ సీఐగా బదిలీ కావడంతో ముల్కనూర్‌లో పనిచేస్తున్న ఎం.మహేందర్‌ను ఎస్ఐ నియమితులయ్యారు. ఈసందర్భంగా ఎస్ఐ మహేందర్ మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలు ఎలాంటి ఇబ్బందులు సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకరావాలని అన్నారు. శాంతిభద్రత పరిరక్షణ కోసం ప్రతీ ఒక్కరు పాటుపడాలని అన్నారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# జిఎంఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రూ.10లక్షల విరాళం

**-ఎమ్మెల్యేకు అందజేసిన ఎమ్మెల్యే గండ్ర సోదరులు**

**-ప్రతి కుటుంబానికి వంటగ్యాస్ అందిస్తామని హామీ**



భూపాలపల్లి రూరల్, జూలై 28, ప్రభాతవార్త

భారీ వర్షాలతో మోరంచవాగు ఉధృతంగా ప్రవహించి మోరాంచపల్లి గ్రామం నీట మునిగిన దృష్ట్యా గ్రామ ప్రజల నిత్యావసరాల కోసం శుక్రవారం జిఎంఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి సోదరులు రూ.10లక్షల ఆర్థిక సహాయంను ఎమ్మెల్యేకు అందజేశారు. వారు మాట్లాడుతూ..ప్రతి కుటుంబానికి వంట గ్యాస్ అందిస్తామని, ఆపదలో ఉన్న కుటుంబాలను ఆదుకుంటామని గండ్ర సోదరులు తెలిపారు. బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి, ఎమ్మెల్యే సోదరులు గండ్ర భూపాల్‌రెడ్డి, గండ్ర శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మోరంచపల్లి ఘటన తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది

**-కాంగ్రెస్ నేత గండ్ర సత్యనారాయణ రావు**

భూపాలపల్లి రూరల్, జూలై 28, ప్రభాతవార్త



భారీ వర్షాలతో జల దిగ్బంధంలో చిక్కుకొని కాస్త తేరుకున్న మోరాంచపల్లి గ్రామంలో విస్తృతంగా ఇంటింటికీ టిపీసీసీ సభ్యులు, కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ గండ్ర సత్యనారాయణ రావు కలియ తిరిగి తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందన్నారు. బోరున విలపిస్తూ జిఎస్సార్‌కు ప్రమాద ఘటనను పలువురు గ్రామ మహిళలు, వృద్ధులు వివరించడంతో వారిని ఓదార్చారు. మోరాంచపల్లి గ్రామ ప్రజలను తక్షణమే పూర్తి స్థాయిలో పునరావాస కేంద్రాలకు తరలించి రక్షణ ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. తక్షణ సాయం కింద వెంటనే రూ.50వేలు ఇవ్వాలన్నారు. వరదలో గల్లంతైన కుటుంబ సభ్యులకు రూ.20లక్షల ఎక్స్‌గ్రేషియా అందించాలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు.

## పిల్లల సంరక్షణ కోసం ఏర్పాట్లు చేయాలి

కోల్‌బెల్ట్, జూలై 28, ప్రభాతవార్త

సింగరేణి మహిళా ఉద్యోగుల పిల్లల సంరక్షణ కోసం ఆయా పని ప్రదేశాల వద్ద క్రెచ్ ఏర్పాటు చేయాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) భూపాలపల్లి బ్రాంచీ కార్యదర్శి కంపేటి రాజయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం విలేకరులతో రాజయ్య మాట్లాడుతూ మహిళలు పని స్థలాల్లో ఫ్యాక్టరీస్ యాక్ట్ ప్రకారం పిల్లలు ఆడుకునే విధంగా తగు ఏర్పాట్లు చేయటంతో పాటు ఇందు కోసం ప్రత్యేకంగా ఒకరిని నియమించాల్సి ఉందని అన్నారు. మెటర్నిటీ అమెండ్మెంట్ యాక్ట్ 2017 ప్రకారం 50 మంది మహిళలు కాని అంతకంటే ఎక్కువ మంది ఉన్న సందర్భంలో క్రెచ్ ఏర్పాటు చేయాల్సిన బాధ్యత యాజమాన్యంపై ఉందన్నారు. సింగరేణి జీఎం కార్యాలయంలో పనిచేసే ఉద్యోగులు, ఏరియా ఆసుపత్రిలో పనిచేసే ఉద్యోగులకు ఇటువంటి సౌకర్యం లేనందున తీవ్ర ఇబ్బందులు పడుతున్నందున తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

## కార్పోరేట్ శక్తులకు ఊడిగం చేస్తున్న కేంద్రం

కోల్‌బెల్ట్, జూలై 28, ప్రభాతవార్త

ఎన్నో ఏళ్లుగా పోరాటాలు చేసి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్‌లుగా మార్చి కార్మిక ద్రోహిగా మోడి నిలిచారని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) మోటపలుకుల రమేష్ అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ దేశంలోని కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న మోడిని గద్దె దించేంత వరకు కార్మికులంతా ఐక్య పోరాటాలకు సిద్ధంగా ఉండాలన్నారు. మోడీ ప్రభుత్వం అదానీ, అంబాని వంటి కార్పోరేట్ సంస్థలతో చేతులు కలిపి దేశంలోని ప్రభుత్వ రంగ ఆస్తులను కారు చౌకగా అప్పగించుటకు రంగం సిద్ధం చేస్తుందని ఆరోపించారు. కాంట్రాక్ట్ కార్మికులకు హైపవర్ కమిటి వేతనాలు చెల్లించాలని, కార్మికులు సాధించుకున్న కార్మిక చట్టాలను నాలుగు కోడ్‌లుగా మార్చిందని ఆరోపించారు. కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేస్తామని 2014లో ప్రకటించిన తెలంగాణ రాష్ట్ర సిఎం ఇంత వరకు అమలు చేయలేదని ప్రశ్నించారు. కార్మికుల హక్కుల పోరాటాలు, ఉద్యమాల ద్వారానే ఏఐటియుసి సాధించటం జరిగిందని, భవిష్యత్‌లో హక్కుల సాధన కోసం చేపట్టే కార్యక్రమాలకు కార్మికులు సిద్ధంగా ఉండాలని కోరారు. ఏఐటియుసి నాయకులు కోమురయ్య, మాటేటి శ్రీనివాస్, దోర్నాల తిరుపతి, ఎల్ శంకర్, శ్రీనివాస్, సత్యనారాయణ, మల్లికార్జున్, క్యాతరాజు సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## వర్షాభావ పరిస్థితులను అంచనా వేయాలి

కోల్‌బెల్ట్, జూలై 28, ప్రభాతవార్త



ఎడతెరపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా బొగ్గు గనులకు ఎటువంటి ప్రమాదం కలగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని జీఎం (డైరెక్టర్ ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్) జి వెంకటేశ్వర్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. సింగరేణి మైనింగ్ ప్రాంతాల్లో భారీ వర్షాల పరిస్థితిపై దృశ్య మాధ్యమం ద్వారా కార్పోరేట్ కార్యాలయం నుండి రివ్యూ మీటింగ్ నిర్వహించటం జరిగింది. సమీక్షలో భూపాలపల్లి ఏరియా జీఎం బళ్లారి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. నిరంతరాయంగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ఆయా ఏరియాలోని గని సమీప ప్రాంతంలో గల నదులు, కుంటలు, చెరువులు, నీటి పరివాహ పరిస్థితుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అలాగే ఓపెన్‌కాస్టు గనుల చుట్టూ నల్లాల మళ్లింపు చర్యలు తీసుకోవాలని, వర్షాల కారణంగా చిక్కుకున్న కార్మికులు, ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆదేశించారు. ఈ సమీక్షలో ఏజీఎం రామలింగం, జీయం ప్రసాద్, రవికుమార్, రాజగోపాల్, కృష్ణప్రసాద్, రాజశేఖర్, జాకిర్‌హుస్సేన్‌లు పాల్గొన్నట్లు అధికార ప్రతినిధి అజ్మీర తుకారాం తెలిపారు.

## బాధితులకు నిత్యావసర సరుకుల పంపిణీ

కోల్‌బెల్ట్, జూలై 28, ప్రభాతవార్త



వర్షాల కారణంగా నిరాశ్రయులైన మోరంచపల్లి బాధిత కుటుంబాలకు శుక్రవారం భూపాలపల్లి తహసిల్దార్ ఎండి ఇక్బాల్ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. వరద బాధిత పునరావాస కేంద్రం కర్మపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల, సీఎస్ఐ గాంధీనగర్‌లో ఏర్పాటు చేసిన క్యాంపులో బాధిత కుటుంబాలకు అందజేయటం జరిగింది.

## వాతావరణ సమతుల్యత కోసం మొక్కలు నాటాలి

లక్ష్మీదేవిపల్లి, జూలై 28 - ప్రభాతవార్త:

వాతావరణ సమతుల్యత కోసం మొక్కలు నాటాలని జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు అన్నారు. లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ పర్యావరణ పరిరక్షణ వారం పిలుపులో భాగంగా ఐదవ రోజు శుక్రవారం మండలంలోని శ్రీనగర్‌కాలనీ పంచాయతీ కార్యాలయంలో ఆయన మొక్కలు నాటారు. ప్రతీ ఒక్కరు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని చెప్పారు. లయన్ షాజీరావు, సర్పంచ్ పూనెం నాగేశ్వరరావు, లగడపాటి రమేష్, కూరా శ్రీధర్, కొయ్యడ నగేష్, మచ్చ వెంకటేశ్వరరావు, సాంబయ్య, వీరాచారి, సురేష్ పాల్గొన్నారు.

## వర్షాల దృష్ట్యా గోదావరి పరివాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**-జిల్లా ఎస్పి పుల్లా కరుణాకర్**

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి



భారీ వర్షాలతో పాటు, ఎగువన ఉన్న ప్రాజెక్టుల నుంచి వరదను దిగువకు వదులుతున్నందున గోదావరి నది ఉధృతి ఎక్కువవడంతో లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పి పుల్లా కరుణాకర్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని అన్నారం బ్యారేజ్‌కు వెళ్లి అక్కడ వరద ఉధృతిని పరిశీలించారు అలాగే వరద ప్రభావిత గ్రామం పుస్కుపల్లిని సందర్శించి కాళేశ్వరంతో పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని సందర్శించారు. అదేవిధంగా పుష్కర ఘాట్‌ల వద్ద వరద ఉధృతిని పరిశీలించారు. మోరాంచవాగుల్లో ముగ్గురు మహిళలు, ఒక పురుషుడు వరదల్లో గల్లంతు అయినట్లు భూపాలపల్లి ఠాణాలో సంబంధిత కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. వారి ఆచూకీ కోసం ఎన్‌డిఆర్ఎఫ్ జిల్లా పోలీసులు గాలిస్తున్నారనీ ఎస్పి తెలిపారు. పునరావాసం పొందుతున్న బాధితులను కలిసి వారికి భరోసా కల్పించారు. ఎస్పి వెంట కాటారం, భూపాలపల్లి డిఎస్పిలు గడ్డం రామ్మోహన్ రెడ్డి, అద్దూరి రాములు, సిఐలు వేణుచందర్, రామ్‌నర్సింహా రెడ్డి, తెలబోయిన కిరణ్, పొన్నమనేని రంజిత్ రావు, కాళేశ్వరం ఎస్ఐ లక్ష్మణ్ ఉన్నారు.

## వెంకన్న గెలుపునకు కృషి చేస్తాం

నడికూడ,ప్రభాతవార్త:



పరకాల నియోజక వర్గం ఎమ్మెల్యే టికెట్ తెలంగాణ ఉద్యమ నాయకుడు నాగుర్ల వెంకన్నకు ఇవ్వాలని ఆయన మండలంలోని నర్సక్కపల్లి గ్రామంలో గ్రామ స్తులు సమావేశమై ఏకగ్రీవ తీర్మాణం చేసినట్టు గ్రామస్తులు తెలిపారు. ఈ సందర్భంగా పులవురు గ్రామస్తులు మాట్లాడుతూ బీఆర్ఎస్(టిఆర్ఎస్)పార్టీ ఆవిర్భావం నుండి తెలంగాణ ఉద్యమ సమయంలో కేసీఆర్ పిలుపు మేరకు ఉద్యమంలో పాల్గొన్నారు.ప్రత్యేక తెలంగాణ భావాజాలాన్ని ప్రజల హృదయాల్లో నిలిచే విదంగా పల్లెపల్లెకు తీసుకుపోయి గ్రామాల్లో గద్దెలు నిర్మించి ఉద్యం స్ఫూర్తిని నింపి తెలంగాణ ఉద్యమన్ని ఉధృతాలూరించిన అతి కొద్ది మందిలో నాగుర్ల వెంకన్న ముఖ్యులని అన్నారు. నర్సక్కపల్లి గ్రామ సర్పంచ్ తిప్పర్తి సాంబశివరెడ్డి,మరియు పులువురు కుల సంఘ నాయకులు,గ్రామస్తులు పాల్గొని తెలంగాణ ఉద్యమ నాయకుడు నాగుర్ల వెంకన్నకు పరకాల నియోజకవర్గ ఎమ్మెల్యే టికెట్ ఇవ్వాలని ఆయన గెలుపుకు గ్రామం నుండి అందరం కృషి చేస్తామని తెలిపారు.

# నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలి

మహబూబాబాద్, జూలై28, ప్రభాతవార్త

హరితహారం కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యత తీసుకోవాలని మున్సిపల్ కమీషనర్ ప్రసన్నరాణి అన్నారు. శుక్రవారం ప్రపంచ పర్యావరణ పరిరక్షణ దినోత్సవం సందర్భంగా ప్రజాహృదయ స్వచ్ఛంద సేవాసంస్థ, హరితమిత్ర అవార్డు గ్రహీత దైద వెంకన్నతో కలసి స్థానిక ఇందిరానగర్ కాలనీలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని పరిరక్షించాలన్నారు. ప్రకృతి వైపరిత్యాలు పెరిగిపోతున్నందున అంతరించిపోతున్న అడవులను, జీవవైవిద్యాన్ని రక్షించాలంటే ప్రతి



ఒక్కరు తమ వంతుగా మొక్కలు నాటాలన్నారు. రాబోయే భావితరాల వారికి స్వచ్ఛమైన గాలి, కాలుష్యాన్ని తగ్గించడం కోసం ప్రతి ఒక్కరు కృషిచేయాలన్నారు. ప్లాస్టిక్ వాడకూడదని వాటి వల్ల అనేక వ్యాదులు వాటిల్లుతాయని పర్యావరణం దెబ్బతింటుందని అందుకు బదులుగా కాటన్ బ్యాగులు వాడాలని సూచించారు. ప్రతి ఒక్కరు తాము నివసించే ప్రదేశాలను శుభ్రంగా ఉంచుకోని పర్యావరణ కాలుష్యాన్ని నివారించాలన్నారు. కలుష్యాన్ని కలిగించే వస్తువుల వాడకాన్ని తగ్గించాలని అన్నారు. కాలుష్యాన్ని నివారించాలంటే చెట్లను నాటాలన్నారు. మనం చేసే పనుల వల్ల కాలుష్యం ఎంతో పెరుగుతుందని తద్వారా కొన్ని వందల జీవరాశులు అంతరించిపోతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ మార్నేని వెంకన్న, సంఘమిత్ర ప్రధాన కార్యదర్శి ఉప్పలయ్య, వీరస్వామి, జలగం వీరస్వామి, కొమిరే వెంకన్న, యాకన్న, కిరణ్, కార్తిక్, మురళి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# వెయ్యి కుటుంబాలకు నిత్యావసర సరుకుల పంపిణి

ప్రభాతవార్తప్రతినిది మహబూబాబాద్

పట్టణంలోని మందకొమరమ్మకాలనీ,ఎమ్మార్పీఎస్ కాలనీ, వికలాంగుల కాలనీలో ప్రజలు బారివర్షాలతో ఇబ్బంది పడుతున్న విషయం కేంద్ర మాజీమంత్రి బలరాంనాయక్‌కు తెలియడంతో వెంటనే శుక్రవారం ఆ మూడు కాలనీలలో ఉండే వెయ్యికుటుంబాలకు బలరాం నాయక్ సరుకులను అందజేశారు. 30క్వింటాళ్ల



బియ్యం, కూరగాయలు. నిత్యవసర సరుకులను పంపిణిచేశారు. అనంతరం కాలనీసమస్యలను అడిగితతెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అర్బన్ జిల్లాఅద్యక్షుడు ఘనపురపు అంజయ్య, ఎన్ఎస్‌యుఐ జిల్లాఅద్యక్షుడు రియాజ్అన్సారీ, యూత్‌కాంగ్రెస్ జిల్లాఉపాద్యక్షులు వంశీనాయక్, నాయకులు సుర్నేనిరాము, భూక్యాశ్రీనివాస్, రాంకుమార్, రాకేష్, ముజ్జు, అరుణ్ నాయక్ తదితరులు ఉన్నారు.

# వ్యవసాయ కార్మికులకు కూలిబంధు ప్రకటించాలి



మరిపెడ, జూలై28, ప్రభాతవార్త

వ్యవసాయ రంగంలో పనిచేస్తున్న అట్టడుగు వర్గాలైన వ్యవసాయ కూలీలకు కనీస వేతనం అమలు చేసి కూలీబంధు, భీమా ప్రకటించాలని వ్యవసాయకార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు భాణాల రాజన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండలకేంద్రంలోని స్థానిక తహశీల్దారుకార్యాలయంలో ఆర్ఐ భూక్య నందాకు డిమాండ్‌లతో కుడిన వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. వ్యవసాయ రంగం మీద ఆధారపడి గ్రామీన పేదలు గా ఉన్నా దళితులు, గిరిజనులు, వృత్తిదా రుల, జీవితాలు ఆర్థికంగా కుంటుబడి వారి జీవితాలు అగమ్మగోచరంగా మిగిలాయన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న యాంత్రిక విధానాల వల్ల వ్యవసాయ రంగంలో పనిచేస్తున్న వారికి పనులు తగ్గి కూలీలు పట్టణాలకు వలసబాట పడుతున్నారని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాజ్యాంగం హక్కులను కాలరాస్తున్నాయని మండిపడ్డాడు. కనీస వేతనం రోజుకు రూ.600 ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనియెడల సంఘం ఆధ్వర్యంలో రిలేనిరాహార దీక్షలు చేస్తామని హెచ్చరించారు. ఈ వినతిపత్రం అందించిన వారిలో వ్యవసాయ కార్మికసంఘం నాయకులు సోమన్న, బాలు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ఎస్టీ సెల్ మండల అద్యక్షుడుగా పృథ్వీరాజ్

బయ్యారం జులై28 ప్రభాతవార్త



కాంగ్రెస్ పార్టీ అనుబంద ఎస్టీసెల్ మండల అద్యక్షుడుగా మండలంలోని బీమ్లాతండాకు చెందిన మాలోత్ పృథ్వీరాజ్‌ను నియమించారు. గత అనేక సంవత్సరాలుగా కాంగ్రెస్‌పార్టీలో పనిచేస్తున్న పృథ్వీరాజ్ ను పార్టీ గుర్తించి మండల ఎస్‌టి సెల్ బాద్యతలు అప్పగిస్తూ నియామక పత్రంను శుక్రవారం అందజేశారు. తనకు ఈపదవి రావడానికి అన్ని విదాలుగా సహకరించిన అదివాసీ కాంగ్రెస్ జాతీయ ఉపాద్యక్షులు బెల్లయ్యనాయక్ ,రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రదానకార్యదర్శి వెన్నంశ్రీకాంత్‌రెడ్డితో పాటు జిల్లా మండల నాయకులకు పృథ్వీరాజ్ కృతజ్ఞతలు తెలిపాడు. మండలంలో పార్టీ అబివృద్ధికోసం తన వంతుగా కృషి చేస్తానని తెలిపారు.

## వరదల్లో చిక్కుకున్న 12 మందిని కాపాడిన యువకుల సాహసం మరువలేనిది : ఐజి

గుండాల, జులై 28 ప్రభాతవార్త :

మండలంలోని ముత్తాపురం గ్రామంలో వరదల్లో చిక్కుకున్న 12 మందిని కాపాడిన 5 గురు యువకులను మల్టీజోన్ - 1 ఐజి చెంద్రశేఖర్‌రెడ్డి అభినందించి నగదు రివార్డును అందజేసారు. జిల్లా యస్‌పి వినీత్‌జితో కలిసి కొమరారం, గుండాల పోలీస్ స్టేషన్‌లను శుక్రవారం సందర్శించారు. ఈ పోలీస్ స్టేషన్‌ల పరిధిలో వరద ముంపు ప్రాంతాలను సందర్షించారు. అన్నిశాఖల అధికార్లతో సమన్వయంతో పనిచేయాలని వరద ముంపుకు గురైన వారికి సహాయసహకారాలు అందించాలని తెలిపారు. ఈ పర్యటనలో ఇల్లెందు డియస్‌పి రమణమూర్తి, ఇల్లెందు సిఐ కరుణాకర్, గుండాల సిఐ, యస్ఐ రవీందర్, రాజశేఖర్ కొమరారం యస్ఐ గిరిధర్‌రెడ్డి పాల్గొన్నారు.

## ప్రాణనష్టం జరుగకుండా చూడాలి: ఎంపి కవిత



మరిపెడ, జూలై28, ప్రభాతవార్త


గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు, ప్రాణనష్టం జరుగకుండా చూడాలని మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యురాలు మాలోతు కవిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం మరిపెడ మండలంలోని పురుషోత్తమాయగూడెం శివారు ఆకేరువాగుపై ప్రవహిస్తున్న వాగు ఉధృతిని స్థానిక అధికారులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రజలు అత్యవసరమైతే తప్పా రోడ్లమీదకు రావోద్దన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా స్తానిక అధికారులకు ఫోన్ ద్వారాగాని, టోల్‌ఫ్రీ ద్వారాగాని, స్వయంగా గాని సంప్రదించాలని తెలిపారు. ముంపు ప్రాంతాలలో ఉన్న ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గుగులోతు అరుణరాంబాబు, జెడ్పిటిసి తేజావత్ శారధరవీందర్, మాజీ ఎంపిపి గుగులోతు వెంకన్న, సర్పంచ్‌లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

## షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం



మరిపెడ, జూలై28, ప్రభాతవార్త

విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధమైన సంఘటన మండలంలోని అబ్బాయిపాలెం గ్రామ దళితకాలనీలో శుక్రవారం చోటుచేసుకుంది. బాధితుడు, కుటుంబ యజమాని జినక మైసయ్య తెలిపిన వివరాల ప్రకారం.. మేము పనులకు వెళ్లగా తన భార్య ఇంటి వద్దనే ఉందన్నారు. ఫ్రిడ్జ్‌లో ఒక్కసారి చరచర మంటలు చెలరేగిగా దాని చూసిన ఆమె బయటకు పరుగులు తీసింది. ఒక్కసారిగా ఫ్రిడ్జ్‌లో పెద్దఎత్తున మంటలు చెలరేగి ఇంటిలో అలుముకున్నాయి. బట్టలకు, మంచాలకు నిప్పు అంటుకొని కిటికీల నుండి పొగలు బయటకు రావడంతో స్థానికులు స్పందించి కరెంట్ వైర్ తీసేయడంతో గ్యాస్‌మొద్దుకు మంటలు అంటుకోకపోవడంతో పెద్ద ప్రాణపాయం తప్పిందన్నారు. ఫైర్‌స్టేషన్‌కు సమాచారం అందించగానే సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకొని మంటలు ఆర్పేసిందన్నారు. ఇల్లు మొత్తం మసిబొగ్గుగా మారిందన్నారు. ఈ ప్రమాధంలో ఫ్రిడ్జ్, ఫ్యాన్, డబుల్‌కాట్ మంచం, టివి, డ్రెసింగ్ టేబుల్, బట్టలు, రెండుక్వింటాళ్ల బియ్యం, వంటసామాగ్రితోపాటు రూ.60వేల నగదు, 15తులాల పట్టిలు మంటల్లో కాలిపోయినట్లు వారు పెర్కొన్నారు. సుమారు 3లక్షల ఆస్థినష్టం వాటిల్లినట్టు స్థానికులు తెలిపారు. తమను ప్రభుత్వం ఆదుకోవాలని బాధితుడు వేడుకున్నాడు.

## వరద ఉద్ధృతి తగ్గాలని పూజలు చేసిన ఎంపి

మహబూబాబాద్, జూలై28, ప్రభాతవార్త



భారీ వర్షాలు కురువడంతో వరధ ఉధృతి పెరిగినందున మున్సిపాలిటి పరిధిలోని జమాండ్ల పల్లి బ్రిడ్జి వద్ద మున్నేరు వాగులో ఎంపి మాలోతు కవిత వరధ ఉధృతి తగ్గాలని శుక్రవారం ప్రత్యేక పూజలు చేశారు. ప్రజలందరు అప్రమత్తంగా ఉండాలన్నారు. జిల్లా అధికార యంత్రాంగం ముందస్థు జాగ్రత్తల వల్ల జిల్లాలో ఎటువంటి ప్రాణ నష్టం జరుగకపోవడంతో ఊపిరి పీల్చుకున్నామన్నారు. భగవంతుని దయ వలన మానుకోట ప్రజలు సుభిక్షంగా సంతోషంగా ఉన్నారన్నారు. ఇంకా రెండు మూడు రోజులు వర్షాలు ఉన్నాయని వతావరణ కేంద్రం సూచించడంతో పట్టణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆమె కోరారు. జిల్లాలోని రెవెన్యూ, ఇరిగేషన్ శాఖల అధికారులకు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని ఆదేశాలు జారీచేశామన్నారు.

## మరమత్తు పనులు చేపట్టాలి

మహబూబాబాద్, జూలై28, ప్రభాతవార్త



భారీ వర్షాలకు వరదల వల్ల దెబ్బతిన్న రోడ్లు, విద్యుత్, తదితర వాటికి తక్షణమే మరామత్తు పనులు చేపట్టాలని జిల్లా కలెక్టర్ శశాంక అధికారులను ఆదేశించారు. శుక్రవారం క్యాంప్ కార్యాలయంలో వివిధ శాఖల జిల్లా అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. భారీ వర్షాలకు వచ్చిన వరదల వల్ల ఏర్పడిన అంతరాయ పనులకు తక్షణం మరామత్తులు చేపట్టి పునరుద్దరించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

## నేడు మొహర్రం సంస్మరణ సభ

ఇల్లెందు, ప్రభాతవార్త :

సింగరేణి ఇల్లెందు 24 ఏరియాలో మొహర్రం నాడు స్టట్ ఇంక్లైన్ గని ప్రమాదంలో మరించిన అధికారులు, కార్మికుల జ్ఞాపకార్థం మొహర్రం నాడు స్థానిక 24 ఏరియాలో గల స్మ్రుతివనం సమాధుల వద్ద సంస్మరణ సభ నిర్వహించనున్నట్లు ఏరియా జనరల్ మేనేజర్ జాన్ ఆనంద్ తెలిపారు. శనివారం ఉదయం 10 గంటలకు జరిగే కార్యక్రమానికి అధికారులు, ఉద్యోగులు, కార్మిక నాయకులు అధిక సంఖ్యలో సంస్మరణ సభలో పాల్గొనాలని జీఎం తెలిపారు.

# మత్స్యకారులను ఆదుకోవాలి



తొర్రూరు రూరల్,జూలై 28, ప్రభాతవార్త
గత నాలుగు రోజులుగా కురిసిన భారీ వర్షాల వలన మహబూబాబాద్ జిల్లాలో వందలసంఖ్యలో రాత్రికి రాత్రే చెరువులు నిండి చేపలన్ని బయటకు వెళ్ళిపోవడంతో మత్స్యకారులకు తీవ్ర నష్టం వాటిల్లిందని వారిని ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని తెలంగాణ ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు చిల్లా సహదేవ్ కోరారు. శుక్రవారం మండలంలోని హరిపిరాల, వెంకటాపురం, అమ్మాపురం గ్రామాల చెరువులను మండల అధ్యక్షుడు కొత్తూరు రమేష్ ఆద్వర్యంలో సందరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. భారీగా కురిసన వర్షాల వలన జిల్లాలో మత్స్యకారులకు దాదాపు 20నుండి 30కోట్ల వరకు నష్టం జరిగిందన్నారు. సంబంధిత అధికారులు నష్టనివారణ అంచనా నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి అందజేయాలన్నారు. మత్స్యకారులకు జరిగిన నష్టాన్ని తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు, శాసనమండలి డిప్యూటి చైర్మన్ బండా ప్రకాష్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఆర్థికంగా నష్టపోయిన మత్స్యకారులకు న్యాయం జరిగేలా చూడాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గంధం చంద్రమూర్తి, దాసరి దశరథం, సైదులు, శ్రీను, ప్రభాకర్, ఉప్పలస్వామి, సాయిలు, సారయ్య, సాగర్, రాజు, వీరాలు, పద్మయ్య, సత్యనారాయణ, సోమనర్సయ్య, ఉపేందర్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలి : ఎమ్మెల్యే రెడ్యానాయక్

నర్సింహులపేట, జూలై 28, ప్రభాతవార్త



వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్ ప్రజలకు సూచించారు. శుక్రవారం మండలంలోని కొంలస్యదేవిపల్లి గ్రామ శివారులో ఆకేరువాగు వరద ప్రభావాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ....ఇటీవల కురుస్తున్న వర్షాలతో ఆకేరువాగు రోడ్లన్నీ పూర్తిగా ధ్వంసమై పాడైనా రోడ్లను వారం రోజుల్లో మరమత్తులు పూర్తి చేయాలని సంబందిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట తహశీల్దార్ వివేక్, ఎంపిడిఓ సత్యనారాయణరెడ్డి, జిల్లా నాయకులు టేకుల యాదగిరిరెడ్డి, సర్పంచ్‌లు మందుల యాకన్న, పీర్నాకి రజిత, ఎంపిటిసి అనీల్, నాయకులు విష్ణువర్ధన్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, వంశీనాయక్, వేముల రాంరెడ్డి, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## పంటల పరిశీలనలో వ్యవసాయ అధికారులు

నెల్లికుదురు, జూలై 28, ప్రభాతవార్త



ఇటీవల మండలంలో కురిసిన తీవ్ర వర్షాలకు నెల్లికుదురు, బ్రాహ్మణకొత్తపెల్లి శివారు ఆకేరు వాగు పరిసర ప్రాంతాల్లో పంటలు దెబ్బతిన్న పంటలను మహబాద్ డివిజన్ వ్యవసాయ అధికారి లక్ష్మినారాయణ, మండల వ్యవసాయ అధికారి నెలకుర్తి రవీందర్‌రెడ్డితో కలిసి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రైతులు వేసుకున్న పత్తి, పెసర, మొక్కజొన్న తదితర మొట్ట పంటల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. అదే విదంగా ఆకేరువాగు పరిసర ప్రాంతాల్లో రైతులు వేసుకున్నటువంటి వరినాట్లు కొట్టుకపోయిన దృష్ట్య పోలాల నుండి నీరు వెళ్ళిన తరువాత నారు ఉంటే తిరిగి నాటు వేసుకోవాలని, లేని పక్షంలో సన్న రకాల్లో ఆర్ఎన్ఆర్ 15048 కానీ, దొడ్డురకం వరిలో కెఎన్ఎం 118ను నేరుగా వెదజల్లుకోవడం లేదా నారుపోసుకుని నాటు వేసుకోవడం అనువుగా ఉంటుందని పలు సూచనలు సలహాలను రైతులకు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ ప్రవీణ్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం : డాక్టర్ మురళినాయక్

నెల్లికుదురు, జూలై 28, ప్రభాతవార్త
మండలంలోని వావిలాల గ్రామానికి చెందిన నల్లప్రతాప్‌రెడ్డికి చెందిన గేదె విద్యుత్ ఘాతానికి గురై శుక్రవారం మృతి చెందడంతో, కాంగ్రేస్ పార్టీ మహాబాద్ నియోజకవర్గ నాయకులు డాక్టర్ మురళినాయక్ హుటాహుటినా బాదితుడు నల్లప్రతాఫ్‌రెడ్డి ఇంటికి చేరుకుని ఓదార్చి ధైర్యాన్ని ఇవ్వడం కలిగించడంతో పాటు ఆర్థిక సహాయం అందించారు. అదే విదంగా అదే గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన కోనేటి ఉపేంద్రకు చెందిన ఇల్లు ఇటీవల కురిసిన ఆకాల వర్షాలకు కూలడంతో స్పందించిన ఆయన కార్యకర్తల కష్టసుఖాల్లో తాము కాంగ్రేస్ పార్టీ అండగా ఉంటుందని మనోధైర్యాన్ని కల్పిస్తూ ఆర్థిక సహాయం అందచేశారు. అయా కార్యక్రమాల్లో కాంగ్రేస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు గోగుల అశోక్, దైద ఉప్పలయ్య, గుండెపాక వేణు, పూలెపాక ప్రభాకర్, గుండెపాక వెంకటనర్సు, చిట్టిమల్ల సారయ్య, గ్రామ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## మత్సకారులను ప్రభుత్వం ఆదుకోవాలి

తొర్రూరు, జూలై 28, ప్రభాతవార్త
గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో నష్టపోయిన మత్స్యకారులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని తెలంగాణ ముదిరాజ్ యువజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కాగు నవీన్ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా గత కొద్దిరోజులుగా కురుస్తున్న వర్షాలకు చెరువులు, కుంటలు నిండుకుండలా నిండి మత్తడి పోస్తూ ముదిరాజులు ఏర్పాటు చేసుకున్న తాత్కాలిక వలలు తెగిపోయి చెరువులో ఉన్న మత్స సంపద వరదల్లో కొట్టుకుపోవడంతో ముదిరాజులకు అపార నష్టం జరిగిందని తెలిపారు. దీంతో ముదిరాజుల జీవనోపాధి దెబ్బతిందని వెంటనే ప్రభుత్వ అధికారులు నష్టపోయిన నివేదికను తయారు చేసి రాష్ట్ర ప్రభుత్వానికి అందజేయాలని జిల్లా అధికారులను కోరారు.

## వెనుకబడిన విద్యార్థుల మెరుగుదలకు కృషిచేయాలి

గార్ల, జూలై28 ప్రభాతవార్త:
ప్రతి తరగతిలో విద్యలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించి అదనపు తరగతులు నిర్వహించి మెరుగుదలకు ప్రత్యేక శ్రద్ధచూపి కృషి చేయాలని జిల్లా విద్యాశాఖాధికారి రామారావు ఆదేశించారు. శుక్రవారం మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధి పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా తరగతి గదులను, పాఠశాల పరిసరాలను పరిశీలించి పిచ్చిమొక్కలు, చెత్త లేకుండా పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలని, పలుసూచనలు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు వంట సామాగ్రిని శుభ్రంగా కడగాలని, నీరు కలుషితం కాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, కరెంట్ సమస్య లేకుండా టెక్నీషియన్ ద్వారా సమస్య పరిష్కరించుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో మండలవిద్యాధికారి పూల్‌చంద్, ఎసిజిఈ శ్రీరాములు, విత్తనాల సుధాకర్, పాఠశాల ప్రత్యేక అధికారి ఉష, సిఆర్‌పి ఉపేందర్, పాఠశాల ఉపాధ్యాయులు, తదితరులున్నారు.

## గుండెనొప్పి బాధితుడిని రైల్వేబ్రిడ్జిపై నుండి ఆసుపత్రికి తరలింపు

గార్ల, జూలై28 ప్రభాతవార్త:
ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు లోతట్టుగా ఉన్న చెక్‌డ్యాం మీదుగా పాఖాలయేటి వరదనీరు పొంగి ప్రవహిస్తుండగా మండల కేంద్రానికి రాకపోకలు నిలిచిపోగా అకస్మాత్తుగా గ్రామంలో ఒవ్యక్తికి గుండెనొప్పి రాగా రాకపోకలు లేక గత్యంతరం లేక గ్రామస్తులు రైల్వేబ్రిడ్జి పై నుండి బుజాలమోసుకెళ్ళి ఆసుపత్రికి తరలించిన సంఘటన శుక్రవారం రాంపురం గ్రామంలో జరిగింది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం రాంపురం గ్రామంలోని దళితకాలనీకి చెందిన సురేష్ అకస్మాత్తుగా గుండెనొప్పితో బాదపడుతుండగా చుట్టుపక్కల వారు వెంటనే బాధితుడిని బుజాలపై రైల్వేబ్రిడ్జి పైనుండి సుమారు 2కి.మి వరకు మోస్తు మండల కేంద్రంలోని ఆసుపత్రికి తరలించగా అచ్చటి నుండి 108వాహనంలో జిల్లా ఆసుపత్రికి తరలించారు. ప్రతియేటా అత్యవసర పరిస్థితుల్లో అనేక అవస్థలు పడుతు గత్యంతరం లేక గాలికి దీపంపెట్టి దెవుడిని మ్రొక్కడం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి హైలెవల్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టి గ్రామస్తులను ఆదుకోవాలని కోరారు.

## నాగేంద్రమ్మకు ఘన నివాళ్ళు

నెల్లికుదురు, జూలై 28, ప్రభాతవార్త



మండలంలోని ఎర్రబెల్లిగూడెం శివారులోని ఆర్‌వీఆర్ గ్రానైట్ అధినేత రావిపాటి వెంకటేశ్వర్‌రావు తల్లి నాగేంద్రమ్మ అకాల మృతిచెందటంతో ఎర్రబెల్లిగూడెం ఎంపిటీసి, ఎంపిటీసి ఫోరం మండల అధ్యక్షులు బత్తిని అనీల్‌గౌడ్ మృతురాలు స్వగ్రామం సంగెం మండలం గాంధీనగర్‌లో పలువురు బిఆర్ఎస్ నాయకులతో కలిసి మృతురాలు చిత్రపటానికి పూలమాలు వేసి, ఘన నివాళ్ళర్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు సోషల్ మీడియా మండల ఇంచార్జీ బొమ్మెర అనీల్, కర్ర శ్రీనివాస్‌రెడ్డి, పబ్బోజు వెంకన్న, గొల్లపెల్లి సంపత్, గద్దల రాము తదితరులు పాల్గొన్నారు.

## నేర రహిత మండలంగా తీర్చిదిద్దేందుకు కృషి : ఎస్సై

తొర్రూరు, జూలై 28, ప్రభాతవార్త



తొర్రూరు మండలాన్ని నేర రహిత మండలంగా తీర్చి దిద్దేందుకు కృషి చేస్తామని తొర్రూరు ఎస్సై కూచిపూడి జగదీష్ అన్నారు. తొర్రూరు నూతన ఎస్సైగా వచ్చిన జగదీష్‌ను శుక్రవారం బేడబుడగ జంగాల సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు తూర్పాటి పాండు ఆద్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజాప్రతినిధులు కులసంఘాల నాయకులు కృషి చేయాలని కోరారు. అదేవిధంగా అక్రమ కార్యకలాపాలను కట్టడి చేస్తామని పోలీస్ శాఖకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బేడబుడగ జంగాల సంఘం నాయకులు కిన్నెర పాండు, వస్రం హుస్సేన్, తూర్పాటి కోటేష్, సాయి, పేర్ల శ్రీను, కిన్నెర గురవయ్య, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలకు ధ్వంసమైన రోడ్లు

గూడూరు, జూలై 28, ప్రభాతవార్త

వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు పొంగిన వాగుల వరద తాకిడికి మండలంలో పలుచోట్ల రోడ్లు ధ్వంసమయ్యాయి. వర్షాల కారణంగా మూడు రోజులుగా మండలంలో ప్రవహించే పాకాల వాగు ఉప్పొంగి పొర్లుతోంది. దీంతో మండలంలోని పాకాలవాగు పరివాహకప్రాంతం ఇరువైపులా భారీగా నీరు కమ్మి వ్యవసాయ భూముల్లోకి కూడా చేరింది. మండలంలోని మూడు చోట్ల పాకాలవాగు వంతెనలపై నుండి పొంగి ప్రవహించింది. రెండు చోట్ల ఉధృతి తగ్గినప్పటికీ గూడూరులో మాత్రం తగ్గలేదు. కాగా పాకాలవాగు వరద ఉధృతి కారణంగా గూడూరు-నెక్కొండ రోడ్డుపై వాగు సమీపంలో బిటి రోడ్డు కొంతమేర పూర్తిగా



ధ్వంసమైంది. అక్కడే ఒకపక్క రోడ్డు కోతకు కూడా గురైంది. వాగు ప్రవాహ ఉధృతి శుక్రవారం మధ్యాహ్నం వరకు కొంత శాంతించడంతో శిథిలమైన రోడ్డు బయటపడింది. ఇదిలా ఉండగా మండలంలోని కొల్లాపురం గ్రామంలో కూడా వాగు వద్దకు వెళ్లేందుకు నిర్మించిన బిటిరోడ్డు, సిసి రోడ్డు వాగు సమీపంలో పూర్తిగా ధ్వసమైంది. సిసి రోడ్డు



మొత్తం వరద తాకిడికి లేచి ముక్కలుముక్కలుగా పక్కకు పడిపోయింది. మండలంలోని చక్రుతండా-నాయకపల్లి గ్రామాల మధ్యన పాకాల వాగు వంతెన సమీపంలో ఒక కల్వర్టు కోతకు గురైంది. గూడూరు నుండి లక్ష్మీపురం వరకు వాగు వెంబడి ఉన్న రహదారులు అన్ని చోట ్ల దెబ్బతిన్నాయని ప్రజలు తెలిపారు. ఇదిలా ఉండగా గూడూరు వద్ద పాకాలవాగు పక్కనే ఉన్న వైకుంఠధామం, డంప్‌యార్డు, సెగ్రిగేషన్ షెడ్డు కూడా పూర్తిగా మునిగిపోయాయి.

# కూలిన చెట్లను తొలిగించారు



గూడూరు, జూలై 28, ప్రభాతవార్త

బలమైన గాలులతో కురిసిన భారీ వర్షాల కారణంగా పలుచోట్ల రోడ్లపై చెట్లు కూలిపోయాయి. దీంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడడంతో వెంటనే కొన్ని చోట్ల అధికారులు స్పందించి చర్యలు చేపట్టగా కొన్ని చోట్ల ఆయా గ్రామాలకు చెందిన యువకులే స్వచ్ఛందంగా నడుం బిగించి కూలిన చెట్లను తొలిగించి రోడ్డు క్లియర్ చేసారు. మండలంలోని నెక్కొండ రోడ్డులో గాజులగట్టు క్రాస్‌రోడ్డు-గుండెంగ గ్రామాల మధ్య ఒక భారీ వృక్షం నేల కూలడంతో రోడ్డు పూర్తిగా బ్లాకైంది. సమాచారం అందుకున్న ఎస్ఐ రాణా ప్రతాప్, తహసిల్దార్ అశోక్‌కుమార్‌లు తమ సిబ్బందితో అక్కడికి చేరుకున్నారు. గాజులగట్టు దాని శివారు గ్రామాలకు చెందిన వారి సహకారంతో చెట్టును ముక్కలుగా కట్ చేయించి రోడ్డుపై నుండి తొలిగించారు. ఎస్ఐతో పాటు పోలీస్ సిబ్బంది కూడా అక్కడున్నవారితో పాటు స్వయంగా చెట్ల కొమ్మలను తొలిగించారు. వైస్‌ఎంపిపి ఆరె వీరన్న కూడా వీరికి జత కలిసారు. ఇదిలా ఉండగా మండలంలోని మహబూబాబాద్ జాతీయ రహదారి నుండి దామరవంచకు వెళ్లే బిటి రోడ్డుపై చక్రుతండా సమీపంలో కూడా చెట్టు కూలి రోడ్డుకు అడ్డంగా పడిపోయింది. రోడ్డు క్లియర్ చేసేందుకు ముందుకొచ్చిన గ్రామానికి చెందిన దారం సిద్దు, మున్నాలు చెట్టు కొమ్మలు నరికి రోడ్డు పక్కకు వేసి రోడ్డు క్లియర్ చేసారు. సమాచారం అందుకున్న తహసిల్దార్ అశోక్‌కుమార్ కూడా అక్కడికి వెళ్లి యువకులను అభినందించారు. అదేవిధంగా తేజావత్‌రాంసింగ్ తండా నుండి గుండెంగ గ్రామానికి వెళ్లే రోడ్డుపై కూడా గాలివానకు చెట్లు కూలిపడగా ఆ ప్రాంతానికి చెందిన బానోతు భాస్కర్ ఆధ్వర్యంలో జెసిబి సహాయంతో చెట్లను తొలిగించి రోడ్డు క్లియర్ చేసారు. రోడ్లపై కూలి పడ్డ చెట్లను తొలిగించేందుకు అధికారులు, యువకులు పడిన శ్రమను పలువురు ప్రశంసించారు.

# కేసముద్రం మండలంలో కలెక్టర్ పర్యటన

కేసముద్రం, జూలై 28, ప్రభాతవార్త

భారీ వర్షాలు, వరదల నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా చోటు చేసుకున్న పరిస్థితులను పరిశీలిస్తున్న క్రమంలో జిల్లా కలెక్టర్ శశాంక శుక్రవారం కేసముద్రం మండలంలో పర్యటించారు. తొలుత మండలంలోని పెనుగొండ గ్రామానికి వెళ్లిన కలెక్టర్ వరద ప్రవాహానికి కోతకు గురైన పరిస్థితుల గురించి గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. రెండు వాగుల కలయికతో ఉధృతంగా ప్రవహిస్తున్న వాగు వల్ల బ్రిడ్జి కోతకు గురైందని గ్రామస్తులు తెలుపగా ఇంజనీరింగ్ అధికారులతో కలిసి కలెక్టర్ పెనుగొండ బ్రిడ్జిని పరిశీలించారు. వెంటనే పునరుద్ధరణ పనులు చేపట్టాలని ఆదేశించారు. అనంతరం అవుతాపురం గ్రామాన్ని సందర్శించిన కలెక్టర్ వరదనీరు నిలిచిన లోలెవల్ కాజ్‌వేను పరిశీలించారు. వరదనీరు లోనికి ప్రవేశించిన ఇళ్లకు వెళ్లి పరిశీలించారు. ముందు జాగ్రత్త చర్యగా మట్టి గోడలతో ఉన్న ఇళ్ల వారిని అధికారులు సురక్షిత ప్రాంతాలకు తరలించారని



గ్రామస్తులు తెలిపారు. కాగా ఇళ్లు కూలిన వారికి ప్రభుత్వ గృహాలు మంజూరు చేయాలని భాధితులు కోరడంతో వారి వివరాలను వెంటనే అందజేయాలని కలెక్టర్ స్థానిక అధికారులను ఆదేశించారు. గ్రామాలను సందర్శించిన వారిలో కలెక్టర్ వెంట పిఆర్ ఇఇ సురేష్, డిఇ నర్సి ంగ్‌నాయక్, తహసిల్దార్ సాంబశివుడు, ఎంపిడిఓ రవీందర్‌లు ఉన్నారు.

## బాధితులకు బలరాంనాయక్ సాయం



కేసముద్రం, జూలై 28, ప్రభాతవార్త

మండలంలోని అర్పనపల్లి శివారు వడ్డెరకాలనీలో భారీ వర్షాల కారణంగా ఇళ్లు మునిగిపోయిన వారిని మాజీ కేంద్రమంత్రి బలరాంనాయక్ కలిసి పరామర్శించారు. కాలనీకి చెందిన సుమారు వంద నిరుపేద కుటుంబాలకు ఒక్కొక్కరికి 10 కేజీల బియ్యంతో పాటు నిత్యావసర సరుకులు అందజేసారు. వరద ముంపు భాధితులకు కాంగ్రెస్‌పార్టీ అ ండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ పిసిసి సభ్యుడు దస్రునాయక్, పార్టీ మండల అధ్యక్షుడు అల్లం నాగేశ్వర్‌రావు, ఎంపిటిసి లక్ష్మి, సారయ్య, రియాజ్, వంశీనాయక్, అల్లం గణేష్, ముజ్జు హరికృష్ణ, సమీర్, రాకేష్, అభి, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## అన్ని విధాలుగా అండగా ఉంటా : చీఫ్‌విప్

ప్రభాతవార్త- హన్మకొండ:



ప్రభుత్వం వరద బాదితులను అన్ని విధాలుగా ఆదుకుంటుందని ప్రభుత్వ చీఫ్ విప్, పశ్చిమ శాసన సభ్యులు దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. శుక్రవారం వరద ముంపులో చిక్కుకున్న ప్రాంతాల్లో పర్యటించారు. వరద బాదితులకు ఆహార పదార్థాలు, నీరు అందజేశారు. పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 9, 10, 11, 29 డివిజన్ల పరిధిలో ముంపు ప్రాంతాల్లో జిల్లా కలెక్టర్ మున్సిపల్ కమీషనర్‌తో కలిపి పర్యటించారు. ఫైర్, ఎన్డీఆర్ఎఫ్, డీఆర్ఎఫ్‌టీంలతో ముమ్మరంగా సహాయక చర్యలు చేపట్టారు. వరద బాధితులకు భరోసానివ్వండి రాజకీయం వద్దన్నారు. ప్రకృతి విపత్తు కారణంగా ఇబ్బంది పడుతున్న నగర ప్రజలకు అన్ని విధాలుగా అండగా ఉంటానన్నారు.ఆయన వెంట కార్పొరేటర్లు డివిజన్ నాయకులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.




## గూడూరు వద్ద తగ్గని పాకాలవాగు ఉధృతి

గూడూరు, జూలై 28, ప్రభాతవార్త



కొన్నిరోజులుగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో పెరిగిన పాకాల వాగు ఉధృతి గూడూరు వద్ద ఇంకా తగ్గలేదు. వంతెనపై నుండి పొంగి ప్రవహిస్తున్న ఈ వాగు శుక్రవారం రాత్రి వరకు కూడా తగ్గుముఖం పట్టలేదు. దీంతో మూడు రోజులుగా ఈ మార్గంలో రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. అటు కేసముద్రం, ఇటు నెక్కొండ ప్రాంతాలకు గూడూరు నుండి వెళ్లే వారికి తీవ్ర అంతరాయమేర్పడింది. అత్యవసరమున్నవారు చుట్టు తిరిగి వెళ్లాల్సి న పరిస్థితి కలిగింది. మండలానికి చెందిన వాగు అవతలి గ్రామాలకు కూడా మండల కేంద్రంతో మూడు రోజులుగా సంబంధాలు తెగిపోయాయి. ఎడతెరిపిలేని వర్షాల నేపథ్యంలో తొలుత సోమవారం రాత్రి పాకాలవాగు ఉప్పొంగగా ఆ తెల్లవారి కొంత మేర తగ్గింది. మళ్లీ భారీ వర్షం కురియడం, పాకాల చెరువుతో పాటు గ్రామాలలోని పలు చెరువులు అలుగులు పోయడంతో ఒక్కసారిగా వాగు ప్రవాహ ఉధృతి పెరిగింది. దీంతో బుధవారం రాత్రి నుండి పాకాల వాగు ఉగ్రరూపం ప్రదర్శించింది. గడచిన ఇరవైయేళ్లలో లేని విధంగా ఇరువైపుల చాల దూరం వరకు వాగు ప్రవాహం విస్తరించింది. అదే ఉధృతి గురువారం రాత్రి వరకు కొనసాగగా శుక్రవారం కొంతమేర ప్రవాహ ఉధృతి తగ్గినప్పటికీ ఇంకా వంతెనపై నుండే వాగు పొంగి ప్రవహిస్తున్నది. వాగు ఉధృతి కారణంగా వరద నీటికి వ్యవసాయభూములతో పాటు పలు నిర్మాణాలు ముంపుకు గురయ్యాయి.

## వాగులో మునిగిన వైకుంఠదామం

గూడూరు, జూలై 28, ప్రభాతవార్త



మండలంలోని కొల్లాపురం గ్రామానికి చెందిన వైకుంఠదామం, సె గ్రిగేషన్ షెడ్డు ముంపుకు గురయ్యాయి. గ్రామానికి దూరంగా పాకాలవాగు పక్కనే వీటిని ఏర్పాటు చేయగా ప్రస్తుతం కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో పాకాలవాగు ఉప్పొంగడంతో ఇవి ముంపుకు గురయ్యాయి. వైకుంఠదామానికి చెందిన రెండు బాత్‌రూంలు కూలిపోయినట్లు చెపుతుండగా శుక్రవారం రాత్రి వరకు కూడా ఈ కట్టడాలు వాగు ముంపులోనే ఉన్నాయి. కాగా వైకుంఠదామం, సెగ్రిగేషన్ షెడ్డు, అటువైపు వెళ్లే రోడ్డు వాగు ముంపుకు గురైనట్లు తెలుసుకున్న తహసిల్దార్ అశోక్‌కుమార్, ఎంపిడిఓ రోజారాణి, పిఆర్ డిఇ రాజలింగం, ఎఇ యశ్వంత్, ఎస్ఐ రాణాప్రతాప్‌లు అక్కడికి చేరుకొని పరిస్థితిని పరిశీలించారు. గత సంవత్స రం కూడా వాగు వరదలో సెగ్రిగేషన్ షెడ్డు మునిగిపోయి దెబ్బతినగా తన స్వంత ఖర్చుతో మరమ్మతులు చేపట్టినట్లు సర ్పంచ్ పిన్నింటి సుధాకర్‌రావు అధికారులకు తెలిపారు. ఈసారి ముంపు వల్ల మళ్లీ నష్టం జరిగిందని, వాగు ఉధృతి పూర్తిగా తగ్గితే తప్ప నష్టాన్ని అంచనా వేయలేమని సర్పంచ్ అన్నారు. కాగా జరిగిన సంఘటనకు సంబంధించి ఉన్నతాధికారులకు నివేదిక అందజేస్తామని సందర్శించిన అధికారులు తెలిపినట్లు సర్పంచ్ తెలిపారు.

## నిరుపేద కుటుంబాలకు జర్నలిస్టుల సాయం

కేసముద్రం, జూలై 28, ప్రభాతవార్త



భారీ వర్షాల నేపథ్యంలో మండలంలోని పలు గ్రామాల్లో ఇళ్లు కూలిపోయిన బాధితులకు మండలానికి చెందిన జర్నలిస్టులు తమ వంతు సాయమందించారు. ఈమేరకు టియుడబ్ల్యుజె 143 యూనియన్ మండల అధ్యక్షుడు ఎసళ్ల సత ్యనారాయణ ఆధ్వర్యంలో పలువురు జర్న లిస్టులు శుక్రవారం ఆయా గ్రామాలలో పర్యటించిబాధితులకు నిత్యావసర సరుకులు పంపిణి చేసారు. వారిని పరామర్శించి ధైర్యం చెప్పారు. ప్రజల సమస్యలపై ప్రశ్నించడమే కాకుండా ప్రజల కష్టాల్లో కూడా జర్నలిస్టులు పాలు పంచుకుంటారని ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక జర్నలిస్టులు శీలం దామోదర్, వేల్పుల రేవంత్, తాడూరి ఉమేష్, రవిచ ంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ముంపు బాధితులకు అండగా ఉంటాం

**మంత్రి ఎర్రబెల్లితో కలిసి ముంపు ప్రాంతాల్లో పర్యటించిన మేయర్, ఎమ్మెల్యే**

**నిరంతరం పర్యవేక్షణ, అధికారులను సమన్వయం చేస్తూ సహాయక చర్యలు**

**పునరావాస కేంద్రాలకు వెళ్లి బాధితులకు భరోసా**

**10వేల మంది నిరాశ్రయులకు వ్యక్తిగతంగా భోజన ఏర్పాటు**

**ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్**

ప్రభాతవార్త- పోచమ్మమైదాన్: రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని 30కి పైగా కాలనీలు పూర్తిగా నీటమునిగాయి. పగలు రాత్రి తేడా లేకుండా ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అధికారులను సమన్వయ పరుస్తూ తాను కూడా స్వయంగా సహాయక చర్యల్లో పాల్గొంటున్నారు. జలదిగ్బంధంలో ఉన్న హంటర్‌రోడ్డులోని సాయినగర్‌కాలనీ, బృందావన్‌కాలనీ, సంతోష్‌మాతకాలనీ ప్రాంతాలలో వరద ముంపులో చిక్కుకున్న ప్రజల్ని, పిల్లల్ని రెస్క్యూ బృందాలతో కలిసి ట్రాక్టర్ బోట్‌లో ప్రయణించి సురక్షిత ప్రాంతాలకు తరలించిన రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుతో కలిసి ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్, మేయర్ కలెక్టర్ సహాయ చర్యల్లో పాల్గొన్నారు. అనంతరం 12వ డివిజన్ కెఎల్ మహీంద్రా కాలనీలో పర్యటించి కాలనీ వాసులు, అధైర్య పడవద్దని అండగా ఉంటామని ఎమ్మెల్యే నరేందర్ భరోసా కల్పించారు. ముంపు ప్రాంతాల్లో చిక్కుకున్న వారిని వెంటనే పునరావాస కేంద్రాలకు తరళివెళ్లాలని సూచించారు. 33వ డివిజన్ ఎస్ఆర్ఆర్ తోట ఇతర పరిసర ప్రాంతాల్లో వరద ముంపుకు గురైన వారిని స్థానికంగా ఉన్న దుర్గ గార్డెన్స్‌లో పునరావాస కేంద్రం ఏర్పాటు చేసి పునరావాస కేంద్రాల్లో తన వ్యక్తిగతంగా భోజన సదుపాయాలు ఏర్పాటు చేయడమే కాకుండా స్వయంగా తానే అందరికి వడ్డించి వర్షం తగ్గుముఖం పట్టేంత వరకు పునరావాస కేంద్రాల్లో ఉండాలని ఎమ్మెల్యే నరేందర్ కోరారు. అంతేకాకుండా శివనగర్ పరిసర ప్రాంతాల్లో వరద నీరు నిలిచిన చొట్లల్లో ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ పర్యటించి నాయకులను అధికారులను సమన్వయ పరుస్తూ ప్రజలకు భరోసా కల్పించారు. శివనగర్ కార్మిక సంఘ భవనంలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రానికి వెళ్లి బాధితులతో మాట్లాడి అధైర్య పడవద్దని చరిత్రలో ఎన్నడూ లేని వర్షాపాత నేడు నమోదవ్వడం వలనే ఈ సమస్య అధికమైందని చక్కదిద్దుకుంటామని ఎమ్మెల్యే బాదితులకు తెలిపారు. పునరావాస కేంద్రాల్లో భోజనం ఏర్పాటు చేయడం జరిగిందిన అందరు భోజనం చేసి ధైర్యంగా ఉండాలని కోరారు. 35వ డివిజన్ మైసయ్యనగర్‌లో పర్యటించిన ఎమ్మెల్యే ముంపు బాధితులతో మాట్లాడి ఎవరు అధైర్యపడోద్దని అన్ని విధాల ఆదుకుంటామని తెలిపారు. ముంపు తీవ్రంగా ఉన్న వారు స్థానికంగా ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు వెళ్లాలని అక్కడ మౌళిక సదుపాయలతో పాటు భోజన సదుపాయం ఏర్పాటు చేశామని ఎమ్మెల్యే వారికి తెలిపారు. వర్షం పూర్తి తగ్గుముఖం పట్టి వరద నీరు బయటకు వెళ్లేంత వరకు ఓపికగా ఉండాలని కోరారు. ఎమ్మెల్యేతో పాటు శాసనమండలి డిప్యూటి చైర్మన్ బండ ప్రకాష్, మేయర్ గుండుసుధారాణి, కలెక్టర్ ప్రావీణ్య, కమీషనర్, రిజ్వాన్‌బాషా, కార్పొరేటర్లు, ప్రభుత్వ యంత్రాంగం, డివిజన్ అధ్యక్షులు ముఖ్య నాయకులు కార్యకర్తలు ఉన్నారు.






## వరద బాధితులను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుంది

**ఇంతటి వర్షాపాతం ఎప్పుడు చూడలేదు**

**జిల్లాలో 70 సెంటీ మీటర్ల వర్షాపాతం**

**కొండాయికి హెలీకాప్టర్‌తో సహాయక చర్యలు**

**జిల్లా లో ఎనిమిది మంది మృతి బాధాకరం**

**మృతి చెందిన వారి కుటుంబానికి రూ.4 లక్షలు**

**తక్షణ ఆర్థిక సహాయం కింద రూ. 25 వేలు అందజేత**

**స్త్రీ, శిశు, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్**

**ములుగు, జూలై 28, ప్రభాతవార్త :**

వరద బాధితులను ప్రభుత ్వం అన్ని విధాల ఆదుకుంటుందని జిల్లా ఇంచార్జ్, స్త్రీ శిశు, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో జిల్లా ఇంచార్జ్ ప్రత్యేక ఆఫీసర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య, జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఇంచార్జ్ ప్రత్యేక అధికారి గౌతమ్ పొట్రూ, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, మహబూబాద్ ఎంపీ మాలోతు కవితతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జిల్లాలో 70 సెంటీ మీటర్ల వర్షాపాతం నమోదైందని, ఇప్పటి వరకు జిల్లాలో 8 మంది మృతి చెందారని ఆమె అన్నారు. భూపాలపల్లి జిల్లాలోని మోరంచపల్లె గ్రామంలో ముగ్గురు వ్యక్తులు నీటి ప్రభావం లో కొట్టుకుపోయారని, రెండు జిల్లాలలో వరద బాధితులను పునరావాస కేంద్రాలకు తరలించడం జరిగిందని తెలిపారు. వరదల్లో చిక్కుకున్న వారిని కాపాడేందుకు సీఎం కేసిఆర్ ప్రత్యేక హెలీకాప్టర్ కేటాయించారని, బాధితులకు ఆహారం, మంచినీరు అందించడం జరుగుతుందని అన్నారు. ఏటూరునాగారం మండలం కొండాయి గ్రామంలో 80 మంది గ్రామస్థులు నీటిలో చిక్కుకున్నారని వారికి హెలీ కాప్టర్ ద్వారా బాధితులకు ఆహారం, మంచినీరు అందించి పునారావాస కేంద్రాలకు తరలించడం జరిగిందని అన్నారు. మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి ప్రజలకు ఎమెర్జెనీ ్స వైద్యం అందిస్తున్నామని, ఎవరు కూడా ఆందోళన చెందవద్దని, అధైర్యపడవద్దని మంత్రి సూచించారు. మృతి చెందిన బాధిత కుటుంబాలకు రూ. 4 లక్షలు ఆర్థిక సహాయం అందజేస్తామని, తక్షణ సహాయం కింద రూ. 25 వేలు అందించడం జరుగుతుందని అన్నారు. ఏటూరునాగారం సమీపంలోని రామన్నగూడెంలో పుష్కర ఘాటు వద్ద గతంలో రెండవ ప్రమాద హెచ్చరిక జారీ చేయడం జరిగిందని, ప్రస్తుతం 18 లక్షల క్యూసెక్కుల నీరు ప్రవహిస్తుందని పేర్కొన్నారు. జిల్లాలో 27 పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేయగా వెయ్యికి పైగా బాధితులు ఉన్నారని, రానున్న రోజుల్లో ఇలాంటి ప్రాణనష్టం జరగకుండా జిల్లా యంత్రాంగం అన్ని చర్యలు తీసుకుంటుందని వివరించారు. జిల్లాలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, చేపలు పట్టేందుకు చెరువులో దిగే మత్స్యకారులపై కేసులు నమోదు చేయాలన్నారు.

కూలిపోయే ప్రమాదకరంగా ఉన్న రోడ్ల రాకపోకలను నిలిపివేయాలని, భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్న రోడ్లను మరమ్మతులు చేయాలని అధికారులను ఆదేశించారు. బాధితులను అన్ని విధాలుగా ఆదుకునేందుకు సిఎం కేసిఆర్ రూ. 1 కోటి మంజూరు చేశారని, గోదావరి తీర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ప్రజలను అన్ని విధాలుగా ఆదుకునే బాధ్యత ప్రభుత్వంపైన ఉందని మంత్రి సత్యవతి రాథోడ్ తెలిపారు. విలేకరుల సమావేశంలో సీఈ విజయ భాస్కర్ రావు, కలెక్టరేట్ ఏఓ విజయ భాస్కర్, డిపిఆర్ఓ రఫిక్ తదితరులు పాల్గొన్నారు.





## పునరావాస కేంద్రాల్లో మౌళిక వసతుల కల్పన

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా**

**వరద నష్టం అంచనాపై నివేదిక తయారు చేయాలి**

**దెబ్బతిన్న రోడ్లను తాత్కలిక మరమ్మతు చేసి యుద్ధప్రాతిపదికన పునరుద్ధరిస్తాం..**

**పునరావాస కేంద్రాలలో పర్యటించి బాధుతులకు ఏర్పాట్లను పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్**



ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి

భారీ వరదల నేపథ్యంలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాల్లో మౌళిక వసతులు కల్పించామని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అన్నారు. భూపాలపల్లి జిల్లాలో భారీ వరదల నేపథ్యంలో బాధితుల కోసం కర్కపల్లి ప్రభుత్వ పాఠశాల సిఎస్ఐ పాఠశాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలను కలెక్టర్ సందర్శించి బాధితులకు ధైర్యం చెప్పి కావాల్సి న మౌళిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మోరంచపల్లి గ్రామంలో వరదనీటి ప్రవాహానికి తెగిపోయిన రోడ్లను పరిశీలించి యుద్ధ ప్రాతిపదికన రోడ్డు మరమ్మతులు పూర్తి చేసి రాకపోకలకు ఏర్పాట్లు చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. రోజువారి అవసరాల నిమిత్తం అవసరాలకు నిత్యావసర సరుకులు ప్యాకెట్ల రూపంలో తీసుకుంటున్నామని, అదేవిధంగా బట్టలు, చద్దర్లు పంపిణీ చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో చిట్యాల, రేగొండ, గణపురం మండలాల్లో 24గంటల్లో 600మిల్లీమీటర్లకు పైగా భారీ వర్షం పడిందని, దీనివల్ల వరంగల్ భూపాలపల్లి జాతీయ రహదారి రెండు మూడు చోట్ల దెబ్బతిందని, జాతీయ రహదారులు పంచాయతీ రోడ్లను తాత్కలికంగా యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు పనులు చేపట్టి 24గంటల్లో అందుబాటులోకి తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నామని కలెక్టర్ పేర్కొన్నారు. గోదావరి నది బేసిన్‌లో మల్హార్‌రావు, పలిమెల, మహాముత్తారం, మహదేవపూర్ మండలాల్లో కాటారంలో లోతట్టు ప్రాంతాల్లో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించామని అన్నారు. మోరంచపల్లిలో అందుబాటులో సమాచారం ప్రకారం నలుగురు గల్లంతయ్యారని అన్నారు. ఎన్‌డిఆర్‌ఎఫ్ బృందాలు గాలింపు చర్యలు చేపట్టారని తెలిపారు. గ్రామంలో అధికారుల బృందం పర్యటించి అవసరమైన చర్యలు తీసుకుంటామని, సాయంత్రం నాటికి పరిస్థితి మరోసారి సమీక్షిస్తామని అన్నారు. ఈపర్యటనలో కలెక్టర్ వెంట ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి, అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, తదితరులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పలు కుటుంబాలను పరామర్శ్యా,ఆర్థిక సహాయం

**ఇనుగుర్తి, జులై 28, ప్రభాతవార్త**

కాంగ్రేస్ పార్టీ కార్యకర్తలను కష్టాల్లో కంటికి రెప్పలా కాపాడుకుంటామని మాజీ కేంద్రమంత్రి బలరాం నాయక్ అన్నారు. శుక్రవారం మండలంలోని చిన్ననాగారం గ్రామానికి చెందిన జర్నలిస్టు పంజాల వాసుదేవ్ గౌడ్,పల్లె రాజుగౌడ్,తాళ్ళపల్లి రాములు గౌడ్‌తోపాటు ఇనుగుర్తి మండల కేంద్రానికి చెందిన మాజీ సర్పంచ్ బొందయ్య, ఎర్రం సాగర్,కొమ్ము యాకయ్య,నాగేల్లి ఉప్పలమ్మ,కనకం సరస్వతి, వల్లముల కొంరయ్యలు అనారోగ్యంతో బాదపడ్తుండగా వారి ఇండ్ల వద్దకు, మండలంలోని కోమటిపల్లి గ్రామ శివారుకు చెందిన ఇస్లావత్ సంగీత, మూలస్థంభం నకు తేజావత్ హార్లనాయక్ ఇటీవల మృతిచెందటంతో వారి ఇండ్ల వద్దకు మాజీ కేంద్రమంత్రి బలరాం నాయక్ శుక్రవారం వారి ఇండ్లవద్దకు వెళ్ళి పరామర్శించి, ఆరోగ్య విషయాలు చర్చించి ఆర్థిక సహాయం అందచేశారు.అయా కార్యక్రమాల్లో కాంగ్రేస్ పార్టీ మండల అధ్యక్షులు కురెల్లీ సతీష్,డిసిసి ఉపాధ్యక్షులు ఎదెళ్ళ యాదవరెడ్డి, నెల్లికుదురు మాజీ జడ్పిటీసి ఎచ్ వెంకటేశ్వర్లు,నెల్లికుదురు మండలపార్టీ అధ్యక్షులు ప్రభాకర్,నెల్లికుదురు మాజీ మండల అధ్యక్షులు బైరు అశోక్, మహిళా కాంగ్రేస్ మండల అధ్యక్షురాలు ఒర్రే కవిత,చిన్ననాగారం గ్రామశాఖ అధ్యక్షులు సతీష్,శంకర్‌నాయక్,బైరు శ్రీనివాస్,వెంకటయ్య,ఉప్పలయ్య,యాదగిరి పాల్గొన్నారు.

